PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 131 | విజయవాడ, ఆదివారం 14 డిసెంబర్ 2025 | 10 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 14 December 2025 | Rs

ఎన్ఇపికి వ్యతిరేకంగా ఉద్యమం

- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ్ ఎం సాజి

2

రేవంత్ X మెస్సీ

- ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్
- పోలీసులు భారీ బందోబస్తు

10

రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో లేబర్‌కోడ్స్‌పై పోరాటం

కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చేసిన మోడీ సర్కారు

సదస్సులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాల గౌడ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఢిల్లీలో నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం ప్రదర్శించిన పోరాట స్ఫూర్తితో, లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మిక సంఘాలన్నీ ఏకమై ఐక్యపోరాటాలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాల గౌడ అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్‌కోడ్స్‌ను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. సిఐటియు అఖిల భారత మహాసభ నేపథ్యంలో నండూరి ప్రసాదరావు మెమోరియల్ ఆధ్వర్యాన విజయవాడ ఎంబివికెలో శనివారం సదస్సు జరిగింది. సిఐటియు - ఎంబివికె ఆధ్వర్యంలో నండూరి ప్రసాదరావు స్మారకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జస్టిస్ గోపాలగౌడ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అనుగుణంగా నాలుగు లేబర్‌కోడ్స్‌గా తీసుకొచ్చిందన్నారు. లేబర్‌కోడ్స్ అమలుతో కార్మికులకు భవిష్యత్తులో ఎటువంటి భద్రత ఉండదన్నారు. కార్మిక సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, యాజమాన్యాల కోసమే రూపొందించారన్నారు. రాజ్యాంగం, సుప్రీంకోర్టులిచ్చిన తీర్పులకు భిన్నంగా లేబర్‌కోడ్స్

సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ గోపాలగౌడ, చిత్రంలో ఎవి నాగేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

తీసుకువచ్చారని, ఇది యాజమాన్యాల లాభాల కోసమేనని, ఇకపై సంక్షేమ బోర్డులు ఉండవని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెబుతున్న పాలకులు మహిళలకు రాత్రి పూట బలవంతంగా నైట్‌షిఫ్ట్‌లో పనిచేయించుకునే విధంగా చట్టాలు చేశారన్నారు. ఎనిమిది గంటల పనివిధానం కార్మికవర్గం శతాబ్దాల క్రితం పోరాడి సాధించుకుందన్నారు. కార్మికవర్గం వల్లే ఉత్పాదకత పెరిగి దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. లేబర్‌కోడ్స్‌పై పార్లమెంట్‌లో చర్చలు జరగడంలేదన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు ప్రజలు, కార్మికవర్గానికి అనుకూలంగా మాట్లాడే ప్రతినిధులు అతి తక్కువగా ఉన్నారని, అత్యధికులు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించే వారేనని అన్నారు. పేదలు, కార్మికుల పక్షాన మాట్లాడే ప్రతినిధులను చట్టసభలకు పంపితేనే సమస్యలు చర్చలకు నోచుకుంటాయన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టాన్ని పారిశ్రామిక సంబంధాలు కోడ్‌గా మార్చిన దాంట్లో ఉన్న సారం తీసేశారన్నారు. వెల్ఫేర్‌కోడ్ కార్మికులకు వెల్ఫేర్ లేకుండా చేస్తుందన్నారు. కార్మికులు, దళితులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం అందించాలని రాజ్యాంగం చెబుతోందని, ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయన్నారు. మార్క్స్ సిద్ధాంతం అమలుతోనే సామాజిక కల్యాణం, సామాజిక న్యాయం అందరికీ అందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పాలకులు నడపడం లేదని, దేశ, అంతర్జాతీయ వ్యాపారులే నడుపుతున్నారన్నారు.

ఇండిగో వివాదం...

దేశంలో మొన్నటి వరకు ప్రభుత్వ ఆధీనంలో ఎయిర్ ఇండియా విమానాలుండేవని, నేడు టాటా, ఇండిగో సంస్థలు మాత్రమే నడుస్తున్నాయని అన్నారు. తాజాగా ఇండిగో సంస్థ ఒకేసారి వెయ్యి విమాన సర్వీసులను నిలిపివేయడంతో ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో సామాన్యులకు సైతం అర్థమైందన్నారు. ప్రభుత్వ రంగంలో విమానయానం ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా ఫిబ్రవరిలో కేంద్ర కార్మిక సంఘాలు సమ్మె పోరాటానికి సమరశంఖం పూరించాయన్నారు. డిసెంబరు 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వరకు సిఐటియు జాతీయ మహాసభ విశాఖలో జరుగుతుందన్నారు. మహాసభల విజయవంతం చేసేందుకు లక్షలాదిగా కార్మికులు, రైతులు తరలిరావాలన్నారు.

ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ మాట్లాడుతూ కార్మికుల వల్లే సమాజం అభివృద్ధి మిగతా 5లో

21న పల్స్ పోలియో

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 21న నిర్వహిస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు పూర్తిచేశారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లలు రాష్ట్రవ్యాప్తంగా 54,07,663 మంది ఉన్నారని, 61,26,120 డోస్‌లను అన్ని జిల్లాలకు పంపించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 38,267 బూత్‌లలో ఈ కార్యక్రమం జరగనుందని పేర్కొన్నారు. 21వ తేదీన పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లల కోసం 22, 23 తేదీల్లో బృందాలు ఇళ్ల వద్దకు వెళ్తాయని తెలిపారు. దీనికోసం 76,534 బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏర్పాట్లపై వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి అధ్యక్షతన రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగిందని, జిల్లా, పట్టణ, మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. దేశం పోలియో రహితం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందస్తు జాగ్రత్తల్ని తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించిందని తెలిపారు.

ఇసి స్వతంత్రత ప్రశ్నార్థకం

- ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి
- పలు అంశాలతో రాష్ట్రపతికి ఇఎఎస్.శర్మ లేఖ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, స్వతంత్రతపై కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు శనివారం లేఖ రాశారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న సమగ్ర ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ఈ వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం సలహా కోరాలని ఆయన రాష్ట్రపతిని కోరారు.

నకిలీ ఓటర్లను కావాలనే వదిలేస్తున్నారా ?

నకిలీ ఓటర్ల గుర్తింపు అంశాన్ని తన లేఖలో లేవనెత్తారు. ఢిల్లీ, కర్ణాటక, హర్యానా, బీహార్ వంటి రాష్ట్రాల ఓటర్ల జాబితాల్లో నకిలీ ఓటర్ కార్డులు, ఒకే చిరునామాలో బహుళ ఓటర్లు ఉన్నట్లు ఆధారాలు ఉన్నప్పటికీ వాటిని గుర్తించేందుకు ఇసిఐ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడం లేదని ఆయన ఆరోపించారు. ఒక రాజకీయ పార్టీకి ప్రయోజనం చేకూర్చేందుకు ఇసిఐ కావాలనే ఆ సాఫ్ట్‌వేర్‌ను నిలిపివేసి ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.

అధికారం లేకున్నా అత్యుత్సాహం

ఓటర్ల జాబితాలోంచి పేర్లను తొలగించే 'సర్' ప్రక్రియపై కూడా శర్మ అభ్యంతరం చెప్పారు. చట్టం ప్రకారం అధికారం లేకపోయినా... కేవలం పౌరసత్వం ఆధారంగా ఓటర్ల పేర్లను తొలగించడంలో ఇసిఐ అత్యుత్సాహం చూపిస్తోందని మిగతా 5లో

జరీబ్ భూమి సమస్యలపై కమిటీ

- లంక భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేస్తాం
- అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తాం
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని, పక్కన మంత్రి నారాయణ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జరీబ్ భూమి సమస్యపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కమిటీ రెండు వారాల్లోగా నివేదిక అందజేయనుందని తెలిపారు. దీంతో పాటు సుమారు 180 ఎకరాల భూమిపై సాయిల్ టెస్టింగ్, వాటర్ లెవెల్ స్టడీపైనా నివేదిక అందుతుందని వివరించారు. అమరావతి రాజధాని అవసరాల దృష్ట్యా సుమారు 2500 ఎకరాలను భూసేకరణ ద్వారా తీసుకుంటున్నామని, లంక భూములకు సంబంధించి గతంలో ఉన్న న్యాయపరమైన సమస్యలు అధిగమించి రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేస్తామని తెలిపారు. అమరావతి రాజధాని పరిధిలో రైతుల సమస్యలపై గుంటూరులో నిర్వహించిన అమరావతి త్రిసభ్య కమిటీ సమావేశం శనివారం రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయంలో జరిగింది. అనంతరం మీడియాతో పెమ్మసాని మాట్లాడుతూ.. గ్రామకంఠాల విషయంలో పది సెంట్లకు పైగా ఉన్న భూములపై సమగ్ర వెరిఫికేషన్ చేపడుతున్నామని, మొత్తం అంచనా 1600 ఎకరాలు ఉంటాయని తెలిపారు. రోడ్ హిట్ ల్యాండ్స్, టిడిఆర్ బాండ్స్, నష్టపరిహారం అంశాలపై రైతులకు నష్టం కలగకుండా న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అమరావతి రైతుల సమస్యలను సాధారణ, తీవ్రమైన సమస్యలుగా విభజించి ఒక్కొక్క అంశాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. మందడంలో రోడ్ అలైన్‌మెంట్‌కు సంబంధించి రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలించామని, రైతుల అభిప్రాయాలు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సూచనల మేరకు ఆప్షన్-1ను తుది నిర్ణయంగా ఎంపిక చేశామని తెలిపారు. భూసేకరణకు సంబంధించి పరిశీలనలో ఉన్న దాదాపు 47 కేసులు పరిష్కార దశకు చేరాయని చెప్పారు. మిగిలిన కొద్ది కేసులు వచ్చే వారంలోపు పూర్తవుతాయన్నారు. మొత్తం 69,421 ప్లాట్లలో 61,793 ప్లాట్లు ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయ్యాయని, మిగిలిన 7,628 ప్లాట్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతి రాజధానిలో సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అమరావతి పరిధిలోని 26 గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనుల డిపిఆర్‌లు సిద్ధం చేస్తున్నామని, వాటిలో 12 గ్రామాల్లో పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. 18 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, వీటి కోసం రూ.22.6 కోట్లు కేటాయించామని చెప్పారు. తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

16న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈనెల 16న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తున్నట్లు రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం మంగళగిరి ఎపిఎస్‌పి 6వబెటాలియన్‌ను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా సభా వేదిక నిర్మాణం, వేదికకు చేరుకునే మార్గాలు, పార్కింగ్ సౌకర్యాలు, వివిఐపి, విఐపిలకు ఏర్పాటు చేసే వసతులు, ఇతర జిల్లాల నుంచి హాజరయ్యే అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులకు కల్పించాల్సిన సౌకర్యాలపై పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సమీక్షలో డిఐజి సత్యయేసు బాబు, గుంటూరు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్, జిల్లా అదనపు ఎస్‌పి ఎటివి రవికుమార్ పాల్గొన్నారు.

అణు ఇంధన రంగంలో ప్రైవేటు జోక్యం వద్దు

- బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డిఐతో నష్టం
- తీవ్రంగా ఖండించిన సిపిఎం

న్యూఢిల్లీ : అణు విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రైవేటు, విదేశీ కంపెనీల ప్రవేశాన్ని అనుమతిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా వ్యతిరేకించింది. అలాగే బీమా రంగంలోకి వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) ను అనుమతించాలన్న కేబినెట్ నిర్ణయంతో విభేదించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది.

ప్రస్తుతంజరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అణు ఇంధన చట్టం (1962), అణు నష్టానికి పౌర బాధ్యత చట్టం (సిఎల్ఎన్‌డిఎ 2010)లను సవరించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. విదేశీ సాంకేతికత, పరికరాల సరఫరాదారులతో పాటు ప్రైవేటు కంపెనీల ప్రవేశాన్ని అనుమతించేందుకు ఉద్దేశించిన సవరణలు ప్రతిపాదించాయి.

అణు ఇంధనం వంటి వ్యూహాత్మకమైన, కీలకమైన రంగంలో ప్రైవేటు కంపెనీలకు ద్వారాలు తెరవడం వినాశకరమైన చర్యని అణు ఇంధన కంపెనీలకు వారు ఉత్పత్తి చేసిన విద్యుత్‌పై టారిఫ్‌లను నిర్ణయించడంలో ఈ సవరణలు స్వేచ్ఛను ఇస్తాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

సిఎల్ఎన్‌డిఎకు చేసే సవరణ ప్రమాదకరమైనది, ఏదైనా అణు ప్రమాదం జరిగినపుడు బాధితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని నీరు కారుస్తుందని సిపిఎం విమర్శించింది. అమెరికా ఒత్తిళ్ళకు తలొగ్గిన ప్రభుత్వం, ప్రమాదాలు, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరిగినపుడు ఉత్పత్తిదారునికి బాధ్యత లేకుండా చేయడానికి ఈ చట్టాన్ని సవరిస్తోంది. దీనివల్ల కంపెనీలకు డబుల్ బొనాంజా లభిస్తుంది - ప్రమాదాలు జరిగిన పక్షంలో వారు బాధ్యత వహించనక్కరలేదు. అలాగే విద్యుత్ చార్జీలు నిర్ణయించడంలో రెగ్యులేటరీ పర్యవేక్షణకు లోబడి వుండనక్కరలేదు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు ఇది మరొక ఉదాహరణ అని పొలిట్‌బ్యూరో పెర్కొంది.

బీమా రంగంలో ఎఫ్‌డిఐ

బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐకి అనుమతించడం వల్ల దేశీయ బీమా పరిశ్రమ అస్థిరతకు గురవుతుంది. పాలసీదారుల మిగతా 5లో

ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామీణ ప్రాంత నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని గ్యారంటీ చేయడానికి 2005లో వామపక్ష ఉద్యమంతో తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని సాధారణ సంక్షేమ పథకంగా మార్చేందుకు కేంద్రంచేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేటి వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ డిమాండు చేసింది. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సవరణ బిల్లు, పేరు మార్చడానికి మాత్రమే ఉద్దేశించింది కాదని, పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన పేరుతో చేసిన సవరణ ప్రమాదకరమైందని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా మహాత్మాగాంధీ పేరు తొలగించడమే కాకుండా, దీని ప్రకారం చట్టం కాస్త పథకంగా మారుతుందని తెలిపారు. పథకం ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుందని, ఇప్పటి వరకూ గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాధిహామీ చట్టం కల్పించిన హక్కు రద్దవుతుందని తెలిపారు. 100 రోజుల పనిదినాలను 125 రోజుల పనిదినాలుగా పెంచుతూ చేసిన నిర్ణయం హర్షణీయమే అయినప్పటికీ నిజానికి పథకం ఎత్తివేయడానికి ఇది ఒక తురుపు ముక్క మాత్రమేనని తెలిపారు. ఇప్పటివరకూ జాతీయస్థాయిలో కుటుంబానికి 100 రోజులు పనిదినాలు గ్యారంటీ కల్పించాల్సి ఉండగా ఇప్పటివరకూ సగటున 50 పనిదినాలు కూడా కల్పించలేదన్నారు. అందులో మన రాష్ట్రం కొంత వరకు మెరుగ్గా ఉన్నప్పటికీ బీహార్ లాంటి అనేక రాష్ట్రాల్లో 35 పనిదినాలు కూడా లేవని, చట్ట ప్రకారం పని కల్పించాల్సిన రోజులకు నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం దీన్ని ఎక్కడా అమలు జరపలేదని, భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్లకు తలొగ్గి క్రమంగా ఈ చట్టాన్ని నీరుగార్చేందుకు పథకంగా మారుస్తుందన్నారు. ఇప్పటివరకూ హక్కుగా ఉన్న ఈ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడమే కాకుండా వ్యవసాయ వేతనాల స్థిరీకరణకు కొంతవరకు తోడ్పడిందన్నారు. వలసలను కొంతవరకు అరికట్టారని, పట్టణాలకు కూడా ఈ పథకాన్ని విస్తరించాలని వామపక్షాలు డిమాండు చేస్తుండగా దాన్ని నీరుగార్చడం క్షంతవ్యం కాదన్నారు. ఉపాధిహామీని ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుయత్నాలను వ్యవసాయ కూలీలు, పేద, మధ్యతరగతి రైతులు, పట్టణ శ్రామికులు ప్రతిఘటించి ఈ చట్టాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని సిపిఎం విజ్ఞప్తి చేసింది.

నెల్లూరు మేయర్ రాజీనామా

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగర మేయర్ పి. స్రవంతి జయవర్ధన్ రాజీనామా ప్రకటించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో శనివారం విలేకర్లతో మాట్లాడారు. తనపై అవిశ్వాస తీర్మానానికి పట్టుబడుతూ రాజకీయ కుట్రలు పన్నడంపై తనను కలిచివేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఒక గిరిజన మహిళను పదవి నుంచి దించేందుకు కుట్రలు పన్నడం ప్రజలందరూ గమనించారన్నారు. తాను అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నానని, తనపై అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకునేందుకు తనకు మద్దతు ఇస్తున్న కార్పొరేటర్లను బెదిరించారని, ప్రలోభాలకు గురి చేశారని వాపోయారు. తాను మేయర్ పదవికే దూరం అవుతున్నానని, ప్రజలకు మాత్రం కాదని ఆమె తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన గిరిజన ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ సంఘం నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

కొరటాంలో 12 పూరిళ్లు దగ్ధం

- వృద్ధురాలు సజీవ దహనం

ప్రజాశక్తి- తెర్లాం (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా తెర్లాం మండలం కొరటాం పంచాయతీ పరిధి కె.సీతారాంపురం గ్రామంలో శుక్రవారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో 12 పూరిళ్లు దగ్ధమయ్యాయి. మంటల్లో చిక్కుకున్న వృద్ధురాలు సజీవ దహనమయ్యారు. చలి ఎక్కువగా ఉండడంతో వెచ్చదనం కోసం మంచం కింద కుంపటి పెట్టుకొని కె. పాపమ్మ (80) నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి సమయంలో కుంపటిలోని నిప్పు రవ్వలు చీరకు అంటుకున్నాయి. దావనంలా ఇంటికి మంటలు వ్యాపించాయి. గ్రామస్తులు స్పందించే లోపు అగ్నికీలలు మరో ఇంటికి వ్యాపించాయి. దీంతో, మొత్తం 12 ఇల్లు దగ్ధమయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీస్, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే పాపమ్మ మృతి చెందారు. శనివారం పలువురు నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయం అందించాలని అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద రూ.13 వేలు, నిత్యావసర వస్తువులను అధికారులు అందజేశారు. ప్రమాదంలో సుమారు రూ.6.50 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. బాధిత కుటుంబాలను బుడా చైర్మన్ లక్షంనాయుడు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు, బొబ్బిలి ఆర్‌డిఒ రామ్మోహన్ రావు, సిఐ కె.నారాయణరావు, వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఆ గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు పరామర్శించి ఓదార్చారు.

ట్రంప్‌నకు ఆ అధికారం లేదు!

- హెచ్-1బి వీసా ఫీజును సవాలు చేసిన 20 రాష్ట్రాలు

వాషింగ్టన్ : అత్యంత నైపుణ్యాలు కలిగిన విదేశీ వర్కర్లకు కొత్తగా హెచ్-1బి వీసాలు కావాలంటే లక్ష డాలర్లు చెల్లించాలని అధ్యక్షుడు ట్రంప్ తీసుకువచ్చిన విధానాన్ని నిషేధించాలని కోరుతూ కాలిఫోర్నియా, మరో 19 రాష్ట్రాలు శుక్రవారం కేసు దాఖలు చేశాయి. బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో దాఖలైన కేసు మూడవది. కాలిఫోర్నియాతో పాటు న్యూయార్క్, మసాచుసెట్స్, ఇల్లినాయిస్, న్యూజెర్సీ, వాషింగ్టన్ రాష్ట్రాలు ఈ విధానాన్ని సవాలు చేశాయి. ప్రస్తుతం ఈ వీసా కోసం యజమానులు 2వేల నుండి 5వేల డాలర్ల వరకు చెల్లిస్తున్నారు. ఫీజును విధించడానికి ట్రంప్‌నకు అధికారం లేదని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బాంటా కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. వీసాకు అవసరమైన ఖర్చు కోసమే ఫీజు వసూలు చేయడానికి ఇమ్మిగ్రేషన్ అధికారులకు అనుమతి వుందని, అలా కాకుండా ఇంత పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేయడం ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘిస్తుందని పేర్కొంది. కాగా కొత్త ఫీజు చట్టబద్ధమైన ప్రక్రియ అని వైట్‌హౌస్ పేర్కొంది.

బీమా సొమ్ము కోసం హత్య

● అల్లుడు, మనవడు ఘాతుకం

ప్రజాశక్తి - కశింకోట (అనకాపల్లి)

బీమా సొమ్ము కోసం సొంత మామను అల్లుడు, మనవడు హత్య చేసిన ఘటనిది. ఆ వ్యవహారాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించబోయి పోలీసులకు చిక్కిన ఉదంతమిది. ఈ హత్య కేసు వివరాలను డిఎస్‌పి ఎం.శ్రావణి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నారాయణరావు (54) అల్లుడు అన్నవరం అప్పులపాలయ్యారు. వాటిని తీర్చాలని భావించి పలు ఆలోచనలు చేశాడు. చివరకు ఎల్‌ఐసి ఏజెంట్ భీముని నానాజీని కలిశారు. బీమా సొమ్ము కొట్టేయాలని ప్రణాళిక రచించారు. ఈ క్రమంలోనే నారాయణరావుతో రూ.కోటి 8 లక్షల విలువైన బీమా పాలసీలను చేయించారు. నారాయణరావు సిమెంట్ కంపెనీలో పని ముగించుకుని ఈ నెల 9న రాత్రి సమయంలో ఇంటికి వస్తుండగా దారికాచి కొత్తపల్లి రోడ్డులో అతడిని రాడ్డుతో కొట్టి హత్య చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి కశింకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా అసలు విషయాలు వెలుగుచూశాయి. ఈ మేరకు తలపై రాడ్డుతో కొట్టి హత్య చేసిన అల్లుడు అన్నవరం, మనవడు జ్యోతి ప్రసాద్, అగ్రహారపు తాతాజీ, ఎల్‌ఐసి ఏజెంట్ భీముని నానాజీని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన కశింకోట సిఐ స్వామి నాయుడు, ఎస్‌ఐలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్‌లను డిఎస్‌పి అభినందించారు.

ఎన్ఇపికి వ్యతిరేకంగా ఉద్యమం

● ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ్ ఎం సాజి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి జాతీయ నూతన విద్యా విధానం-2020కు (ఎన్ఇపి) వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ్ ఎం.సాజి తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ రెండో రోజు కచ్చపి ఆడిటోరియంలో శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. నూతన విద్యావిధానం పేరుతో 'వ్యాపారీకరణ, కేంద్రీకరణ, మతతత్వీకరణ' విధానాలను కేంద్ర ప్రభుత్వం చూస్తోందని వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా దాదాపు 89 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయని, గత నాలుగేళ్లలో 65 లక్షల మందికిపైగా విద్యార్థులు చదువుకు దూరమయ్యారని చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 12 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని, ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులు, అన్ని విషయాలు బోధించాల్సి రావడం వల్ల పేద, అణగారిన తరగతుల పిల్లల విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. కేంద్ర విశ్వ విద్యాలయాల్లో ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల కోతలతో డబ్బున్నవారికే విద్యను పరిమితం చేస్తున్నారని వివరించారు. పాఠ్యపుస్తకాల్లో మార్పుల పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, భగత్‌సింగ్, అంబేద్కర్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలను తొలగించి, విడి సావర్కర్ వంటి వారిని జాతీయ నాయకులుగా ప్రోత్సహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూత్వ భావజాలం, అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి తీసుకొస్తూ శాస్త్రీయ దృక్పథం, లౌకిక విలువలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఎన్ఇపికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగానూ, జాతీయ స్థాయిలోనూ ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పోరాటాలకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ మహాసభ నూతన ఉత్సాహాన్నిస్తుందన్నారు. కార్మిక చట్టాల మార్పులను పరిశీలిస్తే సాధారణ ప్రజల సంక్షేమంపై కేంద్రానికి నిజమైన నిబద్ధత లేదన్నది తేటతెల్లమైందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్య మించాలని మహాసభ తీర్మానించిందన్నారు. రూ. ఎనిమిది వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలను వెంటనే చెల్లించాలని పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, భగత్‌రవి పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మహాసభ జ్ఞాపికను అందుకుంటున్న పెంచలయ్య సతీమణి దుర్గ

ప్రజాపోరాటాల్లో బతికే ఉన్నారు : పెంచలయ్య సతీమణి

'నా భర్త డ్రగ్స్ గూండాల చేతిలో మరణించినా, ప్రజా పోరాటాల్లో బతికే ఉన్నారు' అని పెంచలయ్య సతీమణి దుర్గ భావోద్వేగంతో ప్రసంగించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభకు పెంచలయ్య కుటుంబాన్ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుర్గ మాట్లాడుతూ.. తన భర్త ఓ వైపు కుటుంబాన్ని చూసుకుంటూ, మరోవైపు సమాజాన్ని మార్చే తపనలో పాటరూపంలోనూ, మాట రూపంలోనూ, అడుగు రూపంలోనూ పని చేసేవారన్నారు. ప్రజా, విద్యార్థిసంఘాలు తన కుటుంబానికి అండగా నిలిచాయన్నారు. దుర్గ కుటుంబానికి ఎస్‌ఎఫ్‌ఐ మహాసభ జ్ఞాపికను ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు అందజేశారు. ఆమె వెంట పెద్దకొడుకు కుమార్‌దేవ, చిన్నకొడుకు లిఖిల్, ఐద్వా నాయకురాలు షాహినా బేగం, కాలనీ సెక్రటరీ చిన్నరాజా ఉన్నారు.

ఆర్‌టిసిలో 'స్త్రీ శక్తి'కి నిధులు కేటాయించాలి

● ఎస్‌డబ్ల్యూఎఫ్ సదస్సు తీర్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం పేరుతో ఆర్‌టిసిలో అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకానికి నిధులు కేటాయించడంతోపాటు అదనపు బస్సులు కొనుగోలు చేయాలని ఎపిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సదస్సు తీర్మానం చేసింది. 'స్త్రీ శక్తి పథకం - ఆర్‌టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు' అనే అంశంపై ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు సుందరయ్య అధ్యక్షతన విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో రాష్ట్రసదస్సు శనివారం జరిగింది. ఈ పథకం వల్ల ఆర్‌టిసి కార్మికులపై తీవ్రమైన పని ఒత్తిడి పెరిగిందని, ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బందిపై ఇది ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. స్త్రీ శక్తి పథకానికి నాలుగు వేల కొత్త డీజిల్ బస్సులు కొనుగోలు చేయడంతో పాటు 11వేల మంది రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని సదస్సులో తీర్మానం చేశారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కకుండా నిరోధించేందుకు కూడా కొత్త బస్సులు ఉపయోగపడతాయని తెలిపారు. ఆర్‌టిసి సిబ్బందిపై అసాంఘిక శక్తులు, ప్రయాణికుల దాడులను అరికట్టాలని, రాజకీయ జోక్యం లేకుండా వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విపరీతమైన రద్దీ ఉండడం వల్ల ఆయిల్ రావడంలేదని, కెఎంపిఎల్‌పై వేధింపులు, స్ప్రింగ్, టైరు డ్యామేజ్‌లపై జీతంలో కోతలు విధించడాన్ని ఆపాలని కోరారు. అన్ని బస్సులకు హైడ్రాలిక్ డోర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. టిమ్ మిషన్లకు పవర్ బ్యాంకులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి విఎస్ రావు, శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ (సిఐటియు) కె ధనలక్ష్మి, ఎస్‌డబ్ల్యూఎఫ్ గౌరవ అధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, ప్రధాన కార్యదర్శి కె సుబ్రహ్మణ్యం, ఆర్‌టిసి శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు.

ఇంధన సంరక్షణలో ఎపికి జాతీయ అవార్డు

● నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం : సిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ ఇంధన సామర్థ్య రంగంలో నాలుగోసారి ఇంధన సంరక్షణ అవార్డు రాష్ట్రం సాధించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. గ్రూప్-2 విభాగంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలిచి ఈ అవార్డును సాధించిందని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రం ఇంధన సంరక్షణ, ఇంధన సామర్థ్య అభివృద్ధి రంగాల్లో పురోగతిని ప్రతిబింభించే అసాధారణమైన మైలురాయి ఈ అవార్డు అని తెలిపారు. అత్యంత సృజనాత్మకంగా, అన్ని రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా ఇంధన సామర్థ్యాన్ని పెంపొందిస్తున్న రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు, పారిశ్రామిక, మున్సిపల్, వ్యవసాయ, డిస్కం, రవాణా వంటి అన్ని ప్రధాన రంగాల్లో పురోగతి కనబరచడంతోనే అవార్డు కైవసం చేసుకుందని వివరించారు. ప్రభావవంతమైన విద్యుత్ ఆదా కార్యక్రమాలను అమలు చేయడంలో దేశంలోనే అగ్రస్థానంలో రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పాటు ప్రజల పూర్తి సహకారంతోనే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధ్యమయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ఇంధన పరిరక్షణ సమితి సిఇవో, జెన్‌కో ఎమ్‌డి ఎస్ నాగలక్ష్మిని, ప్రభుత్వ శాఖలను ఆయన అభినందించారు. జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ఢిల్లీలో ఈ అవార్డును అందుకునేందుకు ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి ఎల్ శివశంకర్‌ను రాష్ట్ర ప్రతినిధిగా నామినేట్ చేసినట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు, పరిశ్రమలు మరింత చొరవతోపాటు బాధ్యతాయుతంగా ఇంధన సామర్థ్యాన్ని గరిష్టస్థాయిలో పెంపొందించేందుకు ఎపిఎస్ఇసిఎం మరింత విస్తృత స్థాయిలో పనిచేస్తుందని సిఇఒ నాగలక్ష్మి తెలిపారు. 2024లో 87.25 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచిందని, ఈ సారి 89.25 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

మళ్ళీ అధికారం కోసమే సర్

● బిజెపి పాలనలో ప్రతి రోజూ రాజ్యాంగ హత్య

● రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఎమర్జెన్సీ ప్రకటించిన రోజును రాజ్యాంగ హత్యా దినమని బిజెపి అంటోందని, ప్రస్తుతం బిజెపి పాలనలో 365 రోజులూ రాజ్యాంగ హత్య జరుగుతోందని మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్‌చంద్రు అన్నారు. 'భారత రాజ్యాంగం సవాళ్లు - పౌరుల బాధ్యత' అనే అంశంపై లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కర్నూలు లలిత కళా సమితిలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ టి నరసింహా అధ్యక్షతన శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జస్టిస్ చంద్రు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగ సంస్థలను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, మళ్ళీ అధికారంలోకి రావడానికే సర్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని రక్షించుకోవాలంటే ఆ శక్తులను అధికారం నుంచి తప్పించాలని కోరారు. చరిత్ర నుండి కొందరి పేర్లను తొలగించేందుకు రోడ్లకు, భవనాలకు పేర్లు మారుస్తున్నారని, నెహ్రూ లైబ్రరీని ప్రధాన మంత్రి లైబ్రరీగా, ఔరంగబాద్‌ను శంబాజీ నగర్‌గా, ఇస్లామిక్ నగర్‌ను ఈశ్వర్ నగర్‌గా మారుస్తున్నారని, ఉన్న పేర్లను తీసేసి కొత్త పేర్లు పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ లేనట్టు వందేమాతరాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలోని అంబేద్కర్ భవన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శత వార్షికోత్సవం నిర్వహించి మాయ చేయాలని చూసిందని, శత వార్షికోత్సవం చేయాల్సి వస్తే స్వతంత్ర్య సమరంలో పోరాడిన కమ్యూనిస్టు పార్టీల శత వార్షికోత్సవం చేయాలి గాని స్వాతంత్ర్యంలో పాల్గొనని వారు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, అక్రమమని సుప్రీంకోర్టు చెప్పిందని, బిజెపి ఆ డబ్బును తిరిగి ఇవ్వకుండా అలాగే ఎందుకు పెట్టుకుందని ప్రశ్నించారు.

దళితుడైన భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై బూటు విసిరిన లాయర్‌ను కనీసం అరెస్ట్ కూడా చేయలేదన్నారు. న్యాయ వ్యవస్థ కూడా పెద్ద ప్రమాదంలో పడిందని, న్యాయ వ్యవస్థను రక్షించుకోకపోతే సరైన న్యాయం దక్కదన్నారు. ఐలు జాతీయ కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాజ్యాంగ వ్యవస్థల దుర్వినియోగంతో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే అది మనకు రక్షణగా ఉంటుందన్నారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరావు మాట్లాడుతూ.. రాజ్యాంగానికి తూట్లు పొడవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు వై జయరాజు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కెంగార కుమార్, రాష్ట్ర ఉపాధ్యకులు డి.వెంకటస్వామి, అంకయ్య, ప్రజాహిత వేదిక కన్వీనర్ మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి కె.చంద్రు

వేటకు వెళ్లిన మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి- సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలోని భావనపాడుకు చెందిన కొమర రాజయ్య (63) తీరంలో దరి వల వేస్తూ జీవనం సాగిస్తుంటారు. సముద్రంలో దిగి కొంత దూరం నడిచి వల వెళ్లి వేయాల్సి ఉంటుంది. ఎప్పటిలాగే రాజయ్యతో పాటు పలువురు మత్స్యకారులు వల వేసేందుకు సముద్రంలో దిగారు. కొంత దూరం వెళ్లాక ఎవరి వేటలో వాళ్లు నిమగ్నమయ్యారు. సముద్రంలో అక్కడక్కడ గోతులు ఉండటంతో ఆ గోతుల్లో వల చిక్కుకుపోయి, రాజయ్య మునిగిపోయారు. ఆ సమీపంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో సహాయం అందక రాజయ్య మృతిచెందారు. కొంత సేపటికి రాజయ్య మృతదేహం ఒడ్డుకు చేరడంతో స్థానిక మత్స్యకారులు అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న నౌపడ ఎస్ఐ నారాయణస్వామి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి కుమారుడు, వివాహమైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో తీరంలో విషాదం నెలకొంది.

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి

అజ్ఞాన అంధకారాన్ని తొలగించేదే విద్య

● రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి

● ఘనంగా ఎయు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విద్యను అందించే దేవాలయం విశ్వవిద్యాలయని, దాని నిర్మాణానికి ఎందరో త్యాగాలు చేశారని, వాటిని గుర్తుచేసుకుంటూ విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఇన్ఫోసిస్ ఫౌండేషన్, మూర్తి ట్రస్ట్ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి అన్నారు. ఎయు పూర్వ విద్యార్థుల సంఘం వార్షిక సమావేశానికి శనివారం ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. పూర్వ విద్యార్థులను, ప్రస్తుత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అజ్ఞాన అంధకారాన్ని తొలగించేదే విద్య అని తెలిపారు. యువత వారి జీవితాలను ప్రకాశవంతంగా మార్చుకోవాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల ప్రయాణం సాధారణ విషయం కాదని, అత్యుత్తమ ఆచార్యుల అనిర్వచనీయ కృషి దీని వెనుక దాగి ఉందన్నారు. వ్యవస్థాపక ఉపకులపతి సిఆర్‌రెడ్డి చేసిన త్యాగం, సర్వేపల్లి రాధాకృష్ణన్ వేసిన బలమైన పునాదులను గుర్తుచేసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి మాతృసంస్థను, మాతృభూమిని, మాతృభాషను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. భాష మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఒక మిషన్‌ను ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. నేడు అందరి ముందు తాను నిలుచుని మాట్లాడటానికి కారణం తమ ఆచార్యులు, విద్యాసంస్థ కారణమని తాను చదువుకున్న కళాశాలను సుధామూర్తి గుర్తుచేసుకున్నారు. నిత్యం నూతన విషయాలను నేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఎయు పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గ్రంథి మల్లికార్జున రావు మాట్లాడుతూ.. ఆంధ్ర విశ్వవిద్యాలయం మనలో చాలా మందికి కేవలం ఒక డిగ్రీని మాత్రమే ఇవ్వలేదని, అంతకు మించి దిశానిర్దేశం, విశ్వాసం, జీవితాంతం మనతో ఉండే ఒక గుర్తింపును అందించిందని అన్నారు. ఎయు విసి ఆచార్య జిపి.రాజశేఖర్ మాట్లాడుతూ... శతాబ్ది సంవత్సరంలో ఉన్న ఎయు మరో వంద సంవత్సరాలకు అవసరమైన ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. ఎయు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులను ఏకం చేసిందన్నారు. ఎయు ఆలుమ్ని సావనీర్‌ను అతిథులు వేదికపై ఆవిష్కరించారు.

పార్లమెంటు దాడి మృతులకు ఉపరాష్ట్రపతి, మోడీ, రాహుల్ నివాళి

న్యూఢిల్లీ : 2001వ సంవత్సరంలో పార్లమెంటుపై జరిగిన దాడిలో మృతి చెందిన వారికి పార్లమెంటు భవనంలో ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుతో పాటు పలవురు సీనియర్ పార్లమెంటు సభ్యులు నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఒక పౌరుడితో సహా 14 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలను బలిగొన్న ఈ దాడిని ప్రజాస్వామ్య దేవాలయంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులు ఈ సంస్కరణ సభలో పాల్గొని నివాళులర్పించారు. భారత ప్రధాని మోడీ ప్రాణ త్యాగం చేసిన వారిని దేశం గుర్తుంచుకుంటుంద న్నారు. వారి ధైర్యం, అప్రమత్తత కర్తవ్య భావన అసాధారణమైనదని తెలిపారు. రాహుల్ గాంధి ఘనంగా నివాళులు అర్పించారు..కాగా, 2001లో డిసెంబర్ 13న లష్కరే తోయిబా (ఎల్ఇటి), జైషే మహ్మద్ (జెఎం) ఉగ్రవాద సంస్థలకు చెందిన ఐదుగురు భారీ ఆయుధాలతో పార్లమెంట్ క్లాంప్లెక్స్‌లో చొరబడి విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 14 మంది మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది..ప్రపంచ దేశాలు ఖండించాయి.

సిటీ రోడ్ల కోసం సిఆర్ఐపి

● పదేళ్లపాటు గ్యారంటీ ఉండేలా కాంట్రాక్టు

● ప్రయోగాత్మకంగా విజయవాడ, విశాఖలలో

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పట్టణాలు, నగరాల్లో రోడ్లను సమగ్రంగా నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిటీ రోడ్స్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్(సిఆర్ఐపి)ని రూపొందించింది. ఈ ప్రాజెక్టు కింద రోడ్డు నిర్మిస్తే కనీసం పదేళ్లు చెక్కుచెదరకుండా ఉండటంతోపాటు కాంట్రాక్టు సంస్థే దానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనికోసం ప్రయోగాత్మకంగా రోడ్లు వేసేందుకు రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం నగరాలను ఎంపిక చేశారు. కనీసం పదేళ్లపాటు రోడ్లు దెబ్బతినకుండా ఉండటం, నాణ్యత, భద్రత, జవాబుదారీతనం ఉండేందుకు దీన్ని రూపొందించినట్లు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం ప్రణాళిక లేకుండా రోడ్లను నిర్మిస్తుండటంతో వాటిని పదేపదే తవ్వేస్తున్నారని, అలాగే జంక్షన్లలోనూ సమగ్ర ప్రణాళిక లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల నిరంతరం అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వివరించారు. సిఆర్ఐపి కింద గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.306.95 కోట్లు, విజయవాడ కార్పొరేషన్‌కు రూ.171.14 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దీనిలో విశాఖలో 88.54 కిలోమీటర్లు, విజయవాడలో 23.54 కిలోమీటర్ల దూరం రోడ్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి రెండు రోజుల్లో ఆయా నగర పాలక సంస్థలు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు దాఖలు చేయనున్నాయని వివరించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ పద్ధతిలో రోడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చులో 40 శాతం ఏడాదిలోనే చెల్లించనున్నారు. మిగిలిన 60 శాతాన్ని పదేళ్లకాలంలో చెల్లించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఫుట్‌పాత్‌లు, వర్షపునీటి కాలువలు, యుటిలిటీ డక్ట్, బెంచీలు, డస్ట్‌బిన్లు, బయోటాయిలెట్లు వంటివి ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల ప్రభుత్వం చేపట్టే పనుల్లో నాణ్యత కొరవడకుండా పనులు చేపడతామని అన్నారు. ఈ ప్రాజెక్టు విజయవంతం అయితే రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్లలోనూ దీన్ని అమలు చేస్తామని తెలిపారు.

అప్పులపై బొత్స అసత్యాలు : పల్లా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ రాష్ట్ర అప్పులపై అసత్యాలు చెబుతున్నారని టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు విమర్శించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.10లక్షల కోట్ల అప్పులు చేయడంతో పాటు రూ.1.40లక్షల కోట్లు బకాయిలు పెట్టిందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బకాయిల్లో ఇప్పటికే రూ.40వేల కోట్లకు పైగా కూటమి ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.10వేల కోట్లు మ్యాచింగ్ నిధులు గత ప్రభుత్వం చెల్లించలేదని, ఈ నిధుల్ని చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.12వేల కోట్లు చెల్లించామని వివరించారు. జగన్ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వమే సంక్షేమంపై ఖర్చు చేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమానికి తమ ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందన్నారు. జగన్ పాలనలో రూ.10లక్షల కోట్లు అప్పు చేసినా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అప్పులకు వడ్డీ కట్టడానికి, బకాయిలు తీర్చడానికే అధిక శాతం అప్పులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడం చూసి ఓర్వలేక, జగన్ చేసిన అప్పుల్ని కప్పి పెట్టుకోవడానికే నేటి అప్పులపై జగన్ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

రెవెన్యూ సంస్కరణల పేరుతో జగన్ భూ కుంభకోణం: మంత్రి అనగాని

రెవెన్యూ సంస్కరణల పేరుతో మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భూ కుంభకోణానికి పాల్పడ్డారనిరెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రజల భూములకు పూర్తిగా భద్రత లేకుండా పోయిందని ఒక ప్రకటనలో విమర్శించారు. భూ రికార్డులను తారుమారు చేసి వేల ఎకరాల రైతుల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. ప్రైవేట్ భూములను 22ఎ జాబితాలో చేర్చి లావాదేవీలను అడ్డుకున్నారని విమర్శించారు. భూ దోపిడీ పాలనకు కూటమి ప్రభుత్వం ముగింపు పలికిందని తెలిపారు.

2 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు మనోహర్ నాయుడు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : వచ్చే జనవరి రెండు నుంచి 12 వరకు విజయవాడలో 36వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు టి.మనోహర్ నాయుడు తెలిపారు. శనివారం బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆవరణలో 36వ పుస్తక మహోత్సవం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ సందర్భంగా మనోహర్ నాయుడు మాట్లాడారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జనవరి 2 నుంచి 12 వరకు పుస్తక మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ పుస్తక మహోత్సవ ప్రాంగణానికి శ్రీమతి వడ్లమూడి విమలాదేవి, ప్రధాన వేదికకు ప్రముఖ రచయిత డా.బి.వి.పట్టాభిరామ్ పేరు పెట్టినట్లు వెల్లడించారు. అలాగే విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభ వేదికకు అస్ట్రాఫిజిషన్, రచయిత జయంత్ నార్లేకర్ పేరు పెట్టినట్లు చెప్పారు. రెండవ తేదీ సాయంత్రం ఆరు గంటలకు పుస్తక ప్రదర్శన ప్రారంభమవుతుందని, ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐదవ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు పుస్తక ప్రియుల పాదయాత్ర సిద్ధార్థ కళాశాల నుంచి ప్రారంభమై పుస్తక మహోత్సవం ప్రాంగణం వరకు జరుగుతుందని తెలియజేశారు. పది రోజుల పాటు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక ఆవిష్కరణలు, రాయలసీమ సాహిత్యం, ఉత్తరాంధ్ర సాహిత్యం, కోస్తాంధ్ర సాహిత్యం, తెలంగాణ సాహిత్యం, అనువాద సాహిత్యం, దృశ్య మాలిక, బాల సాహిత్యం మొదలైన అనేక అంశాలపై సదస్సులు జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాహిత్య అభిమానులు, కళాకారులు, రచయితలు, పుస్తకాభిమానులు, అధికారులు, విద్యార్థులు పాల్గొని ఈ పుస్తక మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పుస్తక మహోత్సవ సొసైటీ కార్యదర్శి కె.లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు జె.ప్రసాద్, సహాయ కార్యదర్శి ఎ.బి.ఎస్.సాయిరామ్, కోశాధికారి కె.రవి, కార్యవర్గ సభ్యులు జి.లక్ష్మి, నాగిరెడ్డి, శ్రీనివాస్, ఎ.భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మనోహర్, లక్ష్మయ్య తదితరులు

పారిశ్రామిక సంస్థలకు రాయితీలు

● ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పారిశ్రామిక పాలసీలో భాగంగా అనేక సంస్థలకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పరిశ్రమలశాఖ, పర్యాటక శాఖలు శనివారం ఉత్తర్వులు జారీ చేశాయి. కొత్త పాలసీలోని ఎర్లీ బర్డ్ పథకం కింద కొన్ని సంస్థలకు పెట్టుబడి రాయితీలు ప్రకటించగా, మరికొన్ని సంస్థలకు ఉన్న రాయితీలను కొనసాగించాలని నిర్ణయించారు. మరికొన్ని సంస్థలకు భూ కేటాయింపులు కూడా చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రధానంగా బాపట్ల జిల్లాలోని వలపర్లలో జెడ్ఇటి సంస్థ 198 కోట్లు పెట్టుబడితో ఏర్పాటుచేస్తున్న 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుకు ప్రోత్సాహకాన్ని కొనసాగించాలని, కర్నూలు జిల్లాలోని గొండిపర్ల పారిశ్రామిక వాడలో టిజివి స్రాక్ లిమిటెడ్ 1,216 కోట్ల ప్రాజెక్టుకు కూడా ప్రోత్సాహకాల కొనసాగింపునకు ఉత్తర్వులు ఇచ్చారు. కృష్ణా జిల్లాలోని సురవరంలో వెంకటేశ్వర బయోటెక్ లిమిటెడ్‌కు 30 శాతంతో పెట్టుబడి రాయితీగా 25.8 కోట్లు కేటాయించాలని, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఫోటో వాల్టాయిక్స్ లిమిటెడ్‌కు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని, ఏలూరు జిల్లాలోని రమణ్‌సింగ్ గ్లోబల్ ఫుడ్ పార్క్‌కు 20 శాతం పెట్టుబడి రాయితీగా 30.5 కోట్లు ఇవ్వాలని, రేణిగుంటలో 305 కోట్ల పెట్టుబడితో ఉన్న మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్‌కు ప్రోత్సాహకాల కొనసాగించాలని నిర్ణయించారు. గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్‌కు ప్రోత్సాహకాల కొనసాగింపు, ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్‌కు 39 కోట్ల పెట్టుబడి రాయితీ కల్పిస్తూ పరిశ్రమలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పర్యాటక రంగంలో కూడా తిరుపతిలో నాలుగు నక్షత్రాల నాంది హోటల్స్‌కు, బాపట్ల జిల్లాలోని పాండురంగాపురం బీచ్‌లో యాగంటి ఎస్టేట్స్‌కు ప్రోత్సాహకాలు అందించేందుకు పర్యాటకశాఖ నిర్ణయించింది.

అలాగే విశాఖలోని ఎండాడలో పివిఆర్ హాస్పిటాలిటీస్ ద్వారా ఫైవ్ స్టార్ హోటల్‌కు భూమితోపాటు ప్రోత్సాహకాలు అందించేందుకు, మధురవాడలో మెగ్లాన్ లీసర్స్ ద్వారా ఐదు నక్షత్రాల హోటల్, మెగా కన్వెన్షన్ సెంటర్‌కు ప్రోత్సాహకాలను, తిరుపతిలో ఒబరాయ్ హోటల్ అభివృద్ధికి 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు.

కోటి సంతకాలకు అనూహ్య మద్దతు : సజ్జల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి అనూహ్య మద్దతు వస్తోందని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని వైసిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైసిపి రాష్ట్ర నాయకత్వంతో శనివారం ఆయన టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కోటి సంతకాల ఉద్యమాన్ని జాతీయస్థాయిలోకి తీసుకెళ్లాలన్నారు. 15న జిల్లాస్థాయిలో జరిగే ర్యాలీలు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా హోరెత్తాలని తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్‌ఛార్జి లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ కోటి సంతకాల పేరుతో వైసిపి చేపట్టిన ప్రజా ఉద్యమం విజయవంతమైందని అన్నారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలి : నాగిరెడ్డి

రాష్ట్రంలో అత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారాన్ని ఏడు లక్షలకన్నా పెంచి, వారం రోజుల్లోనే అందజేయాలని వైసిపి ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ నాగిరెడ్డి అన్నారు. వ్యవసాయం గిట్టుబాటుకాక ప్రతివారం కనీసం ఇద్దరు రైతులు చనిపోతున్నా, కూటమి ప్రభుత్వంలో చలనం రావడం లేదన్నారు.

నెల్లూరులో అనైతిక రాజకీయాలు : నాగార్జున యాదవ్

నెల్లూరు కార్పొరేషన్లో ప్రభుత్వం అనైతిక రాజకీయాలు చేస్తోందని వైసిపి అధికార ప్రతినిధి నాగార్జునయాదవ్ అన్నారు. మేయర్ పదవికోసం ప్రభుత్వం దిగజారిందని అన్నారు.

ప్రారంభంలోనే ప్రతిఘటన

ప్రారంభదశలోనే దోపిడీపై తిరుగుబావుటా ఎగరేసిన చరిత్ర భారత కార్మిక వర్గానిది. చికాగో కార్మికుల చారిత్రాత్మక మేడే పోరాటానికి 24 ఏళ్ల ముందే ఎనిమిది గంటల పని కోసం 1862 ఏప్రిల్, మే నెలల్లో పోరాడిన ఘనత హౌరా రైల్వే స్టేషన్ల కార్మికులది. కొల్‌కతాలో యూరోపియన్ల తుపాకీ తూటాలకు ఎదురెళ్లి బడ్జ్ బడ్జ్ జూట్ కార్మికులు సమరశీలంగా పోరాడినదీ ఇక్కడే. బ్రిటీష్, భారతీయ పారిశ్రామిక వేత్తల మధ్య ఎన్ని వైరుధ్యాలున్నా పోటీపడి కార్మికులకు అతి తక్కువ వేతనం ఇచ్చి, నిర్దాక్షిణ్యంగా అత్యధిక పని గంటలు గొడ్డుచాకిరీ చేయించిన కాలమది. ప్రముఖ చరిత్రకారుడు సుకోమల్ సేన్ భారత కార్మికోద్యమాన్ని స్థూలంగా నాలుగు దశలుగా విభజించారు. 1. కార్మికోద్యమ ప్రారంభదశ (1850 -1900), 2.ట్రేడ్ యూనియన్ల నిర్మాణక్రమం ప్రారంభం (1901-1904), 3. ట్రేడ్ యూనియన్ ఉద్యమం పురోగమించి, రాజకీయ చైతన్యాన్ని సంతరించుకున్న దశ (1915-47), 4. కార్మిక ఉద్యమం సంఘటితంగా ఆర్థిక, రాజకీయ పోరాటాలతో ఒక ఉన్నత రాజకీయ లక్ష్యం కోసం ప్రయత్నిస్తున్న దశ (1947 -2010). వీటిలో తొలి దశలోనే... 1880-90 మధ్య 25 ముఖ్యమైన సమ్మెలు, అనేక చిన్నచిన్న సమ్మెలు జరిగాయి. తొలిదశ పరిస్థితులు, సంఘ సంస్కర్తల తోడ్పాటు, ట్రేడ్ యూనియన్ల ఆవిర్భావం... తదితర వివరాల సమాహారమే ఈ కథనం.


1862లో రైల్వే కార్మికుల పోరాటానికి వేదికైన హౌరా స్టేషన్

స్వతంత్ర దేశాల్లో పారిశ్రామిక కార్మికులు తన శ్రమ శక్తి విలువకు తగిన మూల్యాన్నో లేదా తమ జీవనానికి కావలసిన కనీస వేతనాన్నో సంపాదించుకునేవారు. సాంస్కృతిక వెనుకబాటుతనం, ప్రాథమిక విద్య కూడా లేకపోవడం, సామాజిక పొందికలో భిన్నత్వంతోపాటు సంఘటితమవడంలో జాప్యం వంటి కారణాలు భారతీయ కార్మికవర్గం ఆర్థిక పోరాటాలకు అవరోధంగా మారాయి. శ్రమశక్తి నిజ విలువలో అత్యంత స్వల్ప భాగాన్నే పొందగలిగారు. బ్రిటీష్, భారతీయ పెట్టుబడిదారుల దోపిడీతో కార్మికవర్గం జీవన పరిస్థితులు మరింత దిగజారాయి.

1914–1918 మొదటి సామ్రాజ్యవాద యుద్ధం తర్వాత ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గంలో వెల్లువెత్తిన చైతన్యం, రష్యా సోషలిస్టు విప్లవ ప్రభావం, యుద్ధానంతరం ప్రధానంగా ఐరోపా దేశాల్లో వెల్లువెత్తిన సమ్మె పోరాటాలు, భారతదేశంలో చైతన్యవంతమైన సంఘటిత ట్రేడ్ యూనియన్ ఉద్యమాభివృద్ధికి అనువైన పరిస్థితులను సృష్టించాయి. ఆనాటి నుంచి భారతదేశంలో కార్మికోద్యమం క్రమంగా అభివృద్ధి చెంది నిర్మాణయుతంగానూ, చైతన్యవంతంగానూ పురోగమిస్తోంది. 1947లో రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనదేశంలో కార్మికోద్యమం గతం నుంచి పూర్తిగా భిన్నమైన, వినూత్నమైన, ఉన్నతమైన దృక్పథంతో ముందుకుసాగింది.

కార్మికోద్యమ ప్రారంభదశ (1850–1900)

దారిద్ర్యంలో మగ్గుతూ ఉన్న, అనేక బలహీనతలకు లోనైన గ్రామీణ ప్రజానీకం నుంచి భారత కార్మికవర్గం ఆవిర్భవించింది. ప్రారంభ దశలో తక్కువ సంఖ్యలో ఉండటం, అమానుషమైన పని పరిస్థితులు, జీవన పరిస్థితుల వల్ల అణగదొక్కబడి ఉండటం వల్ల భారత కార్మికవర్గం వర్గ చైతన్యం పొంది సంఘటితం కావడానికి చాలా కాలం పట్టింది. 19వ శతాబ్దం చివరి భాగంలో నూతనంగా ఆవిర్భవించిన భూర్జువా వర్గ ప్రయోజనాలకు, సామ్రాజ్యవాద పాలకుల ప్రయోజనాలకు మధ్య తలెత్తిన ఘర్షణలు, 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావానికి నేపథ్యాన్ని ఏర్పరచాయి. జాతీయోద్యమ ప్రారంభ దశలో భారత కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గం వెనుక నడవ వలసి వచ్చింది. దీని ప్రభావం ఆ తరువాత ప్రస్ఫుటంగా కనిపించింది.

తొలినాళ్లలో హృదయ విదారక పరిస్థితుల్లో పనిచేస్తూ, నిరక్షరాస్యులుగా ఉన్న కార్మికుల కష్టాల గురించి సంఘసేవా దృష్టితో, సానుభూతితో చూసి, ప్రభుత్వానికి, ప్రజలకు తెలియజేసేందుకు కొందరు పత్రికలు ప్రచురించేవారు. బ్రహ్మ సమాజం ప్రాథమిక విద్య నేర్పేందుకు రాత్రి పాఠశాలలు నిర్వహించింది. బ్రహ్మ సమాజ సభ్యులు శశిపాదబెనర్జీ కలకత్తా సమీపంలోని బారానగర్ నుంచి 1874లో 'భారత శ్రమజీవి' బెంగాలీ మాసపత్రిక నడిపారు. కార్మికుల సమస్యలు, హక్కుల గురించి ప్రచురించిన తొలి పత్రిక ఇది. 1870లో 'వర్కింగ్ మెన్స్ క్లబ్'ను స్థాపించిన ఆయన 1871లో ఇంగ్లాండ్ సందర్శించి, భారతీయ కార్మికుల దుస్థితిని తెలియజేస్తూ ప్రసంగించారు. కార్మికుల సంక్షేమం కోసం నారాయణ్ మేఘాజీ లోఖుండే బొంబాయి నుంచి నడిపిన 'దీనబంధు' పత్రిక 1898లో వెలుగులోకి వచ్చింది. కార్మిక సమస్యలను చర్చించి, మెమొరాండం తయారు చేయడానికి 1884లో బొంబాయి మిల్లు కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఆదివారం సంపూర్ణ విశ్రాంతి, మధ్యాహ్నం అరగంట విరామం ఇవ్వాలని, మిల్లులో పని 6.30 గంటలకు ప్రారంభించి సూర్యాస్తమయానికి ముగించాలని లాంటివి అందులో ఉన్నాయి. ఆయన 1890లో స్థాపించిన బొంబాయి మిల్ హాండ్స్ అసోసియేషన్‌కు ట్రేడ్ యూనియన్ లక్షణాలేవీ లేవు. బొంబాయి మిల్ ఓనర్స్ అసోసియే షన్ వారానికి ఒకరోజు సెలవు ఇచ్చేందుకు అంగీకరించేలా చేసినా, చట్టపరమైన ఒత్తిడి లేకుండా ఆ నిబంధన అమలుకాలేదు. బొంబాయి లో ప్రారంభమైన సీమెన్స్ క్లబ్ కార్మిక సమస్యలను పరిష్కరించే సాధనంగా ఉపయోగ పడినా, ట్రేడ్ యూనియన్ లక్షణాలేవీ లేవు. తరువాత కాలంలో కార్మికులకు సేవ చేసేందుకు అనేక సంస్థలు వెలిశాయి.

కార్మికవర్గ పోరాటాలు

19వ శతాబ్దం రెండో అర్ధభాగంలో కార్మిక వర్గ పోరాటాలు ప్రారంభమైనా వాటి వెనుక సంఘాలు గాని, నిర్మాణయుతమైన కృషి గాని ఉన్నట్టు కన్పిం చదు. పేద రైతులు, వ్యవసాయ కార్మికుల్లో నిద్రాణం గా ఉన్న తిరుగుబాటు ధోరణులు... పెట్టుబడిదారీ దోపిడీని ప్రతిఘటించేందుకు కార్మికులకు ప్రోత్సాహాన్నిచ్చాయి. ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూనే, తమ ప్రాంతానికి చెందిన వారికి ఉద్యోగాలిప్పించే వారిని జాబర్స్ అని పిలిచేవారు. వీరు కమిషన్ రూపంలో డబ్బులు గుంజేవారు. యజమానుల, జాబర్ల అరాచకాలను భరించలేక జట్టులోని కార్మికులంతా సమ్మెలు, ఆందోళనలు చేసేవారు. 'ఒక ప్రణాళిక లేకుండా పనులు చేయ నిరాకరించే వారని, సమ్మెలు ఒకటి రెండు రోజుల్లో ముగిసేవని, ఫ్యాక్టరీ మొత్తంగా కాక కొన్ని విభాగాల్లోనే జరిగేదని, నిర్మాణయుతంగా సమ్మెలు జరగకపోవడం వల్ల యజమానులు కార్మిక సమస్యల పట్ల ఆసక్తి చూపేవారు కాదని చరిత్రకారుడు డిహెచ్ బచనన్ పేర్కొన్నారు.

ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ఈజ్ ఆఫ్ లూటింగ్ మాసెస్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
ఈజ్ ఆఫ్ లూటింగ్ మాసెస్
తేనెలు కురిసే మాటలు
వూపిరి తీసే చేతలు
ఎన్నాళ్లీ మోసపు రాజ్యం
ముగిస్తాము త్వరలో ఖాయం

కార్మికోద్యమ యోధులు
నండూరి ప్రసాదరావు



జననం : 24. 09. 1912
మరణం : 29.11.2001

ఎన్‌పిఆర్‌గా ప్రసిద్ధులైన నండూరి ప్రసాదరావు బెనారస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడే స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య ప్రేరణతో 1934లో కమ్యూనిస్టు పార్టీలోచేరారు. సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు, హరికిషన్‌సింగ్ సూర్జిత్, మాకినేని బసవపున్నయ్యతో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధపోరాటంలో భాగస్వాములయ్యారు. 1953 నవంబర్ 30 నుండి , 1956 ఏప్రిల్ 2 వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా కూడా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ సిఐటియుకి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2001 నవంబర్ 29న అనారోగ్యంతో హైదరాబాద్‌లో కన్నుమూశారు.

విశాఖలో బీచ్‌వాక్

- సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదానికి విరాళాలు సేకరణ

ప్రజాశక్తి - యంత్రాంగం

సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలంటూ విశాఖ తీరంలోని కాళీమాతా టెంపుల్ నుంచి వైఎంసిఎ వరకూ శనివారం ఉదయం 6.30 గంటలకు బీచ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా పూర్వ కార్యదర్శి ఎ.అజశర్మ జెండా ఊపి ప్రారంభించారు. పురుషులు ఎర్ర షర్టులు, మహిళలు ఎర్ర చీరలు ధరించారు. సంఘం నాయకులు, కార్మికులు బీచ్ వాక్‌లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారినుద్దేశించి అజశర్మ మాట్లాడుతూ.. కార్మికవర్గ సమస్యలపై సిఐటియు అలుపెరగని పోరాటాలు చేసి, ఎన్నో విజయాలు సాధించిందని గుర్తు చేశారు. విశాఖలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం కాకుండా అడ్డుకున్న సంఘంగా పేరొందిందన్నారు. అఖిల భారత మహాసభ ముగింపు రోజైన జనవరి నాలుగున విశాఖలో లక్ష మందితో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాస్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, నాయకులు కె.లోకనాథం, ఎం.జగ్గునాయుడు, కెఎం.కుమార్ మంగళం, బి.జగన్, జె.అయోధ్యరామ్ పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో లేబర్‌కోడ్లను సమర్థిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని పది గంటలకు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ శాఖలను ప్రయివేటు పరం చేసేందుకు యత్నిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు నగరంలోని సి.క్యాంపు రైతుబజారు, లలితకళా సమితి ఏరియాలో రూ.18,700 విరాళాలు సేకరించినట్లు ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ తెలిపారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర పధాన కార్యదర్శి కె. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక కర్షక ఐక్యత కోసం పాటుపడుతున్న ఎపి రైతు సంఘం తన వంతు కర్తవ్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిధి సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో మహాసభ వాల్ పోస్టర్‌ను గ్యాస్ కార్మికులు ఆవిష్కరించారు. కాళ్లలో ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఇంటింటికీ తిరిగి విరాళాలు సేకరించారు. ప్రకాశం జిల్లా చీమకుర్తిలోని సివిల్ సప్లయి గోడౌన్ వద్ద ముఠావర్కర్స్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.

విశాఖ సాగర తీరంలో బీచ్ వాక్ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్యకర్తలు

గంజాయి నుండి భావిభారత పౌరులను కాపాడుకుందాం

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్రంలోని పాఠశాల పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తూ పిల్లలకు అలవాటు చేస్తున్న గంజాయి మాఫియా ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భావిభారత పౌరులను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి పెద్దకాపు లేఔట్‌లోని యుటిఎఫ్ కార్యాలయంలో 'భావి భారత పౌరులను గంజాయి నుంచి రక్షిద్దాం' అనే వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ప్రతి పాఠశాలలోనూ గంజాయి వ్యతిరేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని, గంజాయి వల్ల ఏర్పడే దుష్ప్రభావాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి వివరించాలన్నారు. ఒకప్పుడు కొన్ని వయస్సుల వారికే పరిమితమైన మత్తు పదార్థాలు, ఇపుడు రోడ్లపై విచ్చలవిడిగా దొరుకుతున్నాయని వివరించారు. ఇందులో గంజాయి ప్రధాన పాత్ర పోషిస్తోందని అన్నారు. అభం శుభం తెలియని చిన్నపిల్లలు సైతం గంజాయికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాల్సిన యువత గంజాయి మత్తుకు బానిసై వినాశకర ధోరణుల వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. దీన్ని ముక్తకంఠంతో ప్రజలందరూ ఎదుర్కోవాలని సూచించారు. గతంలో గంజాయి ప్యాకెట్ రూపంలో దొరికేదని, ఇపుడు చాక్లెట్లు, బిస్కెట్లు, కూల్‌డ్రింక్ రూపంలో అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులకు గంజాయి కలిపిన విషయమే తెలియదన్నారు. గంజాయికి అలవాటు పడిన పిల్లల ముఖం పాలిపోయి, కళ్లు ఎర్రగా ఉంటాయని, ఒంటరిగా ఉండటానికి ప్రయత్నాస్తారని వివరించారు. ఎప్పుడూ ఆందోళనతో ఉంటారని, అలాంటివారిని గుర్తించి తగిన కౌన్సెలింగ్ ఇవ్వాలని అన్నారు. భావిభారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడటం కోసం రెండు లక్షల కరపత్రాలను యుటిఎఫ్ ముద్రించి పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ముత్యాల రెడ్డి, గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి సి.సురేష్, ఎ.పద్మజ, సీనియర్ నాయకులు వయ్యాల మధు, హస్తి మురళీ కృష్ణమరాజు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- పోలవరం ఎమ్మెల్యేకు పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేయడంతో పాటు కూటమి ధర్మాన్ని అనుసరించి పార్టీశ్రేణులకు అండగా నిలిచి వారిలో భరోసా కల్పించాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పోలవరం ఎమ్మెల్యే బాలరాజుకు దిశా నిర్దేశం చేశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేలతో వన్‌టు వన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో ఏ దశలోనూ రాజీపడకూడదన్నారు. గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం సంతృప్తి స్థాయిలో ఉండేలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీరాజ్ నిధుల వినియోగం, ఎన్ఆర్ఇజిఎస్ పనుల పురోగతితోపాటు ప్రభుత్వ పథకాల అమలు తీరు, వ్యవసాయ సంబంధిత అంశాలు, యువత ఉపాధి అవకాశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు అందజేశారు.

భీమోలులో పులుల సంచారం..?

ప్రజాశక్తి-గోపాలపురం

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం భీమోలు కొండపై పులి తన కూనపిల్లలతో సంచరిస్తున్నట్లు కొందరు రైతులు ఇచ్చిన సమాచారంతో అటవీ శాఖ జిల్లా రేంజ్ ఆఫీసర్ ఎన్.దావీదురాజు, డిఆర్ఒ జి.వేణుగోపాల్, ఎఫ్‌బిఒ వై.శ్రీను బృందం జల్లెడ పట్టింది. రేంజ్ ఆఫీసర్ ఎన్.దావీదురాజు మాట్లాడుతూ.. ఈ నెల 11న సమాచారం వచ్చిందని, కొండలపై పులుల జాడ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పులులకు సంబంధించి జాడలు, గుర్తులు లభించలేదని, కొండలపైన ఆరు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అడవి పైకి వెళ్లే వారు ఇద్దరు ముగ్గురు కలిసి ఉదయం తొమ్మిది గంటలు దాటిన తరువాత వెళ్లి ఐదు గంటల్లోపు ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. ట్రాప్ కెమెరాలను సోమవారం పరిశీలిస్తామని, ఆ తర్వాత ఒక నిర్ధారణకు వస్తామని తెలిపారు.

కూతురిపై తండ్రి అఘాయిత్యం

- ఏడాదిగా అమానవీయ ఘటన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కూతురిపై ఏడాదిగా తండ్రి అఘాయిత్యానికి పాల్పడుతున్న అమానుష ఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి ఉపాధి నిమిత్తం తన భార్యను కువైట్‌కు పంపించాడు. కుమారుడు, 15 ఏళ్ల కుమార్తెతో కలిసి తండ్రి నివసిస్తున్నాడు. ఏడాదిగా కుమార్తెను బెదిరించి అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. గమనించిన బాలిక సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. వైద్య పరీక్షల నిమిత్తం బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు.

శ్రీవారి సేవలో నటుడు రజనీకాంత్

- బెల్లం, కలకండ ధాన్యంతో తులాభారం

ప్రజాశక్తి - తిరుమల

ప్రముఖ సినీనటుడు, సూపర్‌స్టార్ రజనీకాంత్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. విఐపి ప్రారంభ విరామ దర్శన సమయంలో భార్య లత, కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య, మనవళ్లతో కలిసి ఆలయానికి చేరుకున్న రజనీకాంత్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. బెల్లం, కలకండ, ధాన్యంతో స్వామివారికి తులాభారం సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు



రజనీకాంత్ కుటుంబానికి వేదాశీర్వచనం చేయగా అదనపు ఇఒ వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నేపాల్‌లో రూ.100 పైబడిన నోట్లకు అనుమతి..!

- దశాబ్దం తర్వాత పెద్ద నోట్లపై నిషేధం ఎత్తివేత యోచన
- పర్యాటకంపై ఆ దేశం దృష్టి

న్యూఢిల్లీ : పొరుగుదేశం నేపాల్‌లో రూ.100 కంటే ఎక్కువ విలువైన భారతీయ కరెన్సీ నోట్లను అనుమతించాలని అక్కడి ప్రభుత్వం యోచిస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం పెద్ద నోట్లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసి తిరిగి వాటి చెలామణికి అనుమతించాలని భావిస్తోన్నట్లు 'ది ఖాట్మండు పోస్ట్' ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. "భారత కరెన్సీ రూ.100 పైబడిన నోట్ల అనుమతికి మేము తుది దశ నిర్ణయంలో ఉన్నాము. దీనికి సంబంధించిన నేపాల్ గెజిట్‌లో నోటీసును ప్రచురించడానికి సిద్ధం చేస్తున్నాము. ఆ తర్వాత కొత్త నిబంధనల గురించి బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సర్క్యులర్లు జారీ చేస్తాము" అని నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ఆర్‌బి) ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ప్రయాణించే విద్యార్థులు, యాత్రికులు, వైద్య చికిత్స కోసం వచ్చేవారు, పర్యాటకులతో పాటు, భారత్‌కు వెళ్లే నేపాల్ వలస కార్మికులు ఎదుర్కొంటున్న నగదు సంబంధిత ఇబ్బందులను తగ్గించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త నిబంధన అమలులోకి వచ్చే అధికారిక తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, ప్రక్రియ మాత్రం తుది దశలో ఉందని పౌడెల్ తెలిపారు.

నవంబర్ 28న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తన 'ఫారిన్ ఎక్స్ఛేంజీ మేనేజ్‌మెంట్ (కరెన్సీ ఎగుమతి, దిగుమతి) నిబంధనలను' సవరించిన తర్వాత ఈ మార్పు చోటు చేసుకోవడం విశేషం. 2025 డిసెంబర్ 2న భారత అధికారిక గెజిట్‌లో ప్రచురించబడిన ఈ సవరణ ప్రకారం.. వ్యక్తులు రూ.100 వరకు ఉన్న భారతీయ నోట్లను ఎప్పుడైనా నేపాల్‌కు తీసుకెళ్లవచ్చు. అలాగే రూ.100కంటే ఎక్కువ విలువైన నోట్లను రెండు వైపులా (భారత్ నుండి నేపాల్‌కు లేదా నేపాల్ నుండి భారత్‌కు) మొత్తం రూ.25,000 పరిమితి వరకు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది.

పర్యాటక రంగానికి సానుకూలం

నేపాల్ చాలా కాలంగా ఈ సడలింపు కోసం కోరుతోంది. పెద్ద నోట్లపై ఉన్న పరిమితుల వల్ల పర్యాటకం, ముఖ్యంగా భారతీయ సందర్శకులపై ఆధారపడే క్యాసినోలు, హోటల్ వ్యాపారాలు ప్రభావితమయ్యాయి.

చాలా మంది ప్రయాణికులు తెలియక నిబంధనలను ఉల్లంఘించి, అరెస్టులు, జరిమానాలను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం భారతీయులతో సహా నేపాల్‌ను సందర్శించే పర్యాటకులు 5,000 డాలర్లు (దాదాపు రూ.4.5 లక్షలు) లేదా ఇతర కన్వర్టబుల్ కరెన్సీలలో దానికి సమానమైన మొత్తాన్ని ఎటువంటి డిక్లరేషన్ లేకుండా తీసుకెళ్లవచ్చు. అంతకు మించిన మొత్తాన్ని కస్టమ్స్ వద్ద వెల్లడించాల్సి ఉంటుంది. నేపాల్‌కు వచ్చే పర్యాటకులలో భారతదేశం అగ్రస్థానంలో ఉంది.

సెయిల్ అమ్మకాల్లో 14 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : దిగ్గజ మహారత్న కంపెనీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) మెరుగైన అమ్మకాలను నమోదు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో 14 శాతం వృద్ధితో 12.7 మిలియన్ టన్నుల (ఎంటి) విక్రయాలను సాధించింది. గతేడాది ఇదే కాలంలో 11.1 మిలియన్ టన్నుల అమ్మకాలు నమోదు చేసింది. ధరల ఒత్తిడి, డిమాండ్‌లో అనిశ్చితి ఉన్నప్పటికీ ఆకర్షణీయ అమ్మకాలు సాధించామని ప్రభుత్వ రంగ ఉక్కు దిగ్గజం శనివారం వెల్లడించింది. "ప్రపంచ వ్యాప్తంగా ధరల ఒత్తిడి, వివిధ దేశాల వాణిజ్య విధానాల్లోని అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల ఏర్పడిన డిమాండ్ హెచ్చుతగ్గుల వంటి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, పటిష్టమైన విక్రయ వ్యూహం కారణంగానే ఈ మెరుగైన ఫలితాలను సాధించగలిగాం" అని సెయిల్ తెలిపింది.గడిచిన ఎనిమిది నెలల కాలంలో రిటైల్ విక్రయాలు కూడా బలంగా ఉన్నాయి. 2024 ఏప్రిల్–నవంబర్‌లో 8.6 లక్షల టన్నులుగా ఉన్న రిటైల్ విక్రయాలు, ఈ ఏడాది 13 శాతం పెరిగి 9.7 లక్షల టన్నులకు చేరుకున్నాయి. దేశవ్యాప్తంగా చేపట్టిన బ్రాండ్ ప్రమోషన్ కార్యక్రమాలు ఇందుకు తోడ్పడ్డాయని ఆ సంస్థ పేర్కొంది. కేవలం నవంబర్ నెలలోనే మొత్తం విక్రయాలు గతేడాదితో పోలిస్తే 27 శాతం పెరగ్గా, రిటైల్ విక్రయాలు ఏకంగా 69 శాతం వృద్ధిని సాధించడం విశేషం. దేశంలోని జార్ఖండ్, చత్తీస్‌ఘడ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో ఐదు తయారీ ప్లాంట్ కలిగిన సెయిల్ ఏడాదికి 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది.

సామ్‌సంగ్ ఇన్నోవేషన్ విజన్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : భారత్‌లో సామ్‌సంగ్ తన 30 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా సరికొత్త ఆవిష్కరణల లక్ష్యంతో ఇన్నోవేషన్ విజన్‌ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ తెలిపింది. గత మూడు దశాబ్దాలుగా భారతీయ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను అందిస్తున్నామని, భవిష్యత్తులో కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత సాంకేతికతపై మరింత దృష్టి సారిస్తామని సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సిఇఒ జెబి పార్క్ పేర్కొన్నారు. భారత్‌లోనే తయారీ నినాదంతో సామ్‌సంగ్ తన అతిపెద్ద మొబైల్ తయారీ కేంద్రాన్ని ఇప్పటికే నోయిడాలో ఏర్పాటు చేసిందని.. రాబోయే కాలంలో ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమే తమ లక్ష్యమన్నారు.

ఎస్‌బిఐ రుణాలు చౌక

వడ్డీ రేట్లు పావు శాతం తగ్గింపు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రేపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఎస్‌బిఐ వడ్డీ రేట్లకు కోత విధించింది. అన్నిరకాల రుణాలపై వడ్డీరేటును పావు శాతం తగ్గిస్తున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. ఎస్‌బిఐ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేటు (ఇబిఎల్ఆర్) 25 బేసిస్ పాయింట్లు కోత పెట్టనుండటంతో రుణాలపై వడ్డీరేటు 7.90 శాతానికి దిగిరానుంది. ప్రయివేటు బ్యాంక్‌లతో పోల్చితే వేగంగా తమ ఖాతాదారులకు ఈ ప్రయోజనాలను బదిలీ చేయడం విశేషం. తగ్గించిన వడ్డీరేట్లు డిసెంబర్ 15 నుంచి అమలులోకి రానున్నట్లు ఎస్‌బిఐ తెలిపింది. అదే విధంగా బ్యాంక్ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసిఎల్ఆర్)ని కూడా 5 బేసిస్ పాయింట్లు కోత విధించింది. దీంతో ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసిఎల్ఆర్ 8.75 శాతం నుంచి 8.70 శాతానికి దిగిరానుంది. ఎస్‌బిఐ నిర్ణయంతో రుణ గ్రహీతలపై ఇఎంఐ చెల్లింపుల భారం కొంత తగ్గనుంది. మరోవైపు 2–3 ఏళ్ల కాలపరిమితి కలిగిన ఫిక్సుడ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.40 శాతానికి పరిమితం చేయగా.. 444 రోజుల డిపాజిట్ రేటును 6.60 శాతం నుంచి 6.45 శాతానికి తగ్గించింది.

ఇండిగో ప్రయాణికులకు రూ.500 కోట్ల పరిహారం

న్యూఢిల్లీ: ఇండిగో సంక్షోభం ఆ సంస్థ భారీగా పరిహారం చెల్లించాల్సిన పరిస్థితికి దారి తీసింది. విమానాలు రద్దు కావడం వల్ల విమానాశ్రయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు ఇండిగో రూ.500 కోట్ల పైగా పరిహారం చెల్లించనుంది. డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో విమానాలు రద్దయి చిక్కుకుపోయిన ప్రయాణికులను గుర్తించి జనవరి నెలలో వారికి ఈ పరిహారం అందజేస్తామని ఆ సంస్థ శనివారం ప్రకటించింది. ప్రస్తుతం రద్దయిన విమానాల టికెట్ డబ్బును (రీఫండ్) తిరిగి ఇచ్చే ప్రక్రియ వేగంగా జరుగుతోందని.. డిసెంబర్ ముగింపు నాటికి ఇది పూర్తిగా ముగుస్తుందని సంస్థ తెలిపింది. విమానం బయలుదేరడానికి 24 గంటల లోపు రద్దయిన సందర్భాల్లో లేదా విమానాశ్రయాల్లో తీవ్రంగా ఇబ్బంది పడ్డ ప్రయాణికులకు పరిహారం అందిస్తాము.

మా ప్రస్తుత అంచనా ప్రకారం ఈ మొత్తం రూ. 500 కోట్లకు పైగానే చెల్లించాల్సి రావొచ్చు" అని ఇండిగో తెలిపింది. గత వారంతో పోలిస్తే విమానాల రాకపోకలు ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకున్నాయని పేర్కొంది. రోజుకు 2,000 కంటే ఎక్కువ విమానాలను నడుపుతున్నామని ఇండిగో స్పష్టం చేసింది.

సంపాదకీయం

మత్తు వదలరా!

'మత్తు వదలరా...నిద్దుర మత్తు వదలరా/ఆ మత్తులోన పడితే గమ్మత్తుగ చిత్తవుదువురా' అంటారు సినీ రచయిత కొసరాజు. ఇప్పుడు దేశవ్యాప్తంగా కొందరు యువతీ యువకులు ఈ మత్తులో మునిగి, గమ్మత్తుగా చిత్తవుతున్నారు. పిల్లలు 12 ఏళ్ల వయసులోనే మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారు. ఈ సమస్య పెద్ద నగరాలకే కాకుండా, చిన్నచిన్న పట్టణాలు, గ్రామాలకూ పాకుతోంది. ఇది సమాజానికి భయానక సంకేతం. చదువుల ఒత్తిడి, స్నేహితుల ప్రభావం, కొత్త అనుభవాలపై ఆసక్తి, కుటుంబాలలో అననుకూల వాతావరణం, సోషల్ మీడియాలో మాదక ద్రవ్యాలను ఆకర్షణీయంగా, హీరోయిజంతో చూపించడం వంటి అనేక కారణాలు పిల్లలను ఈ తోవలోకి నెడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సరదాతోనో, ఒత్తిడికి తలొగ్గో చేసే చిన్న తప్పు... వారి జీవితాన్ని, భవిష్యత్తును బలికోరుతున్నది. స్కూల్ గేట్ల దగ్గర, ఆటస్థలాల్లో, వీధి మలుపుల్లో 'ఫన్' పేరిట మొదలై అలవాటుగా మారిపోతోంది. స్కూలు బ్యాగుల్లో, పెన్సిల్ బాక్సుల్లో చిన్న చిన్న గంజాయి ప్యాకెట్లను దాచుకునే దశకు పిల్లలు చేరుతున్నారు. చవకగా దొరికే గంజాయి, చాక్లెట్‌లు, టాబ్లెట్లు, ఇంజక్షన్ల రూపంలో ఇచ్చే కెమికల్ మత్తు చిన్నారుల భవితను చిదిమేస్తోంది.

ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన ఒక దేశవ్యాప్త సర్వే... భారతీయ పాఠశాలల్లో దాగి ఉన్న మాదక ద్రవ్యాల తీవ్రతను బట్టబయలు చేసింది. 11-12 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు కూడా మాదకద్రవ్యాలకు బానిసలౌతున్నారు. ఇటీవల 'నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా'లో ప్రచురితమైన ఈ అధ్యయనం...వివిధ ప్రాంతాలలో మాదకద్రవ్య వినియోగాన్ని సమగ్రంగా పరిశీలించింది. మొదట సరదా కోసం చేసుకునే ఈ అలవాటు...జీవితాంతం ఒక వ్యసనంగా మారుతోందని ఈ సర్వే హెచ్చరించింది. 'నేషనల్ డ్రగ్ డిపెండెన్స్ ట్రీట్‌మెంట్ సెంటర్'కు చెందిన డాక్టర్ అంజు ధావన్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధనలో, ఢిల్లీ, బెంగళూరు, ముంబై, లక్నో, చండీగఢ్, హైదరాబాద్, ఇంఫాల్, జమ్మూ, దిబ్రూఘర్, రాంచీలోని పట్టణ ప్రభుత్వ, ప్రైవేట్, గ్రామీణ పాఠశాలల్లోని 8, 9, 11, 12 తరగతులకు చెందిన 5,920 మంది విద్యార్థులను ప్రశ్నించారు. 15.1 శాతం మంది తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారి ఏదోక మత్తు పదార్థాన్ని ఉపయోగించినట్లు తేలింది. బాలికల్లో సైతం వీటి వాడకం పెరుగుతోంది, తరచుగా ఎదురయ్యే మానసిక క్షోభకు పరిష్కారంగా ఈ మత్తును ఎంచుకుంటున్నారు. '95 శాతం మంది విద్యార్థులు మాదకద్రవ్యాలు హానికరమని నమ్ముతున్నప్పటికీ... సులభంగా లభ్యం కావడం, కుటుంబ కలహాలు, చదువులో ఒత్తిడి వంటి కారణాలు విద్యార్థులను ఆ వైపునకు పురిగొల్పుతున్నట్లు మానసిక నిపుణులు డాక్టర్ విక్రమ్ భగత్ నొక్కిచెబుతున్నారు.

గతంలో గంజాయి వినియోగం యువతలోనే ఎక్కువగా వుండేది. అంతర్జాతీయ వ్యాపారంగా పరిఢవిల్లుతోన్న డ్రగ్ మాఫియా దృష్టి స్కూలు పిల్లలపై పడటంతో, అదో పెద్ద మార్కెట్‌గా మారింది. ప్రభుత్వాలు కూడా మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తుండటంతో దాని వినియోగానికి అడ్డూ ఆపూ లేకుండా పోతోంది. దేశవ్యాప్తంగా 26 శాతం మంది ప్రజలు మత్తు పదార్థాలు లేనిదే, తమ దైనందిన కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నారని అంచనా. మత్తు పదార్థాలు చేస్తున్న సామాజిక విధ్వంసాన్ని నిరోధించడానికి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ రోజు మనం మౌనంగా వుంటే, ఆ మౌనం మన పిల్లల భవిష్యత్తును మింగేస్తుంది. ఎయిమ్స్ అధ్యయనం చెబుతోన్న మరో భయంకర నిజం ఏమిటంటే... 'మత్తుకు అలవాటు పడిన పిల్లల్లో తక్కువ శాతం మందికి మాత్రమే చికిత్స, కౌన్సెలింగ్ అందుతోంది. ఎక్కువ మంది సమస్య కనిపించినా...పరిష్కారం వైపు నడవడంలేదు. పాఠశాలల్లో, ఇంటి దగ్గర సరైన నియంత్రణ లేకపోవడం, పిల్లలు మత్తుకు బానిసలవుతున్నా.. కౌన్సెలింగ్ వ్యవస్థ లేకపోవడం, ఉన్నా సరిగా పనిచేయకపోవడం వంటివి ప్రభుత్వ వైఫల్యమే. పిల్లలను కోల్పోయిన సమాజానికి భవిష్యత్ వుండదు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, సమాజం మత్తు వదిలించేందుకు సన్నద్ధం కావాలి. చీకటిని నిందించడం మాత్రమే కాదు... ఆ చీకటిని రూపుమాపే జ్యోతిని వెలిగించడం కూడా మన పనే.

మహనీయుల మాట

ఏ రోజు మన ప్రమేయం లేకుండా సాగిపోతుందో ఆ రోజును మనం వృథా చేసినట్లే.
- చార్లీ చాప్లిన్

వివాదాల్లో న్యాయవ్యవస్థ, విమర్శలపై అసహనం

ప్రస్తుతం



తెలకపల్లి రవి

మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ స్వామినాథన్‌ను అభిశంసించాలని 'ఇండియా' వేదికకు చెందిన 107 మంది పార్లమెంటు సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. మదురై సమీపంలోని తిరుప్పరన్‌కుండ్రన్ కొండపై కార్తీకదీపం వెలిగించడానికి సంబంధించి ఆయన ఉత్తర్వులు సుప్రీంకోర్టులో తమిళనాడు ప్రభుత్వం సవాలు చేసిన తరుణంలోనే ఈ అభిశంసన నోటీసు ఇవ్వవలసి వచ్చింది. మదురై హైకోర్టు జడ్జిపై ఎంపీలు నోటీసు ఇవ్వడాన్ని ఎ.పి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా ఆక్షేపిస్తూ ప్రకటన చేశారు. మాజీ సిజెఐ గవాయ్...విష్ణుమూర్తిపై వ్యాఖ్యలు చేస్తే సమర్థించిన వారు ఇప్పుడు ఇలా నోటీసు ఇవ్వడం కుహనా లౌకికవాదమని ఆయన తీవ్ర భాషలో దాడి చేశారు. ఆ విషయంలో మాజీ సిజెఐ గవాయ్‌పైన సుప్రీంకోర్టు ఆవరణలోనే చెప్పు విసరడానికి ఒక న్యాయవాది తీవ్ర ప్రయత్నం చేస్తే ఆయన ఆవేదనను అర్థం చేసుకోవచ్చని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం గుర్తుండే వుంటుంది. మరోవైపున ప్రస్తుత సిజెఐ సూర్యకాంత్ ఒక పిటిషన్ విచారణ సందర్భంగా రోహింగ్యాలను ఉద్దేశించి వేసిన ప్రశ్నలు, చేసిన వ్యాఖ్యలు అమానవీయంగా వున్నాయని హైకోర్టు మాజీ సిజె లు, జడ్జిలు, సీనియర్ న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు బహిరంగ లేఖ రాశారు. ఇందుకు వ్యతిరేకంగా ఆయనను బలపరుస్తూ 200 మంది మాజీ న్యాయమూర్తులు మరో లేఖ విడుదల చేశారు. ఇక సిజెఐ సూర్యకాంత్ ఇలాంటి వాటిని తాను ఖాతరు చేయబోనని విచారణ సందర్భంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. కోర్టు లోపలేగాక వెలుపల నుంచి వచ్చే ఇలాంటి వాటిపై ఎలా స్పందించాలో తనకు తెలుసునని ఆయన హెచ్చరించారు. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థిగా నిలబడిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శనరెడ్డి ఇచ్చిన సాల్వాజుడుం తీర్పు మావోయిజానికి ప్రోద్బలం కలిగించిందని హోం మంత్రి అమిత్‌షా దాడి చేయడాన్ని విమర్శించిన వారికీ ఉద్దేశాలు ఆపాదిస్తూ ఇలాగే మరికొందరు ఎదురుదాడి చేశారు. జస్టిస్ సుదర్శనరెడ్డి రాజకీయాలలోకి వచ్చిన తర్వాత వారు సమర్థించడం ద్వంద్వనీతి కాదా అని సవాలు చేశారు. సుప్రీం జడ్జిగా ఆయన ఇచ్చిన తీర్పు న్యాయపరమైనది కాగా రాజ్యాంగ పదవికి పోటీ ఆయన ప్రాథమిక హక్కు. ఈ రెండిటినీ కలగాపులగం చేయడం అర్థరహితమే. అక్కడ అమిత్ షా చేసిందీ ఇప్పుడు పవన్ కల్యాణ్ చేసిందీ అదే. రాజ్యాంగ పరిధిలో ఎవరిపైనైనా విమర్శ చేయవచ్చు. ఇప్పుడు సిజెఐ సూర్యకాంత్‌పైన, జస్టిస్ స్వామినాథన్ పైన వచ్చిన విమర్శలు న్యాయపరిధిలో తప్ప రాజకీయం కాదు.

రెండు ధోరణులు

ఉన్నత న్యాయవ్యవస్థలో పెరిగిపోతున్న ఆందోళనకర పరిణామాలను ఎలా చూడాలన్నది నిజానికి పెద్ద సమస్య. మూడు వ్యవస్థలుగా న్యాయ, కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల మధ్య రాజ్యాంగం చేసిన విభజనకు లోబడి చూడవలసి వుంటుంది. న్యాయం లేదా చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంది గానీ వ్యవస్థ చట్టాలనుబట్టి నడవదని ఎప్పుడో కారల్ మార్క్స్ చేసిన వ్యాఖ్య ఇలాంటి సందర్భాల్లో గుర్తుకు వస్తుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో శ్రామికులు, ప్రజల సంపదలు, కార్పొరేట్ ఆధిపత్యాల వంటి అంశాలపై ఒక తరహా తీర్పులు రావడం చూస్తూనే వున్నాం. ఇక రాజకీయ పాలనా వ్యవహారాల్లో సనాతన ధర్మం, హిందూత్వ మత రాజకీయాలు ప్రబలిపోతున్న వేళ ఆ ప్రభావం పెరిగిపోతుందనడానికి చాలా తీర్పులు, ధోరణులు సంకేతాలవుతున్నాయి.

మాజీ సిజెఐ చంద్రచూడ్ గుజరాత్‌లో ఒక ప్రాచీన ఆలయానికి వెళ్లి ఆలయ ధర్మధ్వజంలో తనకు రాజ్యాంగ ధర్మం కనిపిస్తున్నదని వ్యాఖ్యానించినపుడూ ఇలాంటి చర్చే మొదలైంది. దేవుణ్ని తలచుకుని తాను అయోధ్య తీర్పు రాశానని ఆయన మరో సందర్భంలో సెలవిచ్చారు. తీర్పులు రాజ్యాంగాన్ని బట్టి ఇవ్వాలిగానీ దేవుణ్ని తలుచుకుని ఇవ్వడమేమిటనే ప్రశ్నలు వచ్చాయి. ఇంటి దగ్గర వినాయక చవితి పూజకు ప్రధాని మోడీని ఆహ్వానించి మరో వివాదం మూట కట్టుకున్నారు. ఇప్పుడు వివాదాస్పదంగా మారిన జస్టిస్ స్వామినాథన్ గతంలోనే ఒక విచారణ సందర్భంగా వేదాలను ప్రశంసిస్తూ కులాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేశారు. హర్యానాలో ఆరెస్సెస్ నిర్వహించిన ఒక ఈవెంట్‌కు హాజరైన జస్టిస్ స్వామినాథన్ ఈ రాజ్యాంగం 1935 బ్రిటిష్ ఇండియా చట్టం కాపీ తప్ప మరేమీ కాదని తీసిపారేశారు. దాన్ని రూపొందించిన నాటితో పోలిస్తే దేశంలో జనాభా పొందిక మారిపోయిందని ఇప్పుడు మనం భారతీయ సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు చేయాలని సూక్తులు చెప్పారు. ఒక కేసులో న్యాయవాదిని కించపరచేలా మాట్లాడారు. లాయర్‌గా వున్నప్పుడు ఒక శాస్త్రిగారిని రోడ్డు ప్రమాదం కేసు నుంచి కాపాడానని కూడా గొప్పలు చెప్పుకున్నారు. అదే మద్రాసు హైకోర్టులో పని చేసి, 'జై భీమ్' వంటి చిత్రానికి స్ఫూర్తినిచ్చిన జస్టిస్ కె.చంద్రు దీనిపై విమర్శిస్తూ 'జస్టిస్ స్వామినాథన్ ఆరెస్సెస్ ప్రచార కార్యదర్శిలా కనిపిస్తున్నార'ని వ్యాసమే రాశారు. తాజాగా ఇప్పుడు మదురై సమీపంలో కోర్టుకు వచ్చిన తిరుప్పరన్‌కుండ్రన్ కొండ కేసులో కూడా ఆయన వైఖరి దాన్ని ధృవీకరించింది.

> మాజీ సిజెఐ చంద్రచూడ్ గుజరాత్‌లో ఒక ప్రాచీన ఆలయానికి వెళ్లి ఆలయ ధర్మధ్వజంలో తనకు రాజ్యాంగ ధర్మం కనిపిస్తున్నదని వ్యాఖ్యానించినపుడూ ఇలాంటి చర్చే మొదలైంది. దేవుణ్ని తలచుకుని తాను అయోధ్య తీర్పు రాశానని ఆయన మరో సందర్భంలో సెలవిచ్చారు. తీర్పులు రాజ్యాంగాన్ని బట్టి ఇవ్వాలిగానీ దేవుణ్ని తలుచుకుని ఇవ్వడమేమిటనే ప్రశ్నలు వచ్చాయి. ఇంటి దగ్గర వినాయక చవితి పూజకు ప్రధాని మోడీని ఆహ్వానించి మరో వివాదం మూట కట్టుకున్నారు. ఇప్పుడు వివాదాస్పదంగా మారిన జస్టిస్ స్వామినాథన్ గతంలోనే ఒక విచారణ సందర్భంగా వేదాలను ప్రశంసిస్తూ కులాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేశారు.

దక్షిణాది కమల వ్యూహం

మదురై సమీపంలోని తిరుప్పరన్‌కుండ్రన్ కొండ మీద సుబ్రహ్మణ్యస్వామి (మురుగన్) గుడితో సహా కొన్ని ఆలయాలు, ఒక మసీదు వున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో చాలా చోట్ల వున్నట్టు ఈ కొండలపైన బౌద్ధ జైన మతాల కేంద్రాలు కూడా వున్నాయి. అందువల్లనే అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు, వివాదాలు రాకుండా పాలనా యంత్రాంగం ఇంతకాలం అనేక జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నది. తమిళనాడులో ద్రవిడ ఉద్యమం నేపథ్యంలో పరిస్థితి అదుపు తప్పలేదు. అయితే ఇటీవల బిజెపి దేశంలో పెరిగినకొద్దీ ఎక్కడికక్కడ ఏవో వివాదాస్పద అంశాలు రగిలించడం రివాజుగా మారిన పరిస్థితే ఇక్కడా తలెత్తింది. పవన్ కల్యాణ్ కూడా సందర్శనలకు ఫళని వెళ్లారు. కొండ మీద కార్తీక దీపం వెలిగిస్తామని హిందూత్వ సంస్థలు వివాదం పెంచుతున్నాయి. గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు తగు ఆదేశాలిస్తూ ప్రశాంతతను కాపాడాయి. అంతేగాక ఆ దీపం వెలిగించడానికి ఎన్నుకున్న స్తంభం ఆలయానికి సంబంధించిందా లేక బ్రిటిష్‌వారు పెట్టిన దీపస్తంభమా అనేది కూడా తేలలేదు. కానీ హైకోర్టు మదురై ధర్మాసనంలో వున్న జస్టిస్ స్వామినాథన్ తీర్పులో కొద్దిమంది వెళ్లాలని పరిమితితో కార్తీకదీపం వెలిగించుకోవచ్చని అనుమతించారు. కానీ వారు పెద్ద సంఖ్యలో వెళ్లడంతో వివాదం అవుతుందని అధికార యంత్రాంగం అనుమతించలేదు. తమ ఉత్తర్వు ఉల్లంఘించారని జస్టిస్ స్వామినాథన్ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేశారు. ఈ పరిస్థితిలో దాన్ని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. వేగంగా విచారణ చేసి తగు ఉత్తర్వులివ్వాలని కోరింది. అయితే సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అనుసరిస్తున్న నిబంధనల ప్రకారం మౌఖిక ప్రస్తావనకు అనుమతి ఇవ్వకపోవడంతో విచారణ మొదలవలేదు. ఈ లోగా అమిత్‌షా తో సహా బిజెపి సంఘ్‌పరివార్ నేతలు ఈ ఆలయం విషయంలో వివాదం పెంచే వ్యాఖ్యలు కొనసాగిస్తూనే వున్నారు. ఈ కుటిల ప్రయత్నాలను తమిళనాడులోని వామపక్షాలు సంయుక్త ప్రకటనలో ఖండించాయి. అయోధ్య మినహా మిగిలిన అన్ని ప్రార్థనా స్థలాల వివాదాలలోనూ 1947 ఆగస్టు 15 నాటి యథాతథ స్థితికి కట్టుబడాలని పార్లమెంటు చట్టం చేసిన తర్వాత కూడా కాశీ, మధుర వివాదాలను తిరగదోడటాన్ని అలహాబాద్ హైకోర్టు, సుప్రీంకోర్టు అనుమతించడంతో తలెత్తుతున్న పరిస్థితి ఇది. ప్రత్యేకించి బిజెపి ప్రధాన శక్తిగా లేని దక్షిణ భారత దేశంలో తిరుమల నుంచి శబరిమల వరకూ ప్రతి చోటా మత రాజకీయ వివాదాలను రగిలించడం జరుగుతున్నది.



> తమ ఉత్తర్వు ఉల్లంఘించారని జస్టిస్ స్వామినాథన్ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేశారు. ఈ పరిస్థితిలో దాన్ని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. వేగంగా విచారణ చేసి తగు ఉత్తర్వులివ్వాలని కోరింది. అయితే సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అనుసరిస్తున్న నిబంధనల ప్రకారం మౌఖిక ప్రస్తావనకు అనుమతి ఇవ్వకపోవడంతో విచారణ మొదలవలేదు. ఈ లోగా అమిత్‌షా తో సహా బిజెపి సంఘ్‌పరివార్ నేతలు ఈ ఆలయం విషయంలో వివాదం పెంచే వ్యాఖ్యలు కొనసాగిస్తూనే వున్నారు. ఈ కుటిల ప్రయత్నాలను తమిళనాడులోని వామపక్షాలు సంయుక్త ప్రకటనలో ఖండించాయి. అయోధ్య మినహా మిగిలిన అన్ని ప్రార్థనా స్థలాల వివాదాలలోనూ 1947 ఆగస్టు 15 నాటి యథాతథ స్థితికి కట్టుబడాలని పార్లమెంటు చట్టం చేసిన తర్వాత కూడా కాశీ, మధుర వివాదాలను తిరగదోడటాన్ని అలహాబాద్ హైకోర్టు, సుప్రీంకోర్టు అనుమతించడంతో తలెత్తుతున్న పరిస్థితి ఇది. ప్రత్యేకించి బిజెపి ప్రధాన శక్తిగా లేని దక్షిణ భారత దేశంలో తిరుమల నుంచి శబరిమల వరకూ ప్రతి చోటా మత రాజకీయ వివాదాలను రగిలించడం జరుగుతున్నది.

సంకేతాల సారం?

గత కొన్నేళ్లలోనూ సుప్రీం కోర్టులో దాదాపు రెండేళ్ళ పదవిలో వున్నది సిజెఐ జస్టిస్ రమణ, చంద్రచూడ్‌లు మాత్రమే. వారి వారి తీరూ తీర్పులూ మన ముందున్నాయి. ఆ తర్వాత వారు ఏడాది లోపు పదవీ కాలంతో వరుసగా మారిపోయిన అనంతరం ఇప్పుడు సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ 15 మాసాలు కొనసాగబోతున్నారు. ఈ పదవీ కాలంపై న్యాయ నిపుణులకు పలు అంచనాలున్నాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కులు వంటివి ప్రధానంగా తీసుకుంటారా లేక మరో వైఖరి అనుసరిస్తారా అని పరిశీలిస్తున్నారు. ఆయన మాత్రం పెండింగు కేసులు తగ్గించడమే తన ప్రాధాన్యత అని ప్రకటించారు. రాజ్యాంగంలో మూడు విభాగాలు పరస్పరం దోహదకారులుగా, సహాయకరంగా వుండాలని కలసి పని చేయాలని ఆయన తన విధానంగా హిందూస్థాన్ టైమ్స్ నాయకత్వ సదస్సులో చెప్పారు. రాజ్యాంగ రీత్యా అత్యంత కీలకమైన కేసులు ఆయన ముందున్నాయి. ఎన్నికల వ్యవస్థకు సంబంధించి, సర్ పైన సిజెఐ వ్యాఖ్యలు మిశ్రమ సంకేతాలు ఇస్తున్నా తుది తీర్పు ఎలా వుంటుందో చూడాలి. మొత్తంపైన సర్ కొనసాగవలసిందేనన్న సూచనే ఎక్కువగా కనిపిస్తున్నది. ఇప్పుడు రోహింగ్యాల విషయంలోనూ ప్రశ్నలు అడగడం ఒకటైతే అసందర్భ వ్యాఖ్యలు చేయడం విమర్శకు కారణమైంది. ప్రశ్నలు అడిగేందుకు మాకున్న హక్కుకు అడ్డు తగులుతారా అని ఆయన ఆగ్రహిస్తున్నారుగానీ వారు ఆయన వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయం వెలిబుచ్చారు తప్ప అడ్డు పడిందేమీ లేదు. బహిరంగ లేఖ రాశారే గానీ తప్పు పద్ధతులకు, మాటలకు పాల్పడిందేమీ లేదు. పౌర సమాజంలో ప్రజాస్వామ్యంలో ఎవరికైనా బహిరంగలేఖ రాయడం ఒక ఆనవాయితీ. దీన్ని సోషల్ మీడియా అవాకులతో పోల్చలేము. అయితే సిజెఐ సూర్యకాంత్ కర్ణాటకకు సంబంధించిన ఎంఎల్‌ఎ రేవణ్ణ అత్యాచారం కేసు విచారణలో రోహింగ్యాల ప్రస్తావన తేవడం నిజంగా ఆశ్చర్యమే. అక్రమ చొరబాటుదారులు అన్న అర్థం వచ్చే రీతిలో ఆయన మాటలుండటమే అభ్యంతరానికి కారణమైంది. కానీ ఆయన మరోలా స్పందించారు! 'ప్రజలు మరీ సున్నితంగా తయారై పోయారు. కోర్టు ఏదైనా అభిప్రాయం వ్యక్తం చేస్తే, ప్రశ్నలు వేస్తే వారు అడ్డుపడుతున్నారు' అని వ్యాఖ్యానించారు. గతంలో సిజెఐ లు సోషల్ మీడియాలో, మీడియాలో వచ్చే వాటిపై తాము పెద్దగా స్పందించబోమని వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు సరదాగా కూడా వాటిని ప్రస్తావించేవారు తప్ప ఇంతగా ఆగ్రహించడం జరగలేదు. మరి ప్రస్తుత సిజెఐ సూర్యకాంత్ తమ హయాంలో విమర్శలకు పెద్దగా అవకాశం వుండబోదని సూచిస్తున్నారా? వీటన్నిటి మధ్య న్యాయవ్యవస్థ గమనం ఎలా వుండబోతోంది?

★

అవినీతి రహిత సమాజం కోసం...

అవినీతి ఒక వైరస్ వంటిది. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఓ పెద్ద సమస్య. భారత దేశం అవినీతిలో 96వ స్థానంలో వుంది (ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సూచిక 2024 ప్రకారం). మన దేశంలో ఎన్నికల వ్యయం పెరగడం వల్ల అవినీతి కూడా పెరుగుతున్నది. అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు చాలా దారుణంగా దిగజారతాయి. అన్ని రంగాల్లోను దారిద్ర్యం, అస్థిరత చాలా పెరిగిపోతున్నాయి. అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికి దారితీస్తుంది. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, అంతర్జాల వ్యవస్థ, ఎన్జీవోలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాల్సి ఉంది. అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, స్టాక్ మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యతలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి. ప్రజలు వారి హక్కులను కాపాడుకోటానికి కోర్టులను మానవ హక్కుల కమిషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు. యాంటీ కరప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పక్షాలకు నిధులు అందించడంలో, పాలనా వ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ, సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించు కోవడం, అన్ని రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంత మేరకు తగ్గించవచ్చు. ఎన్నికల వ్యయం తగ్గితే చాలా వరకు అవినీతి తగ్గుతుంది. అటువంటి అవినీతి రహిత సమాజం కోసం చూద్దాం.

- యం.రాంప్రదీప్,
తిరువూరు.

ఇన్బాక్స్

ప్రజా ఉద్యమకారుడు పెంచలయ్య

చంద్ర రాజగోపాల్

సిపిఎం కార్యకర్త, ప్రజానాట్యమండలి నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ కొట్టా విట్టం పెంచలయ్యను గంజాయి మాఫియా మూకలు ఇటీవల కిరాతకంగా హత్యగావించారు. పెంచలయ్యను అభం శుభం తెలియని తన ఇద్దరు కుమారుల ఎదుట కత్తులు, కొడవళ్లతో నడిరోడ్డుపై ఘోరంగా నరికి చంపింది గంజాయి మత్తుకు బానిసలైన వారు, ఆ వ్యాపారానికి సహకరించినవారే!

పొట్టి శ్రీరాములు, పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డి పుట్టిన గడ్డ... ప్రశాంతతకు, ప్రజా ఉద్యమాలకు నెలవైన జిల్లా నెల్లూరు. ప్రశాంతంగా వుండే ఆ నగరం నేడు విచ్చలవిడి రౌడీ మూకలకు, గంజాయి మాఫియాకు అడ్డాగా మారింది.

దళితుడైన పెంచలయ్య వయసు 37 సంవత్సరాలు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటర్ వరకు చదువుకొని ఎలక్ట్రీషియన్ వృత్తి చేసుకుంటున్నాడు. ఆర్‌డిటి కాలనీలోకి రాకముందు నెల్లూరు సిటీ స్మశాన వాటిక పక్కనే ఉన్న బోడిగాడి తోటలో నివసించేవాడు. పెంచలయ్యను పొట్టన పెట్టుకున్న లేడీ డాన్ అరవ కామాక్షి కూడా ఈ ప్రాంతంలోనే నివాసం ఉండేది. కొంతకాలం క్రితం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇళ్ళు కట్టించి బోడిగాడి తోట లోని ప్రజలను ఈ ఆర్‌డిటి కాలనీకి తరలించింది. గంజాయి, తాగుడు, దొంగతనాలు తదితర వ్యసనాలకు బానిసలైన పేదలను...కమ్యూనిస్టు చైతన్యం కలిగిన సామాజిక కార్యకర్త పెంచలయ్య తన ఆటపాటలతో, మాటలతో చైతన్య పరుస్తూ వారిలో మార్పు తెచ్చే ప్రయత్నం చేసేవాడు. సామాజిక మేధావులను, ప్రభుత్వ అధికారులను, పోలీసులను ఈ కాలనీకి పిలిపించి ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు సభలు, సమావేశాలు నిర్వహించేవాడు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయిమయం చేసిందని వాట్సప్ గవర్నెన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గంజాయి వ్యాపారాన్ని నియంత్రిస్తానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్పలు చెప్పారు. సీక్రెట్ టీం ద్వారా నిఘా ఏర్పరిచామని, 34 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, 1400 కేసులు పెట్టామని, 1836 అవగాహనా సదస్సులు నిర్వహించినట్టు ఈగల్ టీం ఐజి రవికృష్ణ చెప్పారు. వాస్తవానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో 20 వేల ఎకరాల్లో గంజాయి యథేచ్ఛగా సాగు చేస్తున్నట్టు సమాచారం.

సిపిఎం ఆవిర్భావం తర్వాత జిల్లాలో వ్యవసాయ కూలీ పెంపు, భూమి లేని పేదలకు భూపంపకం, సామాజిక వివక్షత, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమాలతో పాటు... సంస్కరణ ఉద్యమాలలో సుమారు 25 మంది సిపిఎం నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. నేడు గంజాయి వ్యతిరేక పోరాటంలో కామ్రేడ్ పెంచలయ్య ప్రాణాలు అర్పించాడు. పేదలకు ఇళ్ల పట్టాల కోసం పోరాటంలో కామ్రేడ్ వి. మాలకొండా రెడ్డి, స్కిల్స్ గేమ్స్‌కు వ్యతిరేకంగా కామ్రేడ్ మన్సూర్, సారా వ్యతిరేక ఉద్యమంలో వెడిచర్ల నారాయణ, కూలీ పెంపు ఉద్యమంలో దామరమడుగు అంకులయ్య, యల్లాయపాలెం భూపోరాటంలో (పోలీసు కాల్పుల్లో) తిరుపాల్, బిజెపి దుర్మార్గాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ చలపతి, చెంచయ్యలు, భూస్వాముల దౌర్జన్యానికి కొల్లు యాదగిరి...ఇలా అనేకమంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను బలిదానం చేశారు.

> గంజాయి, తాగుడు, దొంగతనాలు తదితర వ్యసనాలకు బానిసలైన పేదలను...కమ్యూనిస్టు చైతన్యం కలిగిన సామాజిక కార్యకర్త పెంచలయ్య తన ఆటపాటలతో, మాటలతో చైతన్య పరుస్తూ వారిలో మార్పు తెచ్చే ప్రయత్నం చేసేవాడు.

గంజాయి, బ్రౌన్ షుగర్ ఇతర మాదక ద్రవ్యాలను ప్రభుత్వం అరికట్టాలంటే పోలీసులతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్య పరచాలి. ఈ మత్తుకు యువత లోనుకాకుండా ప్రజల్లో అనేక రకాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. సారా వ్యతిరేక ఉద్యమం నెల్లూరు నుంచి రాష్ట్రానికి పాకి సారా నిషేధం జరిగింది. ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపింది కమ్యూనిస్టు పార్టీనే. నెల్లూరు నగరంలో 1975వ సంవత్సరంలో ఎమర్జెన్సీ అమలవుతున్న రోజుల్లో ఓ ముఠా నాయకుడు స్కిల్ గేమ్స్ పేరున యువత పెడదోవ పట్టే క్రీడలను నిర్వహించినప్పుడు దానికి వ్యతిరేకంగా సిపిఎం పెద్ద ఉద్యమం నడిపింది. కాగా, ఈ పోరాటానికి నాయకత్వం వహించిన యువ నేత కామ్రేడ్ మన్సూర్ చేతిని స్కిల్ గేమ్ నిర్వాహకుడు నరికేశాడు. గంజాయి వ్యతిరేక పోరాటంలో పెంచలయ్య హత్య రాష్ట్ర వ్యాప్తంగా దావానలంలా మారి ఉద్యమ స్ఫూర్తి రగిలించడమేగాక, గంజాయి మూకల మీద కఠిన చర్యలు తీసుకునేంతవరకు వెళ్ళింది.

రాష్ట్ర ప్రభుత్వం కామ్రేడ్ పెంచలయ్య దారుణ హత్యపై కనీసం ఒక ప్రకటన కూడా చేయలేదు. దళితుడైన పెంచలయ్య కుటుంబానికి ఆర్థికంగా సహాయ పడతామని కానీ, వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తామని కానీ చెప్పకపోవడం అన్యాయం. ప్రభుత్వానికి, పోలీసులకు ఈ ముఠాల ఆగడాలు నిజంగా తెలియవా? ప్రభుత్వ యంత్రాంగం చేయలేని పనిని నెత్తికెత్తుకుని మాఫియా చేతిలో బలైన పెంచలయ్య స్ఫూర్తి ప్రదాతగా నిలబడ్డాడు. అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు సిపిఎం పార్టీ...సభ్యుల, సానుభూతిపరుల ద్వారా విరాళాలు సేకరించి ఆర్థిక తోడ్పాటుకు కార్యక్రమం తీసుకున్నది. నెల్లూరులో పెంచలయ్య ఆశయాలను ముందుకు తీసుకు పోయేందుకు పెద్ద ఎత్తున సంతాప సభ జరిపి అతని ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతినబూనింది. పెంచలయ్య భార్య దుర్గ కూడా అతని బాటలోనే పయనిస్తానని పేర్కొనడం స్ఫూర్తిదాయకం. ప్రజలందరూ సహకరించి నెల్లూరులోనూ, రాష్ట్రంలోనూ గంజాయి లేకుండా చేయడమే కామ్రేడ్ పెంచలయ్య మృతికి మనమిచ్చే ఘన నివాళి.

/ వ్యాసకర్త నెల్లూరు జిల్లా సిపిఎం మాజీ కార్యదర్శి /

వందేమాతరం

వందేమాతరం.. వందేమాతరం
వందేమాతర సుందర గీతం..
వందేమతంగా మార్చేస్తుంటే,
గుండె బాదుకుని బావురుమనడా,
బంకిం చంద్రుడు బ్రతికే ఉంటే !?
వందేమాతరం..
స్వాతంత్రోద్యమ గాన పతాకం
జాతి ఐక్యతకు ప్రాణ సమానం
సుజలాం.. సుఫలాం.. సుఖదాం..
వరదాం..
సమతా భారత శుభ ప్రభాతం!
వందేమాతరం...
బ్రిటిష్ పాలకుల విభజన సూత్రం
కొత్త ముసుగు.. తలకెత్తుకున్నారు
హిందూ ముస్లిం భాయి భాయీ!
చీల్చే కత్తి ఒకటేనోయీ!
వందేమాతరం..
బాల్యం నుంచే దారి తప్పించే
విష బీజాలు.. ఓనమాలలో!
వికసిత తరాల స్వరాలు మార్చే
వక్రీకరణ, జీవ చరిత్రకు!
వందేమాతరం..
సస్యశ్యామల.. మలయజ శీతల!
పులకిత యామిని.. ధృమదళ శోభిని!
సుమధుర భాషిణీ.. మన సుహాసినీ!
బ్రతికిద్దాం భావనీతిని..
వందేమాతరం.

- నల్లి ధర్మారావు,
సెల్: 76609 67313

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్
editpageps@gmail.com

రూ.15వేలు దాటితే పిఎఫ్ చెల్లింపు స్వచ్ఛందం !

న్యూఢిల్లీ : పిఎఫ్ తప్పనిసరిగా చెల్లించాల్సిన నెలవారీ వేతన పరిమితి రూ.15వేల కన్నా పైన పిఎఫ్ కంట్రిబ్యూషన్‌ను యజమానులు, ఉద్యోగులు చెల్లించడమనేది స్వచ్ఛందమని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. నవంబరు 21న కార్మిక కోడ్‌లు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మంత్రిత్వ శాఖ బుధవారం సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ఈ మేరకు తెలియచేసింది. 'ఆ పై మొత్తాలకు పిఎఫ్ కంట్రిబ్యూషన్ల చెల్లించాల్సిన చట్టపరమైన నిబంధనేదీ లేదు.' అని పేర్కొంది ఇరు పక్షాలు (యజమానులు, ఉద్యోగులు) అంగీకరిస్తే, వారు స్వచ్ఛందంగా ఆ చెల్లింపులు జరుపుకోవచ్చని ఆ పోస్టు పేర్కొంది. 2014 సెప్టెంబరు నుండి ఈ 15వేల పరిమితి నిబంధన అమల్లో వుంది.

ప్రజలకు ఏం ప్రయోజనం?

- 'ఉపాధి' పేరు మార్పుపై ప్రియాంకాగాంధీ
- కేంద్రం తీరుపై విమర్శలు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) పేరును 'పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజన'గా మార్చటంపై కాంగ్రెస్ పార్టీ నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నిర్ణయంపై ఆ పార్టీ ఎంపీ, అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడంవల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనం ఏమిటని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇలాంటి పేరు మార్పు చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరే ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏండ్లుగా అమలు చేస్తున్న ఈ పథకానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. పథకం పేరు మార్చితే.. దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేర్లను మార్చాల్సి వస్తుందని ప్రియాంకాగాంధీ అన్నారు. ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆమె చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

భారత్, చైనా సంబంధాల్లో సానుకూల పురోగతి

- బీజింగ్‌లో ఉభయ దేశాలు చర్చలు

బీజింగ్ : చైనా, భారత్ సంబంధాల్లో సానుకూల పురోగతి నెలకొందని ఉభయ పక్షాలు పేర్కొన్నాయి. ఇరు దేశాల విదేశాంగ శాఖల సీనియర్ అధికారులు బీజింగ్‌లో తాజాగా చర్చలు జరిపారు. ఆగస్టు మాసంలో ప్రధాని మోడీ, చైనా నేత జిన్‌పింగ్‌లు సమావేశమైన నేపథ్యంలో ఈ చర్చలు చోటు చేసుకున్నాయి. వారి సమావేశంలో కుదిరిన కీలకమైన ఉమ్మడి అవగాహనలను పూర్తి స్థాయిలో అమలుపరచడానికి ఇరు పక్షాలు నిబద్ధతను ప్రకటించాయి. తూర్పు ఆసియా విదేశాంగ శాఖ జాయింట్ కార్యదర్శి సుజిత్ ఘోష్, చైనా విదేశాంగ శాఖలో ఆసియా వ్యవహారాల విభాగ డైరెక్టర్ జనరల్ లియూ జిన్‌సంగ్‌లు గురువారం చర్చలు జరిపారని చైనా విదేశాంగ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈ చర్చలు నిర్మాణాత్మకమైనవి, ముందుచూపుతో కూడినవని భారత విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రాబోయే సంవత్సరంలో ఉభయ పక్షాల మధ్య జరగాల్సిన కార్యకలాపాలు, పరస్పర మార్పిడులపై కూడా చర్చించారని తెలిపింది. ఇరు దేశాల నేతల వ్యూహాత్మక మార్గనిర్దేశం ప్రాముఖ్యతను ఉభయ పక్షాలు ప్రముఖంగా పేర్కొన్నాయని ఆ ప్రకటన పేర్కొంది. ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరీకరించడంలో, తిరిగి నిర్మించడంలో పురోగతిని సానుకూలంగా సమీక్షించారని పేర్కొంది. ఎగుమతుల నియంత్రణకు సంబంధించిన అపరిష్కృత అంశాలను సత్వరమే పరిష్కరించాల్సిన అవసరాన్ని భారత వర్గం నొక్కి చెప్పిందని విదేశాంగ శాఖ పేర్కొంది. పరస్పర ప్రయోజ నాలు కలిగిన ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలను కూడా ఇరు పక్షాలు చర్చించాయి.

ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి అధికార దందా

- కోట్లు కప్పం కడుతున్న కంపెనీలు
- వంతెనలు కూలినా... రెండేళ్లుగా నత్తనడకన విచారణ
- 'రిపోర్టర్స్ కలెక్టివ్' సంచలన నివేదిక



బిజెపి పాలిత అస్సాం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ రాష్ట్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టులు దక్కించుకున్న కంపెనీల నుండి చందా రూపంలో దందా జరుగుతుంది. ప్రజల సొమ్ముతో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యంగా నిర్వహించాల్సిన ప్రభుత్వమే తమ పార్టీ చందా పేరుతో పెద్ద ఎత్తున వసూళ్లు చేసుకుంటున్నట్లు వెలుగులోకి వచ్చింది. చందా దందాలపై 'రిపోర్టర్స్ కలెక్టివ్' దర్యాప్తు నివేదిక ప్రకటించింది. 2022-24 మధ్య ఈ నాలుగు ఈశాన్య రాష్ట్రాల కాంట్రాక్టు కంపెనీల నుండి ఏకంగా రూ.77.63 కోట్లను బిజెపి వసూలు చేసుకున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ రాష్ట్రాల్లో బిజెపికి వచ్చిన విరాళాల్లో 54.89 శాతం ఇలా ప్రభుత్వ అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల నుండి వచ్చాయి. 2023-24 సంవత్సరంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 84.12 శాతం, అస్సాంలో 64.48 శాతం, త్రిపురలో 61.7 శాతం విరాళాలు ప్రభుత్వ కాంట్రాక్టులు చేస్తున్న కంపెనీల నుండి వసూలు చేసుకున్నారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇంత పెద్ద ఎత్తున కాంట్రాక్టర్ల నుండి అధికార పార్టీ విరాళాలు తీసుకుని ఆ పనుల నాణ్యత ప్రమాణాలను గాలికి వొదిలేశారు. బీహార్, అస్సాం రాష్ట్రాల్లో రెండు పెద్ద వంతెనలు నిర్మించిన ఎస్‌పిఎస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కథ ఇందుకు చక్కటి ఉదాహరణ. 2023 జూన్ 4న భాగల్పూర్ జిల్లాలోని సుల్తాన్‌గంజ్ వద్ద గంగానదిపై నిర్మించిన వంతెన హఠాత్తుగా కూలిపోయింది. నాణ్యతాలోపాల వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ వంతెనను నిర్మించిన ఎస్‌పిఎస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అస్సాంలోని రాజధాని గువాహటి పట్టణంలో బ్రహ్మపుత్ర నదిపై 8.4 కిలోమీటర్ల అతిపెద్ద వంతెనను నిర్మిస్తుంది. సుల్తాన్ గంజ్ వంతెన కూలిపోవడంతో అస్సాం ప్రభుత్వం గువాహటి వంతెన నాణ్యతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఆదేశించింది. రెండేళ్లు అయినా ఈ విచారణ పూర్తి కాలేదు. అందుకు కారణం బీహార్‌లో వంతెన కూలిన సంవత్సరంలోనే ఈ కంపెనీ బిజెపికి రూ.5 కోట్లు విరాళం ఇచ్చినట్లు రిపోర్టర్స్ కలెక్టివ్ దర్యాప్తులో వెలుగుచూసింది.

అస్సాంకు చెందిన ధనుకా గ్రూపు కంపెనీకి చెందిన అశోక్ కుమార్ ధనుక 2022లో అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ ద్వారా జార్ఖండ్‌లోని కాంగ్రెసు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసారనే ఆరోపణలతో పోలీసు కేసులో వున్నాడు. ఇప్పటి వరకు ఆ కేసు ఏమైందో బయటకు రాలేదు. కానీ 2023-24లో ఇదే కంపెనీ బిజెపికి 3.35 కోట్లు విరాళం ఇచ్చింది. అంతేకాదు అస్సాం ముఖ్యమంత్రి భార్య రినికి భూయాన్ శర్మకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ వశిష్ట రియల్టర్స్‌లో ధనుకా డైరెక్టర్‌గా వున్నాడు. అరుణాచల్ ప్రదేశ్‌లోని సియంగ్ జిల్లాలో నివసించే ప్రముఖ కాంట్రాక్టరు సామ్సన్ బోరాంగ్ 2023-24లో బిజెపికి రూ.4.3 కోట్లు విరాళం ఇచ్చాడు. ఆ తర్వాతి కాలంలో ఆ రాష్ట్రంలోని అనేక కాంట్రాక్టులు పొందాడు. మేఘలాయకు చెందిన స్టార్ సిమెంట్ కంపెనీ 2023-24లో బిజెపికి రూ.5 కోట్లు విరాళం ఇచ్చింది. 2019 నుండి ఈ స్టార్ సిమెంట్ కంపెనీ అస్సాం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో 18 పెద్ద పనుల కాంట్రాక్టు పొందింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బద్రీరాయ్ అండ్ కంపెనీ అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో అనేక కాంట్రాక్టులు నిర్వహిస్తుంది. చట్టబద్ధమైన ఆశ్రిత - పెట్టుబడిదారీ (నీకు ఇంత- నాకు ఇంత) విధానంలో భాగంగా 2017లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్లను ఈ చందా దందాలకు ఉపయోగించుకున్నట్లు ఈ నివేదిక బట్టబయలు చేసింది.

అమెరికా 'పాక్స్ సిలికా'లో భారత్‌కు దక్కని చోటు

- ఎఐ అభివృద్ధికి చేజారిన అవకాశం
- మోడీపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు

న్యూఢిల్లీ : కృత్రిమ మేథ(ఎఐ) అభివృద్ధికి అవసరమైన సిలికాన్ సప్లయ్ చైన్ కోసం అమెరికా విదేశాంగశాఖ 'ప్యాక్స్ సిలికా' ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. దీనిలో జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, నెదర్లాండ్స్, యూకే, ఇజ్రాయిల్, యూఏఈ, ఆస్ట్రేలియా దేశాలు భాగంగా ఉన్నాయి. అయితే, ఇందులో భారత్‌కు మాత్రం చోటు దక్కలేదు. తాజా పరిణామం భారత్‌లో రాజకీయంగా చర్చకు దారి తీసింది. ఈ విషయంపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీపై విమర్శలు చేసింది. హైటెక్ సరఫరా గొలుసులపై చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా దీన్ని ఏర్పాటు చేసినట్టు ఆ పార్టీ సీనియర్ నాయకులు జైరాం రమేశ్ అన్నారు. ఇటీవల మోడీ-ట్రంప్ సంబంధాల్లో వచ్చిన అపార్థాల నేపథ్యంలో భారత్‌కు ఇందులో చోటు దక్కదని తాము ముందే భావించామన్నారు. ఈ విషయం తమను ఆశ్చర్యపరచలేదని చెప్పారు. ఇందులో మనమూ భాగమై ఉంటే అది మనకు ఎంతో ప్రయోజనం కలిగేదని అభిప్రాయపడ్డారు. గొప్ప స్నేహితుడైన ట్రంప్‌తో గురువారం ఫోన్‌లో మాట్లాడినట్టు మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

అభివృద్ధిలో భాగంగా ఏర్పాట్లు

యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకారం సిలికాన్ సరఫరా కోసం బలవంతంగా ఇతర దేశాలపై ఆధారపడకుండా ఉండేందుకు ఈ 'ప్యాక్స్ సిలికా' ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చింది. ఏఐకి సంబంధించిన టూల్స్, సామర్థ్యాలను రక్షించడంతో పాటు, సాంకేతికతల అభివృద్ధిలో భాగంగా దీన్ని ఏర్పాటు చేసింది. వచ్చే ఏడాది భారత్‌లో ఇండాయా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 జరగనున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన ఏఐ-యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ దీన్ని ప్రకటించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిర్వహిస్తున్న తొలి ఏఐ సదస్సు ఇదే.

బాపూజిపై నిజంగా ప్రేమ ఉంటే ఉపాధికి నిధులు కేటాయించండి : బి వెంకట్

న్యూ ఢిల్లీ : బాపూజిపై నిజంగా ప్రేమ ఉంటే పేరు మార్పు కాదు ఉపాధికి 2.50 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ డిమాండ్ చేశారు.. శనివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూజ్య బాపూ గ్రామీన రోజ్ గార్ యోజనగా పేరు మార్చుతూ మోడీ ప్రకటించడం దారుణం అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే నిజమైన అభివృద్ధి అని ఆనాడు మహాత్ముడు కలలుకంటే నేడు మోడీ వాటిని ధ్వంసం చేస్తున్నారన్నారు. ఉపాధి హామీపై కక్ష కట్టారని, చట్టాన్ని బలహీన పరిచేందుకు కొత్త కొత్త జీవోలను తెస్తున్నారని కేంద్ర బడ్జెట్‌లో కేవలం 4 శాతం మాత్రమే కేటాయించారని తెలిపారు. మరోవైపు కేటాయించిన నిధులను కూడా కోత విధిస్తున్నారని వివరించారు. చట్టాన్ని అతిక్రమించి కాంట్రాక్టర్లకు అనుకూలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

న్యాయ ప్రక్రియను ధ్వంసం చేస్తున్నారు !

- మహ్మద్ అఖ్లక్ కేసులో జోక్యం చేసుకోండి
- రాష్ట్రపతి ముర్ముకు బృందాకరత్ లేఖ

అసలేం జరిగింది..

బిషాడా గ్రామ గౌతమ్ బుద్‌నగర్ ప్రాంత నివాసి అయిన మహ్మద్ అఖ్లక్‌ను 2015 సెప్టెంబరు 28న ఆయన నివాసం వెలుపలనే అల్లరి మూక దాడి చేసి చంపారు. ఈదాడిలో ఆయన కుమారుడు డానిష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఐసిపిలోని సెక్షన్లు 147, 148, 149, 307, 323, 302, 504, 506, 427, 458 కింద కేసు దాఖలైంది. దారుణంగా జరిగిన ఈ హత్య పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఇందుకు బాధ్యులైన వారికి కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హత్యజరిగిన రోజు నుండి నేటి వరకు ఆ కుటుంబంతో ఏ ప్రభుత్వ అధికారీ మాట్లాడలేదు.. అయినా తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసంతో వారున్నారు. ఈనాటికీ కుమారుడు డానిష్ పూర్తిగా కోలుకోలేదు, తనకు తగిలిన గాయాల ప్రభావాన్ని, ఇబ్బందులను అనుభవిస్తూనే వున్నాడు...

న్యూఢిల్లీ : పదేళ్ళ క్రితం అల్లరి మూక దాడిలో మరణించిన మహ్మద్ అఖ్లక్ కేసులో జోక్యం చేసుకోవాలని కోరుతూ సిపిఎం నేత, మాజీ ఎంపి బృందాకరత్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. 2015 సెప్టెంబరులో జరిగిన ఈ సంఘటనలో యుపి గవర్నర్ పాత్రపై దృష్టి సారించాలని ఆమె కోరారు. ఈ కేసులో ప్రధాన సాక్షి అప్పటికే సాక్ష్యమిచ్చిననప్పటికీ మొత్తం కేసును ఉపసంహరించేందుకు, న్యాయ ప్రక్రియను ధ్వంసం చేసేందుకు యుపి ప్రభుత్వం అన్యాయంగా, అక్రమ ప్రయత్నాలతో ముందుకు సాగడానికి గవర్నర్ రాతపూర్వకంగా అనుమతినిచ్చారని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. గవర్నర్ అనుమతితో యుపి ప్రభుత్వం గ్రేటర్ నొయిడాలోని జిల్లా కోర్టులో కేసును ఉపసంహరించేందుకు అఫిడవిట్ దాఖలు చేసింది. గవర్నర్‌ను మీరు నియమించినందున, ఆయన మీకు జవాబుదారీ అయినందున న్యాయ ప్రయోజనాల దృష్ట్యా ఈ కేసులోని వాస్తవాలు మీకు తెలియచేయాలని, దీంట్లో మీరు అత్యవసరంగా జోక్యం చేసుకోవాలని కోరుతూ ఈ లేఖ రాసినట్లు బృందాకరత్ ఆ లేఖలో తెలిపారు. గతంలో న్యాయ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని అనేక అంశాలపై రాష్ట్రపతి జోక్యం చేసుకున్న అంశాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. చార్జిషీట్ దాఖలైంది, కేసు ప్రారంభమైంది. 2022లో, ప్రత్యక్ష సాక్షి బాధితురాలి కుమార్తె సాక్ష్యమిచ్చింది, పేర్లు వెల్లడించింది. నిందితులందరినీ గుర్తించింది. మరో మాటలో చెప్పాలంటే, నిందితులపై సాక్ష్యాధారాలను అందచేశారు. కోర్టులో నమోదు కూడా చేశారు. కేసు నడుస్తోంది, మరో ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు తమ స్టేట్‌మెంట్‌లను ఇవ్వాల్సి వుంది. అటువంటి సమయంలో, కేసును ఉపసంహరించాలని యుపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకుగానూ అసలేమాత్రమూ సమర్ధనీయం కాని కారణాలను సాకుగా చూపింది. నిందితులు తుపాకులు కాదని, లాఠీలు ఉపయోగించారని, పైగా బాధితుడితో వారికెలాంటి వ్యక్తిగత శతృత్వం లేదని పేర్కొంది. ఈ కేసును ఇలా కొనసాగించడం వల్ల మత కల్లోలానికి దారి తీస్తుందని పేర్కొంది. ఈ సమయంలో కేసు దర్యాప్తులో జాప్యం జరిగింది. సాక్షులను హాజరు కావాలని వారికి నోటీసులు కూడా ఇవ్వలేదు, కానీ ఈనాడు కేసు ఉపసంహరణకు జాప్యం జరిగిందనే కారణాన్ని చెబుతున్నారు. ఇది, న్యాయం కోసం కాకుండా మొత్తంగా న్యాయ ప్రక్రియను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతోనే చేశారని ఆమె పేర్కొన్నారు. సిఆర్‌పిసి 321ని దారుణంగా దుర్వినియోగం చేయడమే ఇదని అన్నారు. అయితే, ఇక్కడ పాయింట్ ఏమిటంటే, హత్య, హత్యా యత్నం, మూక దాడి కేసును ఉపసంహరించుకునేందుకు రాజకీయ దురుద్దేశ్యంతో ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకుంటుంటే వీటికి వ్యతిరేకంగా గవర్నర్, ప్రభుత్వానికి సూచించలేరా అని ఆమె ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన, చట్టబద్ధ పాలనను కాపాడాల్సిన బాధ్యత గవర్నర్‌ది కాదా? ఇటువంటి కేసు ఉపసంహరించుకుంటే ఇక న్యాయ ప్రక్రియకు ఏమి మిగులుతుంది? అటువంటపుడు తుపాకులను కాదు, లాఠీలు ఉపయోగించారని, వ్యక్తిగత శతృత్వం లేదని, సామరస్యత పాటించాలనే కారణాలను ఇటువంటి మూక దాడుల కేసులన్నింటినీ ఉపసంహరించుకోవడానికి వర్తింపచేయరా? అని బృందాకరత్ ప్రశ్నించారు. ఇటువంటి ఆందోళన కలిగించే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో రాష్ట్రపతి జోక్యం చేసుకుని, ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవాల్సిందిగా గవర్నర్‌ను ఆదేశించాలని ఆమె ఆ లేఖలో కోరారు.

గవర్నర్ ఆమోదించిన ప్రభుత్వ అఫిడవిట్‌పై న్యాయస్థానంలో శుక్రవారం జరగాల్సిన చర్చ ప్రాసిక్యూషన్ అభ్యర్ధన మేరకు వాయిదా పడినందున అత్యవసరంగా ఈ అంశంపై దృష్టి సారించాలని ఆమె ఆ లేఖలో కోరారు.

మెస్సీ పర్యటనలో గందరగోళం, ఉద్రిక్తత

- సాల్ట్ లేక్ స్టేడియంలో విధ్వంసం
- సీసాలు, కుర్చీలు విసిరేసిన అభిమానులు
- క్షమాపణ చెప్పిన మమత
- అదుపులోకి నిర్వాహకులు

కోల్‌కతా : ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియొనెల్ మెస్సీ భారత్ పర్యటనలో భాగంగా శనివారం కోల్‌కతాలో పాల్గొన్న కార్యక్రమం అస్తవ్యస్థంగా మారి తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఈ సందర్భంగా సాల్ట్ లేక్ స్టేడియంలో ఆయన వున్న 20నిముషాలు కూడా ఎవరికీ సరిగా కనిపించకపోవడంతో వేలాదిమంది అభిమానులు ఆగ్రహోదగ్రులయ్యారు. స్టేడియంలోకి సీసాలు, కుర్చీలు విసిరేశారు. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ అభిమాన క్రీడాకారుడిని కాసేపైనా చూడాలనే కోరికతో ఎక్కువ డబ్బులు పెట్టి మరీ టిక్కెట్లు కొనుక్కుని వచ్చినా ఫలితం లేకపోవడంతో వారిలో కోపం పెల్లుబికింది. ఉదయం 11.30గంటల సమయంలో స్టేడియంలోకి మెస్సీ కాన్వాయ్ ప్రవేశించింది. మెస్సి వెంట మరో ఇద్దరు ఫుట్‌బాలర్లు లూయిస్ సారెజ్, రొడ్రిగొ డీ పాల్ కూడా వున్నారు. కేవలం కోల్‌కతా నుండే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల నుండి ఇక్కడకు వేలాదిమంది వచ్చారు. దీంతో స్టేడియం అశేష జనసందోహంతో కిక్కిరిసిపోయింది.

మెస్సీ చుట్టూ గుమిగూడిన ప్రముఖులు

కానీ మెస్సీ స్టేడియంలోకి అడుగు పెట్టగానే దాదాపు 70, 80మంది ఆయన చుట్టూ మూగిపోయారు. వీరిలో ఈవెంట్ నిర్వాహకులు కూడా వున్నారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్, ఫుట్‌బాల్ క్లబ్‌ల ప్రతినిధులు కూడా గుమిగూడిపోయారు. తమ అభిమాన క్రీడాకారుడితో ఫోటోలు, సెల్ఫీలు దిగడంలో, ఆటోగ్రాఫ్‌లు తీసుకోవడంలో వారు బిజీ అయిపోయారు. ఫలితంగా స్టేడియం గ్యాలరీల్లో వున్న వారెవరూ మెస్సీని చూడలేకపోయారు. ఒకదశలో వారు 'వి వాంట్ మెస్సీ' అని గట్టిగా నినాదాలు కూడా చేశారు. ఈ పరిస్థితుల్లో గందరగోళం నెలకొంటుందనే భయంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, బాలివుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ ఇంకా స్టేడియం వద్దకు రాకుండానే 11.52గంటల సమయంలో మెస్సీని స్టేడియం నుండి బయటకు తీసుకువచ్చేశారు.

కట్టలు తెంచుకున్న ఆగ్రహం

వెంటనే నిముషాల వ్యవధిలో అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గ్యాలరీలోని కుర్చీలు లాగి స్టేడియంలోకి విసిరిపడేశారు. మంచినీళ్ళ సీసాలు విసిరేశారు. ఫెన్సింగ్ గేటును విరిచేశారు. లోపలకు పెద్ద పెట్టున తోసుకువచ్చేశారు. వందలాదిమం ది స్టేడియంను తమ అధీనంలోకి తీసుకున్నారు. అక్కడ వున్న తాత్కాలిక నిర్మాణాలను ధ్వంసం చేశారు. కొన్నింటికీ నిప్పు కూడా పెట్టారు. పోలీసులు వారిని అదుపు చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో కొద్దిసేపు స్టేడియంలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. స్టేడియం వెలుపల కూడా వేలాదిమంది అభిమానులు గుమిగూడి నిర్వాహకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సరైన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు.

మమత క్షమాపణ

కాగా ఈ సంఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ క్షమాపణ చెప్పారు. తక్షణమే విచారణకు ఆదేశించారు. సాల్ట్ లేక్ స్టేడియం వద్ద జరిగిన నిర్వహణా లోపాలు తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. జరిగిన ఈ దురదృష్టకరమైన సంఘటనకు క్రీడా అభిమానులకు, ప్రజలకు క్షమాపణలు తెలిపారు.

తాను కూడా స్టేడియంకు బయలుదేరానని ఈలోగానే ఈ సంఘటన చోటు చేసుకుందని ఆమె ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మెస్సికి కూడా ఆమె క్షమాపణలు తెలియచేశారు.

విచారణా కమిటీ ఏర్పాటు

జస్టిస్(రిటైర్డ్) అసిం కుమార్ రే నేతృత్వంలో విచారణా కమిటీని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హోం వ్యవహారాల చీఫ్ సెక్రటరీ, అదనపు చీఫ్ సెక్రటరీలు సభ్యులుగా వుంటారని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

నిర్వాహకులు అదుపులోకి

ఈ కార్యక్రమ ప్రధాన నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు బెంగాల్ డిజిపి రాజీవ్ కుమార్ తెలిపారు. అలాగే టిక్కెట్లు కొనుక్కుని తమ అభిమాన క్రీడాకారుడిని చూడలేక నష్టపోయిన అభిమానులకు తగిన నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. అయితే ఎక్కడా ఎవరికీ గాయాలు కాలేదన్నారు.

కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో యుడిఎఫ్ ఆధిక్యం ...

తిరువనంతపురం : కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) ఆధిక్యం సాధించింది. 941 గ్రామ పంచాయితీలు, 152 పంచాయతీ సమితులు, 14 జిల్లా పరిషత్‌లు, 87 మున్సిపాలిటీలు, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లతో కూడిన మూడంచెల పంచాయితీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, మెజారిటీ స్థానిక సంస్థల్లో యుడిఎఫ్ గెలుపొందింది. జిల్లా పరిషత్‌లలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లు ఏడేసి గెలుచుకున్నాయి. కన్నూర్, త్రిస్సూర్, కోచి కార్పొరేషన్లను యుడిఎఫ్ గెలుచుకోగా, కొజికోడ్‌లో అతిపెద్ద బ్లాక్‌గా ఎల్‌డిఎఫ్ నిలిచింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 సీట్లలో 50 సీట్లతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ అతిపెద్ద బ్లాక్‌గా నిలిచింది. కొల్లాంలో యుడిఎఫ్ అతిపెద్ద బ్లాక్‌గా మారింది. 2020 ఎన్నికల్లో కన్నూర్ మినహా ఎల్‌డిఎఫ్ ఐదు కార్పొరేషన్లను కైవసం చేసుకుంది.

2020ఎన్నికల్లో గెలుపొందిన పాలక్కాడ్, పండాళం మున్సిపాలిటీలను ఈసారి బిజెపి చేజార్చుకుంది. 14 జిల్లా పరిషత్‌లలో కేవలం ఒకే ఒక జెడ్‌పిటిసి స్థానాన్ని బిజెపి గెలుచుకోగలిగింది. యుడిఎఫ్ 181 జిల్లా పరిషత్ డివిజన్లను గెలుపొందగా, ఎల్‌డిఎఫ్ 130 డివిజన్లను గెలుచుకుంది. మున్సిపాలిటీల్లో యుడిఎఫ్ 54 స్థానాల్లో విజయం సాధించగా, ఎల్‌డిఎఫ్ 28, ఎన్‌డిఎ రెండు స్థానాల్లో గెలిచాయి. 941 గ్రామ పంచాయితీలకు గానూ యుడిఎఫ్ 505 స్థానాలు గెలుచుకోగా, ఎల్‌డిఎఫ్ 340 సీట్లలో విజయం సాధించింది. 152 పంచాయతీ సమితుల్లో యుడిఎఫ్ 79, ఎల్‌డిఎఫ్ 63 స్థానాలు గెలుచుకున్నాయి.

ఎన్నికల ప్రచారాన్ని మతోన్మాదం ప్రభావితం చేసింది : సిఎం విజయన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశించిన ఫలితాలను ఎల్‌డిఎఫ్ సాధించలేకపోయిందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయం లభిస్తుందని భావించినప్పటికీ ఆ రీతిలో పురోగతి సాధించలేకపోయామన్నారు. ఇందుకు గల కారణాలను సవివరంగా విశ్లేషిస్తామన్నారు. అవసరమైన దిద్దుబాటు చర్యలు తప్పక తీసుకుంటామన్నారు. ఆ రీతిగా ఎల్‌డిఎఫ్ ముందుకు సాగుతుందని చెప్పారు.

రాజధాని నగరంలో ఎన్‌డిఎ పైచేయి సాధించడం, ఎన్నికల ప్రచారాన్ని మతోన్మాదం ప్రభావితం చేసిందన్న వాస్తవం లౌకికవాదాన్ని విశ్వసించే వారికి తీవ్ర ఆందోళన కలిగించే విషయమని విజయన్ వ్యాఖ్యానించారు. విషపూరితమైన ప్రచారానికి, మతోన్మాద శక్తుల నీచపుటెత్తుగడలకు ప్రజలు ఎరగా మారకుండా నివారించేందుకు మరింత అప్రమత్తత అవసరమన్న హెచ్చరికను ఈ ఫలితాలు పంపుతున్నాయని అన్నారు. అన్ని రూపాల్లోని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగించాల్సిన అవసరాన్ని కూడా ఈ ఫలితాలు నొక్కి చెబుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో, ఈ అంశాలన్నింటిని కూలంకషంగా పరిశీలించి, చర్చించి, నిర్ణయాలు తీసుకుని యావత్ ప్రజానీకం మద్దతును పొందే దిశగా ఎల్‌డిఎఫ్ ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తరించి, పునాదిని మరింత బలోపేతం చేసుకునే దిశగా, ప్రజా మద్దతును పెంచుకునే దిశగా కృషి చేయడానికి ఎల్‌డిఎఫ్ కట్టుబడి వుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఇసి స్వతంత్రత ప్రశ్నార్థకం

(మొదటిపేజి తరువాయి)

తెలిపారు. ఇది కార్యనిర్వాహక వర్గంతో ఇసిఐ కుమ్మక్కైందనడానికి నిదర్శనమని, తద్వారా అల్పసంఖ్యాక వర్గాల ఓటర్లను లక్ష్యంగా చేసుకుని పెద్ద సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

నకిలీ ఓటర్లను గుర్తించే సామర్థ్యం తమకు లేదని ఇసిఐ స్వయంగా అంగీకరించినప్పటికీ అన్ని రాష్ట్రాల్లో 'సర్' ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి ఉరుకులు పరుగులు తీయడంపై అభ్యంతరం చెప్పారు. డోర్-టు-డోర్ పరిశీలన వంటి ప్రక్రియలతో మానసిక ఒత్తిడికి గురై డజన్ల కొద్దీ బూత్ స్థాయి అధికారులు ఆత్మహత్య చేసుకున్నా ఇసిఐ ఎందుకు తొందరపడుతోందని ప్రశ్నించారు. యంత్రం చదవగలిగే ఓటర్ల జాబితాలను రాజకీయ పార్టీలకు, ప్రజలకు ఇస్తే వారే నకిలీ ఓటర్లను గుర్తించడానికి కొత్త మార్గాలను కనుగొనగలరని సూచించారు. అయితే, ఈ సౌకర్యాన్ని కల్పించడానికి ఇసిఐ నిరాధారమైన కారణాలు చెప్పడం, బహిరంగ పర్యవేక్షణ నుంచి ఏదో దాచడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఆర్టికల్ 143 (1) కింద సలహా కోరండి అంటూ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక చట్టాన్ని పున్ణపరిశీలించడం అత్యవసరమని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాల ప్రామాణికతను ధ్రువీకరించడానికి ఇసిఐకి సామర్థ్యం లేకపోతే, అది మొత్తం ఎన్నికల ప్రక్రియ సమగ్రతనే దెబ్బతీస్తుందని హెచ్చరించారు.

1.ఆర్టికల్ 143 (1) కింద సుప్రీంకోర్టు సలహా కోరాలని,

2.నకిలీ ఓటర్లను గుర్తించే సామర్థ్యం వచ్చేవరకూ 'సర్' ప్రక్రియను దేశవ్యాప్తంగా నిలిపివేయాలని,

3.యంత్రం చదవగలిగే ఫార్మాట్‌లో ఓటర్ల జాబితాలను ప్రజల కోసం అందుబాటులో ఉంచాలని,

4.నకిలీ ఓటర్ల తొలగింపు సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేసి, ఇంటింటికీ ధ్రువీకరణతో కలిపి నకిలీ ఓటర్లను తొలగించాలని ఇసిఐని ఆదేశించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

అణు ఇంధన రంగంలో ప్రైవేటు జోక్యం వద్దు

(మొదటిపేజి తరువాయి)

గోప్యత దీనివల్ల దెబ్బతింటుంది, ఆర్థిక భద్రత గందరగోళంలో పడుతుంది. విదేశీ పెట్టుబడిదారుల వాణిజ్య ప్రాధాన్యతలు ప్రజల సంక్షేమ లక్ష్యాలను అణగదొక్కుతాయి. దీనివల్ల ఆర్థిక సుస్థిరతకు, సామాజిక భద్రతకు విఘాతం కలుగుతుంది. ఈ చర్య బీమా రంగాన్ని దోపిడీదారులు మొత్తంగా స్వాధీనం చేసుకోవడానికి ద్వారాలు తెరుస్తుంది. ఫలితంగా కీలకమైన జాతీయ వనరులపై నియంత్రణ కోల్పోతామని సిపిఎం విమర్శించింది. దేశ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఈ సవరణలను వ్యతిరేకించాలని సమాజంలోని అన్ని ప్రజాస్వామ్య శక్తులకు సిపిఎం పిలుపునిచ్చింది.



నండూరి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జస్టిస్ గోపాలగౌడ తదితరులు

రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో లేబర్‌కోడ్స్‌పై పోరాటం

(మొదటిపేజి తరువాయి)

చెందుతుందని, కార్పొరేట్ల వల్ల కాదని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్పొరేట్ల కోసమే పనిచేస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గానికి పోరాటమే తప్ప మరో మార్గమే లేదన్నారు. తొలుత సభ ప్రారంభానికి ముందు అతిథులను ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ వేదికపై ఆహ్వానించారు. అనంతరం సిఐటియు నాయకులు నండూరి ప్రసాదరావు చిత్రపటానికి జస్టిస్ గోపాలగౌడ, ఎవి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సభానంతరం జస్టిస్ గోపాలగౌడకు మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు శాలువాకప్పి సన్మానించారు. సిఐటియు, ఎంబివికె ఆధ్వర్యంలో ఎవి నాగేశ్వరరావు, పి.మురళీకృష్ణ సంయుక్తంగా గోపాలగౌడకు మెమొంటో అందజేశారు.

సైబర్ నేరగాళ్ల నుండి రూ.7 లక్షలు రికవరీ

- నలుగురు అరెస్టు: ఎఎస్‌పి వి.భీమారావు

ప్రజాశక్తి - ఆకివీడు

సైబర్ నేరగాళ్ల ముఠా నుంచి రూ.ఏడులక్షలు ఆకివీడు పోలీసులు రికవరీ చేశారు. ఇటీవల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని రూ.93.50 లక్షలు పోగొట్టుకున్నారని, దానిలో మొదటి నేరస్తుడి నుంచి రూ.7.34 లక్షలు రికవరీ చేశామని ఎఎస్‌పి వి.భీమారావు తెలిపారు. దీనికి సంబంధించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశామని ఆయన చెప్పారు. శనివారం స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రెండు నెలల క్రితం తాను సొమ్ము కోల్పోయినట్లు బాధితురాలు ఫిర్యాదు చేశారని, అప్పటికే డబ్బులు పోగొట్టుకుని రెండు నెలలు దాటిపోయిందని తెలిపారు. అయినా ప్రయత్నం చేశామని అన్నారు.

వెంటనే ఫిర్యాదు చేసి ఉంటే దోషులను పట్టుకోవడం తేలికయ్యేదన్నారు. విశాఖపట్నంకు చెందిన సబ్బి జగదీశ్ రెడ్డి (31), మహారాష్ట్రకు చెందిన ఆరిఫ్ మహమ్మద్ (39), హైదరాబాద్‌కు చెందిన పూసనూరి రాధారాణి (40), మహారాష్ట్రకు చెందిన షాహిద్ లతీఫ్ షేక్ (21)లను ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో సిఐ జగదీశ్వర్‌రావు, ఎస్ఐలు హెచ్.నాగరాజు, ఎం.నాగరాజు, ఎమ్‌డి.నజిరుల్లా, ఎం.శ్రీనివాసరావు, వంశీ, రెహమాన్, వీర్రాజు, సిబ్బంది పాల్గొన్నారని, వారికి రివార్డు అందజేశారు.

హైదరాబాద్‌లో మెస్సీ టూర్ సక్సెస్

ఉప్పల్‌లో ఉత్సాహభరితంగా ఎగ్జిబిషన్ మ్యాచ్
గోట్ టూర్‌లో రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ జోష్
మెస్సీకి అభిమానుల ఘనస్వాగతం

హైదరాబాద్: ప్రపంచ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్, అర్జెంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ రాకతో హైదరాబాద్ ఊగిపోయింది. ఇన్నేండ్లు టెలివిజన్ తెరపై అభిమాన ఆటగాడి ఫుట్‌బాల్ నైపుణ్యం చూసి మురిసిన హైదరాబాదీలు శనివారం ఉప్పల్ స్టేడియంలో సాకర్ స్టార్ గోల్ మేనియాలో పడిపోయారు. మెస్సి రాకతో ఉప్పల్ స్టేడియం భావోద్వేగంతో ఉప్పొంగి పోయింది. అర్జెంటీనా యోధుడికి అపూర్వ స్వాగతం పలికింది. క్రికెటర్ల సిక్సర్లు, ఫోర్లతో హోరెత్తే ఉప్పల్ స్టేడియం శనివారం అందుకు భిన్నంగా గోల్స్, పాస్‌లు, డ్రిబ్లింగ్ స్కిల్స్‌తో ఆద్యంతం కన్నులపండుగగా సాగింది. కోల్‌కతా సాల్ట్ లేక్ స్టేడియం ఘటనతో అప్రమత్తమైన హైదరాబాద్ పోలీసులు, నిర్వాహకులు ఉప్పల్ స్టేడియం ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. గోట్ టూర్ హైదరాబాద్‌లో లియోనల్ మెస్సీతో పాటు ఇంటర్ మియామి సహచర ఆటగాళ్లు లూయిస్ స్వారేజ్, డిపాల్‌లు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ఫుట్‌బాల్ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెస్సికి బ్రహ్మరథం

కోల్‌కతా నుంచి మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న లియోనల్ మెస్సీకి ఇక్కడ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, ఈవెంట్ నిర్వాహకులు మెస్సికి వెల్‌కమ్ చెప్పారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి మెస్సి సహా లూయిస్ స్వారేజ్, డిపాల్‌లు ఫలక్‌నుమాలోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. మెస్సి రాకతో ఎయిర్‌పోర్ట్ నుంచి తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు సాకర్ స్టార్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. సాయంత్రం విశ్రాంతి తీసుకున్న మెస్సి.. రాత్రి 8.04 గంటలకు ఉప్పల్ స్టేడియంలో అడుగుపెట్టాడు.

మెస్సిపై రేవంత్ గెలుపు

ఉప్పల్ స్టేడియంలో జరిగిన గోట్ కప్ పోటీలో లియోనల్ మెస్సి జట్టుపై సీఎం రేవంత్‌రెడ్డి జట్టు ఘన విజయం సాధించింది. మెస్సీ రాకముందే సింగరేణి ఆర్‌ఆర్, అపర్ణ ఆల్‌స్టార్స్ జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆరంభమైంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్‌ఆర్ జట్టు 3-1తో విజయం సాధించింది. ఆ తర్వాత మైదానంలోకి వచ్చిన మెస్సి... ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, సీఎం రేవంత్‌తో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఎగ్జిబిషన్ మ్యాచ్ అనంతరం ఏర్పాటు చేసిన పెనాల్టీ షాటౌట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అలరించాడు. గోల్‌కీపర్ ఎడమ వైపునకు కిక్ చేయాలని సూచించినా... రేవంత్‌రెడ్డి కుడి కాలు కిక్‌తో కుడి వైపు కార్నర్‌కు బంతిని పంపించి గోల్ కొట్టాడు. రేవంత్ టెక్నిక్‌తో మెస్సితో పాటు స్వారేజ్, డిపాల్‌ను ఆకట్టుకున్నారు.

ఫుట్‌బాల్‌లో ప్రతిభావంతులైన యువ క్రీడాకారులతో ఉప్పల్ స్టేడియంలో నాలుగు కోచింగ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశారు. మెస్సి, రేవంత్‌రెడ్డి స్టేడియంలో పరేడ్ చేస్తూ.. మధ్యలో చిన్నారులతో కోచింగ్ క్లినిక్‌ల్లో సాకర్ స్కిల్స్ ప్రదర్శించారు. చిన్నారులతో కలిసి పాస్‌లు, డ్రిబ్లింగ్‌తో సందడి చేశారు. ఆఖర్లో మెస్సి, రేవంత్, స్వారేజ్, డిపాల్‌లు సైతం ట్రయాంగిల్ పొజిషన్‌లో పాస్‌లు ఆడుతూ అభిమానులను అలరించారు.

ఉప్పల్ స్టేడియంలో గోట్ టూర్ ముగింపు సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మైదానంలోకి వచ్చారు. మెస్సి, రేవంత్‌తో కలిసి వేదికను పంచుకున్న రాహుల్ గాంధీ.. సాకర్ స్టార్‌తో సరదాగా సంభాషిస్తూ కనిపించారు. అనంతరం సింగరేణి ఆర్‌ఆర్ జట్టుకు గోట్‌కప్‌ను మెస్సి ప్రదానం చేయగా, రన్నరప్ ట్రోఫీకి అపర్ణ ఆల్‌స్టార్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బహూకరించారు.

తెలంగాణ రైజింగ్‌లో భాగం కండి-సీఎం

గోట్ టూర్ ముగింపు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ లైన్ సందేశం ఇచ్చారు. 'తెలంగాణ ఈజ్ రైజింగ్. కమ్ జాయిన్ ది రైజ్' అంటూ మెస్సికి చెప్పారు. లాంగ్వేజ్ ట్రాన్స్‌లేటర్ సహాయంతో మాట్లాడిన లియోనల్ మెస్సి.. 'హైదరాబాద్‌కు రావటం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ అభిమానుల ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు' అని అన్నాడు. అర్జెంటీనా మెమెంటో జెర్సీని నిర్వాహకులకు మెస్సీ బహూకరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు మెస్సీతో పాటు స్వారేజ్, డిపాల్‌కు జ్ఞాపికలు అందజేశారు. రాత్రి 8.57 గంటలకు ఉప్పల్ స్టేడియం నుంచి మెస్సి బృందం బయటకు వచ్చింది. ఆ తర్వాత నేరుగా తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నారు. ఈ రోజు రాత్రి ఇక్కడే బస చేయనున్న మెస్సి.. రేపు ఉదయం ముంబయికి బయల్దేరి వెళ్తారు. అక్కడ క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియాలో, వాంఖడె స్టేడియాల్లో జరుగనున్న గోట్ టూర్‌లో పాల్గొంటారు.

అంతకుముందు బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలు ఉప్పల్ స్టేడియంకు క్యూ కట్టారు. రాహుల్‌గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె కూడా మెస్సీ ఫుట్‌బాల్ క్రీడను వీక్షించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లుచేశారు. కోల్‌కత్తా ఘటనతో తాము మరింత అప్రమత్తం అయ్యామని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ చెప్పారు. ఎక్కడికక్కడ డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్‌ను, జనసమ్మర్ధాన్ని నియంత్రిస్తూ పోలీసులు చర్యలు తీసుకున్నారు. మ్యాచ్ ముగిశాక సీఎం రేవంత్‌రెడ్డి తన మనవడిని గ్రౌండ్‌లోకి తెచ్చి, మెస్సికి పరిచయం చేశారు. సరదాగా మనవడితో ఫుట్‌బాల్ ఆడారు. కోల్‌కతా నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన మెస్సి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెస్సిని కలిసేందుకు కేవలం 250 మందికి మాత్రమే అనుమతినిచ్చారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం అనంతరం ఫొటోసెషన్ సందర్భంగా మెస్సిని మీట్ అయ్యే వారికి క్యూఆర్ కోడ్‌లను కేటాయించారు.

మొక్కజొన్న రైతులకు టోకరా

- రూ.2కోట్ల మేర టోపీ పెట్టిన వ్యాపారి
- 50మంది రైతులకు ఐపి నోటీసులు

ప్రజాశక్తి - పార్వతీపురం

పార్వతీపురం జిల్లాలో సాలూరు నియోజకవర్గ పరిధిలో వందలాది మంది మొక్కజొన్న రైతులను వ్యాపారి మోసగించారు. రైతుల నుంచి మొక్కజొన్న గింజలు కొనుగోలు చేసిన వ్యాపారి కుచ్చుటోపీ పెట్టిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొన్నేళ్లుగా రైతులతో ఎంతో నమ్మకంగా వ్యవహరించిన వ్యాపారి పెద్ద ఎత్తున సాలూరు, పాచి పెంట మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ప్రాంతానికి చెందిన పులగం వీరవెంకటరెడ్డి అనే వ్యాపారి పట్టణంలోని రామా కాలనీలో నివసించేవారు. ఈ ప్రాంతంలో మొక్కజొన్న గింజలు కొనుగోలు చేయడం, రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడం కొంతకాలం నమ్మకంగా నడిపించారు. ఈ ఏడాది కూడా అదేవిధంగా ఎక్కువ మొత్తంలో జొన్నలను కొనుగోలు చేశారు. గతంలో కొనుగోలు చేసిన పక్షం రోజుల్లో డబ్బులు చెల్లించిన వ్యాపారి ఈ ఏడాది నెలలు గడిచినా డబ్బులు రైతులకు ఇవ్వలేదు. అంతేకాకుండా డబ్బులు కోసం రైతులు ఫోన్ చేస్తుంటే సమాధానం ఇవ్వలేదు. దీంతో రైతులు ఆయన గురించి ఆరా తీయడం ప్రారంభించారు. రామాకాలనీ ఉన్న ఆయన ఇంటికి వెళ్లి చూడగా తాళం వేసి ఉంది. ఆయన సొంత ఊరు కూడా వెళ్ళి ఆరా తీయగా అక్కడ కూడా ఇంటికి తాళం వేసి ఉండడాన్ని నిర్ధారించుకున్నారు. తమతో నమ్మకంగా వ్యవహరించిన వ్యాపారి వీరవెంకట రెడ్డి నట్టేట ముంచేశాడనే విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన రైతులు పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశారు. సాలూరు రూరల్, పాచి పెంట పోలీసు స్టేషన్లలో రైతులు ఫిర్యాదు చేశారు. సాలూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 16మంది రైతులు ఫిర్యాదు చేశారు. తాము విక్రయించిన మొక్కజొన్నలకు రూ.17లక్షల వరకు వ్యాపారి చెల్లించాలని, నెలలు గడుస్తున్నా ఇవ్వడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పాచిపెంట మండలంలో కూడా పలు గ్రామాలకు చెందిన రైతులు 30మంది పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూ.27లక్షల 67వేలు చెల్లించాల్సి వుందని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

లక్షలాది రూపాయలు బకాయిపడిన మొక్కజొన్న [illegible] వ్యాపారి రైతులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా తెలివిగా బురిడీ కొట్టించారు. డబ్బుల కోసం పదే పదే ఫోన్ చేస్తున్న రైతులతో మాట్లాడుతూ మీ ఆధార్ కార్డులు పంపించాలని కోరారు. దీంతో 50మంది రైతులు వ్యాపారికి వాట్సాప్ మెసేజ్ ద్వారా ఆధార్ కార్డులను పంపించారు. తమ డబ్బులు పంపిస్తారని గుడ్డిగా నమ్మిన రైతులు ఆధార్ కార్డులను పంపించారు. ఆధార్ కార్డుల్లో వున్న రైతుల అడ్రస్‌లకు వ్యాపారి తెలివిగా కోర్టు నుంచి ఐపి నోటీసులు పంపించడంతో రైతులు ఖంగుతిన్నారు. డబ్బులు పంపిస్తాడనే మైకంలో పడిపోయిన రైతులు ఆధార్ కార్డు అవసరం ఎందుకని ప్రశ్నించలేకపోయారు. వ్యాపారి నిజంగా డబ్బులు పంపించాలంటే ఫోన్ పే నెంబర్ లేదా బ్యాంక్ ఖాతా నెంబరు అడగాలి. అవి కాకుండా ఆధార్ కార్డులు పంపించాలని కోరి రైతుల్ని అవాక్కయ్యేలా చేశారు. సుమారు 50 మంది రైతులకు ఐపి నోటీసులు అందాయి. వారంతా రెండు రోజుల క్రితం బొబ్బిలి కోర్టుకు హాజరయ్యారు. ఆ రోజు వ్యాపారి వీరవెంకట రెడ్డి గాని, ఆయన తరపు న్యాయవాది గాని హాజరు కాలేదు. దీంతో జడ్జి ఈనెల 29కి కేసు వాయిదా వేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంటకు డబ్బులు రాకపోగా ఇప్పుడు కోర్టు చుట్టూ తిరగాల్సి పరిస్థితి ఏర్పడింది. ఐపి నోటీసులు అందుకున్న రైతులే కాకుండా ఇంకా చాలా రైతులు వ్యాపారికి మొక్కజొన్న గింజలు విక్రయించిన వారు ఫిర్యాదు చేయడానికి ముందుకు రాలేదు. రూ.37లక్షలు బకాయిలకు సంబంధించిన రైతులు మాత్రమే ఫిర్యాదు చేశారు. వీరికే వ్యాపారి నోటీసులు పంపించారు. సుమారు రెండు కోట్లకు పైగా వ్యాపారి మొక్కజొన్న గింజలు కొనుగోలు చేసి రైతులకు కుచ్చుటోపీ పెట్టారనే ప్రచారం జరుగుతోంది. ఒక్కో రైతుకు రూ.20వేల నుంచి రూ.4 లక్షల వరకు వ్యాపారి బకాయి వున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కష్టాలు

రాష్ట్ర ప్రభుత్వం ఏటా రైతులు పండించిన పంటలన్నింటినీ కొనుగోలు చేయడం లేదు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువ విస్తీర్ణంలో పండిస్తున్న పంట మొక్కజొన్న. ఈ పంటను గత కొన్నేళ్లుగా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. నిల్వ చేసుకునే సామర్థ్యం లేక రైతులు వ్యాపారులకే విక్రయిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు రూ.2400 ఉన్నప్పటికీ, వ్యాపారులు రూ.1500 నుంచి రూ.1900 వరకు కొనుగోలు చేస్తున్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొంటున్న పాలకులు ఆచరణలో మాత్రం రైతుల్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

గంగినాయుడువారిపల్లిలో స్క్రబ్‌టైఫస్ కేసు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

సత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండల పరిధిలోని గంగినాయినివారిపల్లిలో స్క్రబ్‌టైఫస్ కేసు నమోదు అయ్యింది. గ్రామానికి చెందిన రెడ్డి బాబు అనే వ్యక్తి వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. అయినా నయం కాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు సైంట్‌జాన్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆయనకు స్క్రబ్‌టైఫస్ సోకినట్లు నిర్ధారించారు. అప్రమత్తమైన వైద్యాధికారులు గంగినాయనివారిపల్లి గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ వైద్యాధికారి ఆనంద వర్ధన్ సిబ్బందితో వెళ్లి వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ నాగలక్ష్మి, సూపర్‌వైజర్ మహేశ్వర్ రెడ్డి, ఆదినారాయణ, రమేష్ రెడ్డి, దేవీ పాల్గొన్నారు.

హస్తకళలకు మహర్దశ

- మంత్రి సవిత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రాచీన హస్త కళలు అంతరించిపోకుండా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందనీ, వాటికి మహర్దశను తీసుకొచ్చేందుకు అవిశ్రామంగా శ్రమిస్తోందని బిసి వెల్ఫేర్, జౌళీ, వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత అన్నారు. శ్రీకాళహస్తిలో శనివారం ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, లేపాక్షి సంయుక్తంగా చేనేత, కొయ్యబొమ్మల తయారీ కళాకారులకు టూల్ కిట్లను పంపిణీ చేశారు. చరిత్ర సాక్ష్యాలుగా నిలిచే ఇతిహాసాలను తోలుబొమ్మల రూపంలో రూపొం దించి రాష్ట్రపతి అవార్డులు అందుకున్న కళాకారులు శివమ్మ, అంజనప్ప, హరినాథ్, విజయలక్ష్మిలను సత్కరించారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి అంటే గుర్తొచ్చేది మహాశివుడు, ఆ తర్వాత కలంకారి అన్నారు. ఆ కలంకారికి తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ మరింత ఖ్యాతి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం వందమంది చేనేత, కొయ్య బొమ్మ ల కళాకారులకు రూ. 10 వేలు విలువజేసే టూల్ కిట్లను పంపిణీ చేశారు. హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, భారత్ బయోటిక్ వ్యవస్థాపకురాలు సుచిత్ర పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తిని 9 మంది విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి-తొండూరు

మధ్యాహ్న భోజనం తిని 9 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురైన సంఘటన వైఎస్ఆర్ కడప జిల్లా తొండూరు మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.. తొండూరు మండలంలోని యావవారిపల్లె గ్రామం మండల పరిషత్ పాఠశాలలో ఎప్పటి లాగే మధ్యాహ్న భోజనం విద్యార్థులు తిన్నారు. భోజనం తిన్న కొద్ది సేపటికి 9 మంది విద్యార్థులు కడుపునొప్పి, విరేచనాలు, వాంతులతో ఇబ్బంది పడ్డారు. వెంటనే పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తరువాత అస్వస్థతకు గురైన విద్యార్థులను తొండూరు, లింగాల 108 వాహనాల ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు.. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల విద్యాధికారి భారతి హుటా హుటినా ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరా మర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఘటనకు గల కారణాలపై విచారణ చేపడతామని, విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తామని ఆమె వెల్లడించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
AMCC మంగళగిరి బ్రాంచ్ (62692), 2వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (చరాస్తి కొరకు)

MSME.A/c No - **43607304354**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** AMCC **మంగళగిరి బ్రాంచ్, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న బకాయి **తేది. 03.10.2025 నాటికి క్రింద రూ. 39,39,088/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: 1) M/s కృష్ణవేణి గోల్డ్ జ్యూవెలరీ వర్క్స్, ప్రొప్రయిటర్:- వంగర శరణ్య, భర్త. వి. గోపి కృష్ణ,** డి.నెం. 8-146, షాప్ నెం.1, మాచెర్ల బాను కాంప్లెక్స్, కరివేపాకు వీధి, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఎపి-522503. **2) M/s కృష్ణవేణి గోల్డ్ జ్యూవెలరీ వర్క్స్, పొప్రయిటర్:- వంగర శరణ్య, భర్త. వి. గోపి కృష్ణ,** డి.నెం. 5-895/ఎ, కొప్పురావ్ కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఎపి-522503. **3) శ్రీమతి వంగర శరణ్య, భర్త: వి.గోపి కృష్ణ,** డి.నెం. 5-182/ఎ58, సాయినగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఎపి-522503 వారిని కోరుతూ **తేది. 06.10.2025 న డిమాండ్ నోటీసు జారీచేసినారు.**

పైన పేర్కొన్న ఋణగ్రహీత డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఎటువంటి బకాయి చెల్లించలేదు. ఋణగ్రహీత/హామీదారు ప్రస్తుత బకాయి **తేది. 09.12.2025 నాటికి క్రింద రూ. 40,21,997/- (అక్షరాల నలభై లక్షల ఇరవై ఒక్క వేయి తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి.

ఋణగ్రహీత/హామీదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్సో 8 & 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది. **09.12.2025** న <u>లాంఛనాత్మకంగా స్వాధీనం</u> చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది. 09.12.2025 నాటికి క్రింద రూ. 40,21,997/- (అక్షరాల నలభై లక్షల ఇరవై ఒక్క వేయి తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)** + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి. **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** AMCC **మంగళగిరి బ్రాంచ్, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

<u>చరాస్తి వివరములు:</u>

<u>1. Jolly Brand:-</u> Best India Make Heavy Duty Double Head Sheet & Wire Drawing Machine Having a 6" X 3.1/7" Capacity Box Type Gere Box System With 3HP S/P 1440 rpm Motor and Accessories - 1 Set.

<u>2. Gujarat Brand:-</u> Best Indian Make Heavy Duty 2Kg. Capacity 230 Volts Advanced Technology Gold & Silver Casting and Molding Machine Digital Display With All Standard Accessories - 1 Set.

<u>3. Gujarat Brand:-</u> Best Quality hand Pressing Machine with Handle and Dai Machine Bush - 4 Nos.

<u>4.</u> Machine Dai's For Embossing and Tappa Dais Making as Per Roop Dai, Doller Dai, and Ring Dai Etc.., - 800 Dai Sets.

తేది : 09.12.2025
ప్రదేశం: మంగళగిరి

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రూ.2500 కోట్లతో రహదారుల అభివృద్ధి

మార్చి ఆఖరుకు గుంతలు లేని రోడ్లు : ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

ప్రజాశక్తి - కంటోన్మెంట్ (విజయనగరం)

సాస్కి పథకం కింద రాష్ట్రంలో సుమారు 2,500 కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు తెలిపారు. ఆయన శనివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పలు రహదారులను పరిశీలించారు. విజయనగరంలో నిర్మాణంలో ఉన్న ఆర్అండ్‌బి అతిథి గృహాన్ని తనిఖీ చేశారు. దీనిపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డితో కలిసి జిల్లాలోని రహదారుల పరిస్థితిపై కలెక్టరేట్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా కృష్ణబాబు మాట్లాడుతూ.. సాస్కి పథకం కింద రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు రూ.500 కోట్లతో రహదారుల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రూ.రెండు వేల కోట్లతో రహదారుల నిర్మాణం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి అధికారులను కోరారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని పేర్కొన్నారు. మార్చి నాటికి అన్ని రోడ్లను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని నిర్మాణ పనులను ముమ్మరం చేయాలని, వీలైనంత వేగంగా బిల్లులను చెల్లించేందుకు కృషి చేస్తామని కాంట్రాక్టర్లకు ఆయన హామీఇచ్చారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లను పదోన్నతితో గ్రేడ్ వన్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా తీసుకునేందుకు ప్రతిపాదన చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైల్వే పరంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమించేం దుకు, ఆర్ఒబి, ఆర్‌యుబిల నిర్మాణాన్ని వేగంగా చేపట్టేందుకు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డిఒ, రైల్వే అధికారులతో కమిటీలను వేయాలని సూచించారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రహదారుల అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వీటిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలను నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, ఆర్అండ్‌బి ఇఎన్‌సి వి.రామచంద్ర, ఎస్ఇ కాంతిమతి, ఆర్‌డిఒ కీర్తి, ఆర్అండ్‌బి ఎఇలు, డిఇలు, ముఖ్య కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా పారా రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నాల్గవ పారా రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు శనివారం స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌టి కమిషన్ మాజీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ డివిజి శంకరరావు పోటీలు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ.. సంకల్పం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని వికలాంగ క్రీడాకారులు నిరూపిస్తున్నారని అన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో బాబా, కె.చందన (అనంతపురం), కోటేశ్వరరావు (విశాఖపట్నం), వడ్డీ సతీష్ కుమార్ సాహు, తాళ్లపూడి గౌతమి (విజయనగరం) రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచారు. వీరంతా జనవరి 16 నుండి 18 వరకు ఉత్తరఖండ్‌లో జరుగబోయే నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వర రావు, మాజీ రోటరీ గవర్నర్ డాక్టర్. ఎం.వెంకటేశ్వర రావు, రాష్ట్ర స్థాయి పోటీల కన్వీనర్ నాలుగెస్సులరాజు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. రామస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్, విశాఖపట్నం గౌరవ అధ్యక్షులు డాక్టర్ షీతల్ మదాన్, వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గణేష్, సారధి వెల్ ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ప్రదీప్, ప్రతాప్ వర్మ పాల్గొన్నారు.

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
శాఖ: 3-6-310, హైదర్‌గూడ రోడ్డు బషీర్ బాగ్, హైదరాబాద్-500029.
టెలి: 18002100018/040-66588491, సిఐఎన్: L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

<u>స్వాధీనతా నోటీసు</u>

ఏదైతే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తో సమ్మిళితమైంది తేది 17 మార్చి 2023న గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి-ముంబై వైడ్ ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన విలీనం పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా సమ్మిళితమైంది) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("సదరు యాక్ట్") క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి దిగువ రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను చెల్లింపు మరియు/లేదా రాబట్టుకునే తేది వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవాటితో సహా సదరు నోటీసు/ల తేది నుండి 60రోజుల్లోగా సదరు నోటీసులలో తెలిపిన విధంగా వర్తింపబడే రేటు వంతున ఆపై వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుచున్నారు.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్థిరాస్తు(ల)/సెక్యూర్డ్ అసెట్స్ వివరణ
1	శ్రీ.ఎమ్.వి.ఆదినారాయణ మూర్తి (రుణగ్రహీత)	28-ఫిబ్రవరి-2025 నాటికి బకాయి **రూ. 32,82,528/-** (ముప్పై రెండు లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	28-Apr-2025	10-డిసెంబరు-2025 (లాంఛనప్రాయ స్వాధీనత)	తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నగరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఎస్.వి.నగర్ వద్ద ఉన్న సర్వే నం.304/1 మరియు 309 లో **"తిరుమల్ హైట్స్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ నం.జి-5 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న బిల్ట్ అప్ ఏరియా 1050 చ.అ.లు. లేదా 97.55 చ.మీ.లు. తో పాటు సాధారణ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో పాటు స్థలం అవిభక్త వాటా కొలిచే ఏరియా 37.00 గ.లు. బయట 1190.66 గ.లు. మరియు **హద్దులు : ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం** : ఫ్లాట్ నం.జి-6, **దక్షిణం** : విజయ హాస్పిటల్, **తూర్పు** : ఫ్లాట్ నం.జి-4 మరియు కారిడార్, **పడమర** : ఇతరుల ఫ్లాట్ బహిరంగ ప్రదేశం, **స్థలం సరిహద్దులు: ఉత్తరం** : రోడ్డు మరియు చందులాల్ పాటేల్ బహిరంగ ప్రదేశం మరియు రోడ్డు, **దక్షిణం** : విజయ హాస్పిటల్ బహిరంగ ప్రదేశం, **తూర్పు** : పొరుగువారి బహిరంగ ప్రదేశం, **పడమర** : పొరుగువారి బహిరంగ ప్రదేశం.
2	శ్రీ.సిహెచ్.ఎన్.వి.శివ కుమార్ (రుణగ్రహీత), శ్రీమతి. సిహెచ్ విజయలక్ష్మి (సహ రుణగ్రహీత)	28-ఫిబ్రవరి-2025 నాటికి బకాయి **రూ. 31,61,825/-** (ముప్పై ఒక్క లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)	28-Apr-2025	11-డిసెంబర్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత)	తెలంగాణ రాష్ట్రం మరియు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుతుబుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామం, సుభాష్ నగర్, బ్లాక్ నం.7 వద్ద ఉన్న సర్వే నం.లు.316/ఎఎ, 317, 318, 319 మరియు 320/ఎఎ లో **"మారుతి సన్ సిటీ"** గా పేరున్న రెసిడెన్షియల్ భవనం కాంప్లెక్స్‌లో కలిగి ఉన్న సెల్లార్, సబ్ సెల్లార్, గ్రౌండ్ +5 అప్పర్ ఫ్లోర్లు, రెండవ అంతస్తులో మొత్తం ఆ ఫ్లాట్ బేరింగ్ నం.213 తో ప్లింత్ ఏరియా కొలత 1490.27 చ.అ.లు. లేదా 138.45 చ.మీ.లు. (సాధారణ ఏరియాతో సహా) స్థలం కొలిచే బయట మొత్తం పరిధి 10,527 చ.గ.లు. నుండి స్థలం అవిభక్త వాటా కొలత 36.75 చ.గ.లు. (కార్ పార్కింగ్ యుడిఎస్ తో సహా) తో పాటు పిటిఐఎన్ నం.12504072474 మరియు క్రింది విధమైన **హద్దులు : ఉత్తరం** : ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.211, **దక్షిణం** : ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.215, **తూర్పు** : కారిడార్ మరియు ఫ్లాట్ నం.214, **పడమర** : ఓపెన్ టు స్కై.

చెల్లింపు తేది మరియు/ లేదా రాబట్టుకునే తేది వరకు వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి.
అయితే, రుణగ్రహీతలు/చట్టపరమైన వారసులు మరియు చట్టపరమైన ప్రతినిధులు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతలు/చట్టపరమైన వారసులు మరియు చట్టపరమైన ప్రతినిధులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, పైన పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ లోని రూల్ 8తో చదువుతూ పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారి/లు ఇందులో పైన తెలిపిన స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తిని పైన తెలిపిన తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోవడమైనది.
పైన వివరించిన రుణగ్రహీతలు/చట్టపరమైన వారసులు మరియు చట్టపరమైన ప్రతినిధులు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించరాదని, సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో జరిపే ఏవేని లావాదేవీలు హెచ్‌డిఎఫ్‌సి యొక్క తనఖాకు లోబడి జరుపవలెనను పేర్కొనడమైనది.
రుణగ్రహీతలు/చట్టపరమైన వారసులు మరియు చట్టపరమైన ప్రతినిధులు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-డిసెంబరు-2025
నమోదిత కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ ప్యారెల్ (పశ్చిమం), ముంబై-400013.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరుపున
సం/-
అధీకృత అధికారి

తాబేళ్ల సంరక్షణ కోసం వేట నిషేధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆలీవ్‌ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణ కోసం డిసెంబర్‌ నుంచి మే 2026 వరకు వేట నిషేధాన్ని విధించినట్లు ఫారెస్ట్‌ రేంజర్‌ ఎస్‌ఎస్‌ఆర్‌. వరప్రసాద్‌ తెలిపారు. శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిషేధ సమయంలో వేట సాగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేట చేసే బోట్లు సీజ్‌ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాన్నారు. ఎఫ్‌బిఒ కె.మహేష్‌ మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒ సిహెచ్‌.ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐకెఎఫ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

IKF FINANCE

ప్రధాన కార్యాలయం: #40-1-144, కార్పొరేట్‌ సెంటర్‌, ఎం.జి.రోడ్‌, విజయవాడ-520 010. ఫోన్‌ నంబర్‌: 0866-2474644.

SARFAESI యాక్ట్‌, 2002 యొక్క సెక్షన్‌ 13(2) క్రింద డిమాండ్‌ నోటీసు

ఐకెఎఫ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ నుండి పొందిన రుణాల సదుపాయానికి సంబంధించిన అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో దాని **రుణగ్రహీత(లు)/హామీదారు(లు) 1)కార్తికేయ ఇంటీరియర్స్‌, యజమాని శ్రీ అడ్డా వెంకట వివేక్‌, ద్వారా ప్రాతినిధ్యం (2) శ్రీ. అడ్డా వెంకట వివేక్‌, (3) శ్రీమతి. అడ్డా దుర్గా భవాని, (4) శ్రీ. అడ్డా పాండురంగా రావు,** డిఫాల్ట్‌ అయ్యారని మరియు ఈ రుణాలను నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. వారి చివరి చిరునామాలకు సెక్యూరిటైజేషన్‌ మరియు రీ-కన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ యాక్ట్‌ 2002లోని సెక్షన్‌ 13(2) కింద వారికి నోటీసులు జారీ చేయబడ్డాయి, కానీ వారు అందించబడకుండానే తిరిగి పంపబడ్డారు మరియు అందువల్ల వారికి ఈ పబ్లిక్‌ నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/గ్యారంటర్‌(లు) పేరు: (1) కార్తికేయ ఇంటీరియర్స్‌, దాని యజమాని శ్రీ అడ్డా వెంకట వివేక్‌ ద్వారా ప్రాతినిధ్యం, -రుణగ్రహీత/దరఖాస్తుదారుడు, (2) శ్రీ అడ్డా వెంకట వివేక్‌ తండ్రి. పాండురంగా రావు, (3) శ్రీమతి. అడ్డా దుర్గా భవాని భర్త అడ్డా వెంకట వివేక్‌, ఎస్‌ఎల్‌.నం.1 నుండి 3 అందరి నివాసం డోర్‌.నం.25-18-116/4, పార్వతీపురం సంపత్‌ నగర్‌, గుంటూరు, ఆంధ్రప్రదేశ్‌-522002. **(4) శ్రీ అడ్డా పాండురంగారావు తండ్రి. వెంకటప్పయ్య,** రెసిడెంట్‌ ఆఫ్‌. డోర్‌.నం.25-18-118/1. 1వ లైన్‌, పార్వతీపురం, ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర, సంపత్‌ నగర్‌, గుంటూరు, ఆంధ్రప్రదేశ్‌-522003. సహ-రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు

నోటీసు తేది: 12.12.2025	ఎన్‌పిఎ తేది: 04.12.2025

బకాయి ఉన్న మొత్తం (11-12-2025 నాటికి): రూ.29,45,802/- (ఇరవై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల రెండు రూపాయలు మాత్రమే).

అమలు చేయవలసిన సెక్యూర్డ్‌ ఆస్తి యొక్క ఆస్తి/చిరునామా వివరాలు:

286.58 చదరపు గజాల విస్తీర్ణం, ఎసిసి షెడ్‌, ప్లాట్‌ నెం:481, ఆటో నగర్‌ ఫేజ్‌ I మరియు II, న్యూ గుంటూరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ ఏరియా. అగతవరప్పాడు, గ్రామ పంచాయతీ డోర్‌. నెం:127/ఇ2, గుంటూరు జిల్లా వద్ద ఉంది - మరియు దానిపై నిర్మాణం ప్రస్తుత మరియు భవిష్యత్తు సరిహద్దులు: తూర్పు: 50 అడుగుల వెడల్పు గల రోడ్డు...అడుగులు29-10, దక్షిణం: జరీనా బేగం ఆస్తి...అడుగులు86-0, పడమర: ప్లాట్‌ నెం:474...అడుగులు29-10, ఉత్తరం: సాయి కుమార్‌ యొక్క ప్లాట్‌ నెం:482...అడుగులు87-00.

నోటీసును ప్రత్యామ్నాయంగా అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరబడుతున్నారు, లేని పక్షంలో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్‌ మరియు ఫైనాన్షియల్‌ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ వడ్డీ అమలు చట్టం, 2002లోని సెక్షన్‌ 13లోని సబ్‌-సెక్షన్‌ (4) కింద తదుపరి చర్యలు తీసుకుంటారు. సెక్యూర్డ్‌ ఆస్తులను రీడీమ్‌ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్‌ 13లోని సబ్‌-సెక్షన్‌ (8)లోని నిబంధనలను రుణగ్రహీతలు పరిగణనలోకి

తేది: 13.12.2025, ప్రదేశం: విజయవాడ | **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌.**

హిందూజా హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌

HINDUJA HOUSING FINANCE LIMITED

నమోదిత కార్యాలయం : "#167-169", 2వ అంతస్తు, అన్నాసలై, సాయిదా పేట, చెన్నై-600015.

డిమాండ్‌ నోటీసు

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌ నుండి గృహ రుణాలు/ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు. మీ రుణాలు నాన్‌ పెర్ఫామింగ్‌ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్‌ అండ్‌ రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్‌ మరియు ఎన్ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంట్రస్ట్‌ యాక్ట్‌, 2002 అమలులోని సెక్షన్‌ 13(2) క్రింద డిమాండ్‌ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్‌ రూపేనా ది సెక్యూరిటీ ఇంట్రస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌, 2002 యొక్క రూల్‌ 3(1)తో చదువబడే సెక్షన్‌ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్‌ 13(2) కింద పంపిన డిమాండ్‌ నోటీసు మరియు క్లెయిమ్‌ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్‌ఎఎన్‌ నం/ లోన్‌ మొత్తం/శాఖ	ఎన్‌పిఎ తేది	డిమాండ్‌ నోటీసు తేది మరియు బాకీపడిన మొత్తం
1. శ్రీ.అలీఫా బేగం షేక్‌, రెసిడెన్స్‌ ఆఫ్‌ డో.నం.నెం:28-90/3, చెరువు బజార్‌, నందిగామ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్‌ – 521185.... రుణగ్రహీత 2. మస్తాన్‌ వలి షేక్‌ రెసిడెన్స్‌ ఆఫ్‌ డో.నం.నెం:28-90/3, చెరువు బజార్‌, నందిగామ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్‌ – 521185.... రుణగ్రహీత లోన్‌ మంజూరు తేది 12-06-2022, మంజూరు మొత్తం రూ.22,00,000/- (ఇరవై రెండు లక్షల రూపాయలు మాత్రమే) Loan No.AP/VWD/IBPT/A000000059	03-05-2025	09-12-2025 Rs. 22,66,845/-
ఆస్తి షెడ్యూల్‌: షెడ్యూల్‌ ఎ: కృష్ణా జిల్లా, నందిగామ ఉప జిల్లా, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ప్రాంతం, నందిగామ గ్రామం, ఆర్‌ఎస్‌.నం.834/3, ఎకరాలు 0.04 సెంట్లు 003 లింక్‌లు లేదా 193.75 చదరపు గజాల సైట్‌ పరిధి విస్తీర్ణత 18.43 చ.గ.లు రోడ్డు విస్తరణ కోసం మిగిలి ఉన్న స్థలం మరియు మిగిలిన 175.32 చదరపు గజాలు లేదా 146.58 చదరపు మీటర్ల స్థలం "ట్రెండ్‌ సెట్‌ టవర్స్‌" అపార్ట్‌మెంట్‌తో సరిహద్దులుగా:- తూర్పు:ట్రెండ్‌ సెట్‌ టవర్స్‌-ఎ బ్లాక్‌; దక్షిణం: బట్టిన కిషోర్‌ కు చెందిన స్థలం; పడమర: ట్రెండ్‌ సెట్‌ టవర్లు - సి బ్లాక్‌; ఉత్తరం: 15 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం; ఈ సరిహద్దుల లోపల 175.32 చదరపు గజాలు లేదా 146.58 చదరపు మీటర్ల విస్తీర్ణంలో "ట్రెండ్‌ సెట్‌ టవర్లు" అపార్ట్‌మెంట్‌ ఉన్న స్థలం ఉంది. షెడ్యూల్‌ బి: 17 చదరపు గజాలు లేదా 175.32 చదరపు గజాలలో 14.21 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక విభజించబడని మరియు పేర్కొనబడని వాటా సైట్‌, దానితో పాటు రెండవ అంతస్తులో, "ట్రెండ్‌ సెట్‌ టవర్స్‌" అపార్ట్‌మెంట్‌ యొక్క బి బ్లాక్‌లో 592 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఒక ఫ్లాట్‌ బేరింగ్‌ నెం. 202 మరియు స్టిల్ట్‌ ఫ్లోర్‌లో 258 చదరపు అడుగుల సాధారణ ప్రాంతం మరియు 60 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక కార్‌ పార్కింగ్‌ ప్రాంతం మరియు అన్ని ఉపకరణాలు వీటికి పరిమితం చేయబడ్డాయి: తూర్పు: ఓపెన్‌ టు స్కై; దక్షిణం:ఓపెన్‌ టు స్కై; పడమర: ఓపెన్‌ టు స్కై; ఉత్తరం: జాయింట్‌ కారిడార్‌; గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ ల్యాన్‌ జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా ఉపసంహరించుకుంటున్నాము".		
1. శ్రీ.ఉజర్‌ షేక్‌, డోర్‌ నం:5-14, వీరవల్లి, బాపులపాడు, నూజ్వీద్‌, ఆంధ్రప్రదేశ్‌, భారతదేశం – 521201... రుణగ్రహీత 2. శ్రీమతి రేష్మా మహమ్మద్‌, డోర్‌ నం:5-14, వీరవల్లి, బాపులపాడు, నూజివీడు, ఆంధ్రప్రదేశ్‌, భారతదేశం – 521201..... సహ-రుణగ్రహీత లోన్‌ మంజూరు తేది 31-05-2024, మంజూరు మొత్తం రూ.32,00,000/- (ముప్పై రెండు లక్షల రూపాయలు మాత్రమే) Loan No.AP/VWD/BENZ/A000000899	05-12-2025	09/12/2025 Rs. 32,06,672/-
ఆస్తి షెడ్యూల్‌: సర్వే నెం./ఎక్స్‌టెంట్‌ఆర్‌.ఎస్‌.నెం.352/2జి, డోర్‌ నెం.5-12రెవెన్యూ రికార్డు ప్రకారం మొత్తం విస్తీర్ణం250 చదరపు గజాలు స్థలం. పేరు, గ్రామం, నగరం, రిజిస్ట్రేషన్‌, ఉప జిల్లా మొదలైన వాటి స్థానం, వీరవల్లి గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా సబ్‌-రిజిస్ట్రార్‌ కనుమోలు పరిధిలోకి 600.0 చదరపు గజాలు ఆర్‌సిసి నివాస భవనం తూర్పు: షేక్‌ కరిముల్లా ఆస్తి. దక్షిణం: పంచాయతీ రోడ్డు. పడమర: ముప్పిరిశెట్టి సాయిబాబు ఆస్తి. ఉత్తరం: షేక్‌ ఉజర్‌ ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 250.0 చదరపు గజాలు లేదా 209.03 చదరపు మీటర్ల స్థలంలో 600.0 చ.గజాల ఆర్‌సిసి రెసిడెన్షియల్‌ భవనం అన్ని సౌలభ్య హక్కులతో		
1. శ్రీ.మడుగుల రామస్వామి, డోర్‌ నెం 8-136, పాత కరెంట్‌ ఆఫీస్‌, గీతామందిర్‌, నందిగామ, ఆంధ్ర ప్రదేశ్‌, భారతదేశం – 521185..... రుణగ్రహీత 2. శ్రీమతి మాడుగుల శ్యామల, డోర్‌ నెం 8-136, పాత కరెంట్‌ ఆఫీస్‌, గీతా మందిర్‌, నందిగామ, ఆంధ్రప్రదేశ్‌, భారతదేశం – 521185..... సహ-రుణగ్రహీత లోన్‌ మంజూరు తేది 29-11-2024, మంజూరు మొత్తం రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షల రూపాయల మాత్రమే) Loan No.AP/VWD/IBPT/A000000256	05-12-2025	09/12/2025 Rs. 25,26,451/-
ఆస్తి షెడ్యూల్‌: 271.413 చదరపు గజాలలో 22 చదరపు గజాల యుడిఎస్‌ విస్తీర్ణంలో ఆస్తి, లోటస్‌ టవర్స్‌-1 అని పిలువబడే భవనంలో మూడవ అంతస్తులో ఫ్లాట్‌ నంబర్‌ 302 ఉన్న నిర్మాణాలు, డోర్‌ నంబర్‌ 10-34-టి.ఎఫ్‌.-302, మూల్యాంకనం నంబర్‌ 1145012692, నందిగామ గ్రామం, నందిగామ నగర్‌ పంచాయతీ యొక్క ఆర్‌ఎస్‌ నంబర్‌ 658 వద్ద ఉంది. నందిగామ మండలం, నందిగామ ఎస్‌ఆర్‌ఒ, కృష్ణా జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి:- సైట్‌ సరిహద్దులు:- తూర్పు: ఆస్తి నల్లాని హరినాథబాబు, నల్లాని సాయికి చెందినది.దక్షిణం: బజార్‌. పడమర: ఆస్తి నల్లాని వెంకటేశ్వరరావు మరియు ఇతరులకు చెందినది. ఉత్తరం: ఆస్తి కొప్పు అనంత లక్ష్మి మరియు ఇతరులకు చెందినది. ఫ్లాట్‌ సరిహద్దులు: తూర్పు: జాయింట్‌ కారిడార్‌ దక్షిణం: ఓపెన్‌ టు స్కై పడమర: ఓపెన్‌ టు స్కై ఉత్తరం:ఓపెన్‌ టు స్కై		
1. శ్రీ. మేడిపల్లి నాగేంద్ర బాబు, డోర్‌ నెం -1-99, ఎస్‌సి కాలనీ, ఉమ్మడివరం, ఇమ్మాన్యుయేల్‌ చర్చి దగ్గర, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌, భారతదేశం – 522649.... రుణగ్రహీత 2. శ్రీమతి. మేడిపల్లి అనూష, డోర్‌ నెం -1-99, ఎస్‌సి కాలనీ, ఉమ్మడివరం , ఇమ్మాన్యుయేల్‌ చర్చి దగ్గర, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌, భారతదేశం – 522649.... సహ-రుణగ్రహీత లోన్‌ మంజూరు తేది 13-02-2023, మంజూరు మొత్తం రూ.9,00,000/- (తొమ్మిది లక్షల రూపాయల మాత్రమే) Loan No.AP/GNT/GNTR/A000000142	05-12-2025	09/12/2025 Rs. 8,14,474 /-
ఆస్తి షెడ్యూల్‌: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్‌., జిల్లా., వినుకొండ ఉప జిల్లా., వినుకొండ మండలం, ఉమ్మడివరం గ్రామ పంచాయతీ పరిధి, ఉమ్మడివరం గ్రామం, డోర్‌ నం.106, డోర్‌ నెం.1-99, మూల్యాంకనం నెం.371, ఎకరాలు 0.03 సెంట్లు 760 చదరపు లింక్‌లు లేదా 182 చదరపు గజాలు సైట్‌ ఆర్‌సిసి డాబా ఇల్లు బేరింగ్‌తో:- తూర్పు:పంచాయతీ రోడ్డు; దక్షిణం: మేడిపల్లి వినోద్‌ కుమార్‌ కు చెందిన ఇల్లు; పడమర: స్వర్ణ వెంకటేశ్వర్లు కు చెందిన స్థలం; ఉత్తరం: నేలపాటి రామా రావుకు చెందిన ఇల్లు; పైన పేర్కొన్న సరిహద్దులలో 182 చదరపు గజాలు లేదా 152.170 చదరపు మీటర్ల స్థలం ఆర్‌సిసి డాబా ఇల్లు 700 రిజిస్టర్డ్‌ గిఫ్ట్‌ డీడ్‌ నం.4764/2022 తేది.12.05.2022 ఎస్‌ఆర్‌ఒ వినుకొండ		
1. శ్రీ పుల్లగూర చంద్రశేఖర్‌, డోర్‌ నం. 5-152 తిమ్మాపురం గ్రామం, ఎడ్లపాడు, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌, భారతదేశం – 522233.... రుణగ్రహీత [illegible] Loan No.AP/GNT/GNTR/A000000595	05-12-2025	09/12/2025 Rs. 5,65,900/-
[illegible]		
[illegible] Loan No.AP/GNT/GNTR/A000000811	05-12-2025	09/12/2025 Rs. 6,42,170/-
[illegible]		
[illegible] Loan No.AP/VWD/VJDA/A000000393	05-12-2025	09/12/2025 Rs. 7,48,999/-
[illegible]		
[illegible] Loan No.AP/VWD/BENZ/A000001049	05-12-2025	09/12/2025 Rs. 41,28,133/-
[illegible]		

[illegible]

తేది: 09-12-2025 ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి హిందూజా హౌసింగ్‌ ఫైనాన్స్‌ లిమిటెడ్‌ తరపున

చమురు ట్యాంకర్‌ను సీజ్‌ చేసిన ఇరాన్‌

● అందులో భారతీయులతో సహా 18 మంది సిబ్బంది

టెహ్రాన్‌ : భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్‌ సీజ్‌ చేసింది. గల్ఫ్‌ ఆఫ్‌ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకున్నది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్టు స్థానిక మీడియా వెల్లడించింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్‌ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్‌ మీడియా వెల్లడించింది.

గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్టు ఇరాన్‌ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్‌ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది.

కాగా వెనిజులా తీరంలో రెండ్రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్‌ ట్యాంకర్‌ను సీజ్‌ చేసింది. నౌక కెప్టెన్‌ వెనిజులా, ఇరాన్‌ నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అమెరికా అడ్డుకుంది. వెనిజులా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్‌లో వెళ్లి షిప్‌పై దిగారు. ఆయుధాలతో షిప్‌ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియా విడుదల చేసింది. అది జరిగిన రెండ్రోజులకే ఇరాన్‌ ఈ నౌకను సీజ్‌ చేయడం గమనార్హం.

యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా - భారత ప్రభుత్వ రంగ సంస్థ

పోరంకి బ్రాంచి (33000) బందర్‌ రోడ్డు, టి.వి.ఆర్‌ కాలనీ, పోరంకి, కృష్ణాజిల్లా, ఏపి-521137. E-mail: ubin0533009@unionbankofindia.bank.in

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌, 2002లోని రూల్‌ 8(6) నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్‌ మరియు రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అస్సెట్స్‌ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా, **పోరంకి బ్రాంచి (33000)** కు తనఖా/ఛార్జ్‌ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.30-12-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఇ వేలం తేది మరియు సమయం : 30-12-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. మెస్సర్స్‌ హనుమాన్‌ కన్‌స్ట్రక్షన్స్‌, డి.నెం. 9-191, ప్లాట్‌ నెం. 31, పద్మావతి గార్డెన్స్‌, ఫేజ్‌ 1, పెనమలూరు (మండలం), కృష్ణాజిల్లా, ఏపి-521137. **2. శ్రీ పాతూరి ప్రసాద్‌,** డి.నెం.9-185, పద్మావతి గార్డెన్స్‌, ఫేజ్‌ 1, పెనమలూరు (మండలం), కృష్ణాజిల్లా-521137. **హామీదారు: 3. శ్రీమతి కొండపల్లి నాగమణి,** భర్త: విజయ మోహనరావు, ఫ్లాట్‌ నెం.201, డి.నెం. 10-42/3, 2వ అంతస్తు, సాలిపేట బజార్‌, పోరంకి, కృష్ణాజిల్లా, ఏపి-521137.

బకాయి మొత్తం: డిమాండ్‌ నోటీసు తేది **03.06.2023** ప్రకారం **రూ.1,17,15,653.26** (అక్షరాలా ఒక కోటి పదిహేడు లక్షల పదిహేను వేల ఆరు వందల యాభై మూడు రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) మరియు దానిపై అదనపు వడ్డీ, ఖర్చులు/ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు

విక్రయించాల్సిన స్థిరాస్తుల వివరణ: ఏపి, కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం, సాలిపేట, ఫేజ్‌-1, పద్మావతి గార్డెన్స్‌, ఆర్‌.ఎస్‌.నెం.343/1, 2, ప్లాట్‌ నెం.31 & 32, డి.నెం.10-267లో 384 చ.గ.ల స్థలంలో ఆర్‌.సి.సి రూఫ్‌ గ్రౌండ్‌ అంతస్తు మరియు మొదటి అంతస్తు గల నివాస భవనం (ప్లింత్‌ ఏరియా గ్రౌండ్‌ అంతస్తు - 900 చ.అ.లు + మొదటి అంతస్తు - 900 చ.అ.లు) శ్రీ పాతూరి ప్రసాద్‌, తండ్రి: వెంకటేశ్వరరావు గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** ప్లాట్‌ నెం.33, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు.

రిజర్వు ధర (రూ.) : రూ. 1, 86,00,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 18,60,000/-, బిడ్‌ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా వెబ్‌ సైట్‌: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్‌ మొబైల్‌ నెం. 9542209384, మెయిల్‌ ఐడి: ubin0533009@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు.

తేది: 02-12-2025 **ప్రదేశము: పోరంకి** | **అధీకృత అధికారి యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా**

యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

01461 - UMFB గుడివాడ బ్రాంచి # 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ - 521301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.30-09-2025 నాటికి రూ.58,00,350.12 పై॥ (అక్షరాల యాభైఎనిమిది లక్షల మూడు వందల యాభై రూపాయలు పైసలు పన్నెండు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఐటమ్ నెం.1: ప్రీసేల్ డీడ్ నెం.1754/2015 ప్రకారం వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ యొక్క మొదటి అంతస్తులోని కమర్షియల్ షాపు నెం.1బి-132. షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియా, గొల్లపూడి గ్రామ ఆర్.ఎస్ నెం.188/1 మరియు 534/1కు చెందిన ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బొమ్మసాని కృష్ణమూర్తి యొక్క ఆస్తి, **దక్షిణం:** నేషనల్ హైవే రోడ్డు డెవలప్‌మెంట్‌కు పంచాయతికి గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తి, రోడ్డు, **పడమర:** తాడంకి రాబెలమ్మ యొక్క ఆస్తి, **ఉత్తరం:** వేణు గోపాల స్వామివారి దేవస్థానం యొక్క ఆస్తి. పైన తెలిపిన ఈ నాలుగు హద్దుల మధ్య 12,532.08 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలములోని అవిభాజ్యపు ఉమ్మడి భాగమైన 21.00 చ॥గ॥లు లేదా 17.56 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలం.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూలు-ఎ లోని మొత్తం విస్తీర్ణం, అందులోని **'వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్‌ఫేర్ సొసైటీ'** పేరుతో నిర్మించబడిన కమర్షియల్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు, షాప్ నెం.1బి-132, అసెస్‌మెంట్ నెం.8394, డి.నెం.23-1బి/132.**దీనికి హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** షాప్ నెం.1బి-131 మరియు ఈ షాపుకు మధ్య గల ఉమ్మడి గోడ, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** షాప్ నెం.1బి-133 మరియు ఈ షాపుకు మధ్య గల ఉమ్మడి గోడ. పైన తెలిపిన ఈ నాలుగు హద్దుల మధ్య 516.0 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల షాపు, 171.00 చ॥అ॥ల కామన్ ఏరియాతో పైన తెలిపిన కాంప్లెక్స్ నందు ఉమ్మడి మరియు అనుభుక్తపు హకుకలతో పాటు కలదు.

రిజర్వు ధర: రూ.20,37,000/- ధరావత్తు: రూ.2,03,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,370/-

ఐటమ్ నెం.2 : విక్రయ దస్తావేజు నెం.1753/2015 ప్రకారం వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ లోని కమర్షియల్ షాప్ నెం.జిబి-58 కు చెందిన ఆస్తి. **ఎ-షెడ్యూలు:** కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయతీ ఏరియా, గొల్లపూడి గ్రామము లోని ఆర్.యస్.నెం.188/1 మరియు 534/1కు చెందిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** బొమ్మసాని కృష్ణమూర్తి యొక్క ఆస్తి, **దక్షిణం :** నేషనల్ హైవే రోడ్ డెవలప్‌మెంట్‌కు పంచాయతీకి గిఫ్ట్‌గా ఇచ్చినది, రోడ్డు, **పడమర :** తాడంకి రాబెలమ్మ యొక్క ఆస్తి, **ఉత్తరం :** వేణుగోపాల స్వామి వారి దేవస్థానం యొక్క ఆస్తి.

బి-షెడ్యూలు: పైన తెలిపిన మొత్తం ఎ-షెడ్యూలు విస్తీర్ణము అందులో నిర్మించిన "వాసవి ఫార్మా మార్కెట్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ అను పేరు గల కమర్షియల్ కాంప్లెక్స్ లో గ్రౌండ్ ఫ్లోర్, షాపు నెం.జిబి-58, అసెస్‌మెంట్ నెం.8320, డి.నెం.23-జిబి/58 కు చెందిన ఆస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఉమ్మడి వరండా, **దక్షిణం :** మెట్లమార్గం, **పడమర :** స్టెప్ బ్యాక్ పర్పస్ కొరకు వదిలిన ఖాళీస్థలం, **ఉత్తరం :** ఈ షాపుకు మరియు షాపు నెం.జిబి-59కి మధ్యగల ఉమ్మడిగోడ. పైన తెలిపిన ఈ నాలుగు హద్దుల మధ్యగల 516.0 చ॥అ॥ల విస్తీర్ణముగల ప్లింత్ ఏరియా లోని షాపు, 171-00 చ॥అ॥ ఉమ్మడి ఏరియా, అన్ని ఉమ్మడి మరియు అనుభుక్తపు హక్కులతోగల పైన తెలిపిన కాంప్లెక్స్ ఆస్తి.

రిజర్వు ధర: రూ.22,62,000/- ధరావత్తు: రూ.2,26,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.22,620/-

31. ఋణగ్రహీతలు : 1ఎ) మెస్సర్స్ జియంకె కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ : మెస్సర్స్ పార్వతి పరమేశ్వర కాటన్ ట్రేడర్స్, డి.నెం.1141/1 & 2, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, ఏటుకూరు రోడ్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522003, 1బి) మెస్సర్స్ జియంకె కాటన్ ట్రేడర్స్, కేరాఫ్ : జై శ్రీ రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చింతపల్లిపాడు రోడ్, కుర్నూతల, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 1సి) శ్రీ గండికోట మల్లిఖార్జునరావు(యజమాని), చిరునామా: హెచ్ నెం.8-13-61, 11వ లైను, నెహ్రూ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **హామీదారులు : 2ఎ) శ్రీమతి కర్నాటి రమాదేవి, భర్త: గండికోట మల్లిఖార్జునరావు,** హెచ్ నెం.8-13-61, 11వ లైను, నెహ్రూ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **2బి) శ్రీమతి గండికోట లింగమ్మ, భర్త: మాల్యాద్రి,** హెచ్ నెం.8-12-19/1, 9వ లైను నెహ్రూనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **2సి) శ్రీ గండికోట రమేష్‌బాబు, తండ్రి: మాల్యాద్రి,** హెచ్ నెం.8-12-19/1, 9/2 వ లైను నెహ్రూనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **2డి) శ్రీ గండికోట సుబ్రమణ్యం, తండ్రి: మాల్యాద్రి,** డి.నెం.8-3-213/బి, బుచ్చయ్యతోట, 5వ లైను నెహ్రూనగర్, మసీదు వెనుక, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001, **2ఇ) శ్రీ జయంతి లాల్, తండ్రి: తేజరాజ్ జి,** డి.నెం.24-9-114, 1వ అంతస్తు, రాయబహద్దూర్ మేడ, ఆర్.అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004, **2యఫ్) శ్రీ గండికోట మల్లిఖార్జునరావు,** డి.నెం.8-13-61, 11వ లైను, నెహ్రూ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది..30-09-2025 నాటికి రూ.3,15,51,816.26 పై॥ (అక్షరాల మూడు కోట్ల పదిహేను లక్షల యాభైఒక్క వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు మరియు ఇరవైఆరు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

గౌరవనీయులైన 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి గుంటూరు వారి ఐఎ నెం.174/2021 ప్రకారం ఆస్తి నెంబర్ 2 నిషిద్ధ జాబితాలో ఉన్నది.

ఆస్తి వివరములు : 1) (ది.16.09.1992 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.8719/1992 ప్రకారం) పాత గుంటూరు, నెహ్రూ నగర్, 9వ లైను, కొత్తవార్డు నెం.12, పాత వార్డు నెం.5, కొత్త డోర్ నెం.39-6-525, పాత డోర్ నెం.8-12-19/1, డి.నెం.421, **శ్రీ గండికోట లింగమ్మకు చెందిన** 244.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ప్లాట్స్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు, **దక్షిణం:** బండ్ల సాంబయ్య యొక్క ఆస్తి, **తూర్పు:** మున్నంగి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, **పడమర:** పిట్టంశెట్టి లోకేశ్వరరావు యొక్క ఆస్తి, **గుగూల్ అక్షాంశ-రేఖాంశములు** : 16.306698, 80.45459.

రిజర్వు ధర: రూ.59,72,950/- ధరావత్తు: రూ.6,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.60,000/-

2) (ది.27.12.2002 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.9436/2002 & 9437/2002 ప్రకారం) గుంటూరు, నెహ్రూ నగర్, న్యూ రైల్వే స్టేషన్ రోడ్డు, డోర్ నెం.39-3-208కి ఎదురు, డి.నెం.415/బి నందు **శ్రీ జి.మల్లిఖార్జునరావు**కు చెందిన 270.00 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ప్లాట్స్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు : ఉత్తరం:** కె.వసంతరావు యొక్క ఆస్థి, **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు, **తూర్పు:** పట్టేల్ల తులశమ్మకు చెందిన ఆస్తి, **పడమర:** పట్టేల్ల తులశమ్మకు చెందిన ఆస్తి,

రిజర్వు ధర: రూ.66,09,600/- ధరావత్తు: రూ.6,65,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.66,500/-

32. ఋణగ్రహీతలు : 1ఎ) మెస్సర్స్ శ్రీ మణికంఠ టుబాకో, రిజిస్టర్ ఆఫీస్ : డి.నెం.32-7-2, 3వ అంతస్థు, మహేంద్ర ఎన్‌క్లేవ్, చండూరి సరస్వతి వీధి, సికమణి సెంటర్, మొఘల్‌రాజ్‌పురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010, **1బి) మెస్సర్స్ శ్రీ మణికంఠ టుబాకో గోడౌన్,** ఫ్లాట్ నెం.234, ఫేజ్-1 & 2, ఆటోనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, **1సి) శ్రీ పెనుమచ్చ శ్రీ అవినాష్, తండ్రి : వెంకట నారాయణరావు,** డి.నెం.1-30, కునికనపాడు, శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర, చెవిటికల్లు, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521180, **సహ ఋణగ్రహీత/ హామీదారు : 2ఎ) శ్రీ అడ్డగాడ సదానందరావు, తండ్రి : భూషయ్య,** డి.నెం.1, అడుసుమిల్లి గ్రామము, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523169, **2బి) కుమారి అడ్డగాడ వెంకాయమ్మ, తండ్రి : సదానందరావు,** డి.నెం.1, అడుసుమిల్లి గ్రామము, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523169. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.30-06-2025 నాటికి బకాయిసొమ్ము రూ.1,09,97,581.88 పై॥ (అక్షరాల ఒక్క కోటి తొమ్మిది లక్షల తొంభైఏడు వేల ఐదు వందల ఎనభైఒక్క రూపాయలు మరియు ఎనభైఎనిమిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: 1) (గుంటూరు యస్ఆర్ఓ లో రిజిస్ట్రర్‌కాబడిన విక్రయ దస్తావేజు నెం.20410/2006 ప్రకారం) గుంటూరు జిల్లా, విజిటియమ్- ఉడా, ఏటుకూరు గ్రామము మరియు గ్రామపంచాయతీ, డి.నెం.316/సి, 316/డి మరియు 317/సి, ప్లాట్ నెం.303 మరియు ప్లాట్ నెం.304 లోని **శ్రీమతి అడ్డగాడ వెంకాయమ్మ, భర్త : సదానందరావుకు** చెందిన 400.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునుకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన **యావదాస్తి. రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.291 మరియు 292 (68.0 అ॥), **పడమర:** 40 అ॥ వెడల్పుగల రోడ్డు (68.0 అ॥), **ఉత్తరం:** ప్లాట్ నెం.305 (53.0 అ॥), **దక్షిణం:** ప్లాట్ నెం.302 (53.0 అ॥). గుగూల్ అక్షాంశ రేఖాంశములు : 16.263776, 80.447576.

రిజర్వు ధర: రూ.23,80,000/- ధరావత్తు: రూ.2,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.24,000/-

2) (గుంటూరు యస్ఆర్ఓ లో రిజిస్ట్రర్‌కాబడిన విక్రయ దస్తావేజు నెం.20407/2006 ప్రకారం) గుంటూరు జిల్లా, విజిటియమ్- ఉడా, ఏటుకూరు గ్రామము మరియు గ్రామపంచాయతీ, డి.నెం.316/సి, 316/డి మరియు 317/సి, ప్లాట్ నెం.318 మరియు ప్లాట్ నెం.319 లోని **శ్రీ అడ్డగాడ సదానందరావు, తండ్రి : భూషయ్యకు** చెందిన 337.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునుకు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన **యావదాస్తి. రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు:** 40 అ॥ వెడల్పుగల రోడ్డు (68.0 అ॥), **పడమర:** ఇతరుల ఆస్తి (68.0 అ॥), **ఉత్తరం:** ప్లాట్ నెం.317 (44.9 అ॥), **దక్షిణం:** ప్లాట్ నెం.320 (44.3 అ॥). గుగూల్ అక్షాంశ రేఖాంశములు : 16.264040, 80.447110.

రిజర్వు ధర: రూ.20,05,150/- ధరావత్తు: రూ.2,01,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,100/-

33. ఋణగ్రహీత : 1) శ్రీ ఒడుగు సురేష్, తండ్రి : ధర్మారావు, డి.నెం.59ఎ-8/12-2, ఫ్లాట్ నెం.105, వాసవి నగర్, ఫన్‌టైమ్ క్లబ్ వెనుక, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-522007, **సహ ఋణగ్రహీత/ హామీదారు : శ్రీ ఒడుగు సాయినీల, భర్త : సురేష్,** డి.నెం.59ఎ-8/12-2, ఫ్లాట్ నెం.105, వాసవి నగర్, ఫన్‌టైమ్ క్లబ్ వెనుక, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-522007. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది..31-03-2025 నాటికి రూ.1,61,56,887.87 పై॥ (అక్షరాల ఒక్క కోటి అరవైఒక్క లక్షల యాభైఆరు వేల ఎనిమిది వందల ఎనభైఏడు రూపాయలు మరియు ఎనభైఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : (రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.924/2017 ప్రకారం) నూజివీడు, నూజివీడు యస్ఆర్ఓ లోని, మైల వరం రోడ్, గాంధీనగర్, అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు దగ్గర, రిక్రియేషన్ క్లబ్‌కు వెళ్ళు రోడ్‌కు ఎదురు, ఆర్‌యస్ నెం.135, రెవిన్యూ వార్డు నెం.12, డి.ననెం.12-264 నందు **శ్రీ ఒడుగు సురేష్, తండ్రి : ధర్మారావుకు చెందిన 506.00 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తులు గల రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు:** మునిసిపల్ రోడ్, **పడమర:** మద్దాళి శేషగిరిరావు యొక్క ఆస్తి, **ఉత్తరం:** పి. ప్రమీలా రాణి యొక్క ఆస్తి, **దక్షిణం:** సెగు రామమోహనరావు యొక్క ఆస్తి. **అక్షాంశ-రేఖాంశములు :** 16.794537, 80.840141.

రిజర్వు ధర: రూ.46,00,000/- ధరావత్తు: రూ.4,60,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.46,000/-

34. ఋణగ్రహీత(లు): 1) మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.54ఎ మరియు బి, ఐడిఎ కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521280, **2) శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్ మరియు హామీదారు), తండ్రి : వెంకటరావు,** డి.నెం.72-24-16, ధనేకులవారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-521456, **3) శ్రీమతి బోజెడ్ల నాగతేజశ్వి (డైరెక్టర్ & హామీదారు), భర్త : అశోక్ కుమార్,** డి.నెం.72-24-16, ధనేకులవారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-521456.. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది..31-12-2024 నాటికి రూ.3,60,46,118.47 పై॥ (అక్షరాల మూడు కోట్ల అరవై లక్షల నలభైఆరు వేల నూటపద్దెనిమిది రూపాయలు మరియు నల భైఏడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఎ): (ది.27-03-1996 నాటి దస్తావేజు నెం.606/1996 మరియు ది.03-01-2018 నాటి దస్తావేజు నెం.233/2018 ప్రకారం) యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఐడిఎ, కొండపల్లి మునిసిపాలిటీ, ఆర్‌యస్ నెం.45, ఫ్లాట్ నెం.54-ఎ లోని **మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్‌కు** చెందిన 1392.37 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ భూమికి సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 12 మీ॥ వెడల్పుగల రోడ్, **దక్షిణం :** ప్లాట్ నెం.54-సి, **పడమర :** ప్లాట్ నెం.54-బి, **ఉత్తరం :** 12 మీ॥ వెడల్పుగల రోడ్. **అక్షాంశ-రేఖాంశములు : 16.652509, 80.554367.**

రిజర్వు ధర: రూ.87,87,300/- ధరావత్తు: రూ.8,78,730/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.87,873/-

బి) : **(ది.27-03-1996 నాటి దస్తావేజు నెం.605/1996** ప్రకారం) యన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఐడిఎ, కొండపల్లి మునిసిపాలిటీ, ఆర్‌యస్ నెం.45, ప్లాట్ నెం.54-బి లోని **మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్‌కు** చెందిన 978.49 చ॥గ॥ల విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ భూమికి సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.54-ఎ మరియు 54-సి, **పడమర :** 12 మీ॥ వెడల్పుగల రోడ్, **ఉత్తరం :** 12 మీ॥ వెడల్పుగల రోడ్, **దక్షిణం :** ప్లాట్ నెం.54-ఇ. **అక్షాంశ-రేఖాంశములు : 16.652590, 80.554154**

రిజర్వు ధర: రూ.55,38,600/- ధరావత్తు: రూ.5,54,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.55,400/-

35. ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శంకర సాయి కాటన్ ట్రేడర్స్, డి.నెం.9-71, ఎన్‌హెచ్-5, లాల్‌పురం రోడ్, గుంటూరు, ఎ.పి-522003, **యజమాని: శ్రీ అన్నెం రమణారెడ్డి, తండ్రి: అన్నెం పెద్దిరెడ్డి,** డి.నెం.19-11-06, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజార్, గుంటూరు,ఎ.పి-522003, **2) శ్రీ అన్నెం వెంకట నాగ శివారెడ్డి, తండ్రి : రమణారెడ్డి,** డి.నెం.19-11-20, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజార్, గుంటూరు, ఎ.పి-522003, **3) శ్రీమతి మాచర్ల కాశమ్మ, భర్త : కాశయ్య,** డి.నెం.19-15-334, ఇందిర ప్రియదర్శిని కాలని, 10వ లైను, గుంటూరు, ఎ.పి-522003. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.29-11-2020 నాటికి రూ.1,98,53,557.02 పై॥ (అక్షరాల ఒక్క కోటి తొంభైఎనిమిది లక్షల యాభైమూడు వేల ఐదు వందల యాభైఏడు రూపాయలు పైసలు రెండు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఎ) గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, నల్లచెరువు సెంటర్ దగ్గర, రామ్ రహీమ్ కాలని, సైడ్ డి.నెం.68-34-1962, వార్డు నెం.22, టి.ఎస్ నెం.731 నందలి 106.80 చ॥గ॥ల విస్తీర్ణం గల **శ్రీ అన్నెం రమణారెడ్డి, తండ్రి: అన్నెం పెద్దిరెడ్డికి చెందిన** న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన ఖాళీ స్థలమునకు సంబంధించి యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఇతరుల యొక్క ప్లాట్ నెం.34; **దక్షిణం :** ఇ.చెన్నమ్మ యొక్క ఆస్తి, **పడమర :** 20అ॥ల వెడల్పు గల రోడ్డు; **ఉత్తరం :** ప్లాట్ నెం.15 & 16. గుగూల్ అక్షాంశ రేఖాంశములు : 16.281148, 80.443102.

రిజర్వు ధర: రూ.18,37,890/- ధరావత్తు: రూ.1,85,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.18,500/-

బి) గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, నల్లపాడు రోడ్డు, ఆదర్శనగర్, సమీప డి.నెం.25-16-300, కొత్త డి.నెం88-7-2955, వార్డు నెం.25, అంకిరెడ్డిపాలెం డి.నెం.118 శివకృష్ణ గ్రాండ్, మొదటి అంతస్తులోని మొత్తం 370.00 చ॥గ॥ల(బిల్డప్ ఏరియా: 1014 చ॥అ॥) లోని అవిభాజిత వాటా 37.00 చ॥గ॥ల విస్తీర్ణం గల **శ్రీ అన్నెం వెంకట నాగ శివారెడ్డి, తండ్రి : రమణారెడ్డికి చెందిన నివాస ఫ్లాట్ నెం.102** సంబంధించి న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము; **దక్షిణం:** లిఫ్ట్, మెట్లు & ఉమ్మడి వరండా, **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము. గుగూల్ అక్షాంశ రేఖాంశములు : 16.293350, 80.406300.

రిజర్వు ధర: రూ.23,27,300/- ధరావత్తు: రూ.2,35,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.23,500/-

36. ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ వరలక్ష్మి కాటన్ ట్రేడర్స్, డి.నెం.2-12-102, స్థంబాల గరువు, రాజ్యలక్ష్మీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, **1ఎ) శ్రీ ఉప్పు సత్యనారాయణ (యజమాని), కేరాఫ్ మెస్సర్స్ శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్ (టియమ్‌సి),** డి.నెం.8-229, ఏటుకూరు బైపాస్, యన్‌హెచ్-5, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, **సహ ఋణగ్రహీత/ హామీదారు : 2ఎ) శ్రీ సవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్, తండ్రి : మస్తాన్ రావు,** డి.నెం.7-18-39, 7/4 శ్రీ నగర్ కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002, **2బి) శ్రీ ఉప్పు మహేష్, తండ్రి : శంకరరావు,** ఫ్లాట్ నెం.14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లైను, బృందావన్ గార్డెన్స్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది..31-03-2025 నాటికి రూ.3,63,41,749.93 పై॥ (అక్షరాల మూడు కోట్ల అరవైమూడు లక్షల నలభైఒక్క వేల ఏడు వందల నలభైతొమ్మిది రూపాయలు మరియు తొంభైమూడు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : (ది.05-07-2006 నాటి రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.9281/2006 ప్రకారం) గుంటూరు, గోరంట్ల, ట్రిబుల్ ఎక్స్ సోప్ కంపెనీ క్వార్టర్స్ దగ్గర, గోరంట్ల లోని డి.నెం.381, ప్లాట్ నెం.1 లోని **శ్రీ సవరం వెంకట సత్యనారాయణ ప్రసాద్‌కు చెందిన 1263 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇండస్ట్రీయల్ భూమి మరియు బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు:** రావెల మత్తయ్య యొక్క ఆస్తి, **పడమర :** తాడి పెద ఆదెయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, **ఉత్తరం :** ప్లాట్ నెం.2, ప్లాట్ నెం.12 మరియు 20 అ॥ల వెడల్పుగల రోడ్డు, **దక్షిణం :** యు. పెద వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి. గుగూల్ అక్షాంశరేఖాంశములు : 16.343410, 80.448500

రిజర్వు ధర: రూ.1,39,59,125/- ధరావత్తు: రూ.14,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,40,000/-

37. ఋణగ్రహీతలు : మెసర్స్ వెంకటలక్ష్మి ఆగ్రో ప్రోడక్ట్స్, శ్రీ ఘంటా శ్రీనివాసరావు, తండ్రి: జగన్నాధరావు (యజమాని), ఫ్లాట్ నెం. 203, మౌర్యా క్లాసిక్, 1వ వీధి, శ్యామలా నగర్, గుంటూరు, ఎ.పి-522006. **సహ-ఋణగ్రహీత/హామీదారు : 2ఎ) శ్రీ ఘంటా శ్రీనివాసరావు, తండ్రి: జగన్నాధరావు,** ఫ్లాట్ నెం.203, మౌర్యా క్లాసిక్, 1వ లైను, శ్యామలా నగర్, గుంటూరు, ఎ.పి-522006. **2బి) శ్రీమతి ఘంటా తిరుపతమ్మ, భర్త: జగన్నాధరావు,** డి.నెం. 4-304, 1వ వీధి, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి-522616. **2సి) శ్రీ ఘంటా కిషోర్ బాబు, తండ్రి: జగన్నాధరావు,** డి.నెం. 4-304, 1వ వీధి, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి-522616. **2డి) శ్రీమతి తేలప్రోలు భాగ్యలక్ష్మి, తండ్రి: జగన్నాధరావు,** డి.నెం. 4-304, 1వ వీధి, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి-522616. **2ఇ) శ్రీమతి ఘంటా సాయి దివ్య, భర్త: శ్రీనివాసరావు,** ఫ్లాట్ నెం. 203, మౌర్యా క్లాసిక్, 1వ వీధి, శ్యామలా నగర్, గుంటూరు, ఎ.పి-522006. **2ఎఫ్) మెసర్స్ తిరుమల తైనీ ఆయిల్ మిల్స్, తరుపున లేటు శ్రీ ఘంటా జగన్నాధరావు తరుపున వారి చట్టబద్ధమైన వారసులు మరియు శ్రీమతి ఘంటా తిరుపతమ్మ,** డి.నెం. 4-304, 1వ వీధి, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి-522616. **2జి) మరణించిన లేటు ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్య ఎస్టేట్ తరుపున చట్టబద్ధమైన వారసులు మరియు ఇతరులు.** డి.నెం.4-304, 1వ వీధి, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి-522616. **అధీకృత అధికారి ఫోన్: 9573621034.**

బకాయి మొత్తం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిసొమ్ము ది.29.11.2020 నాటికి రూ.6,57,44,959.95 పై॥ (అక్షరాల ఆరు కోట్ల యాభై ఏడు లక్షల నలభై నాలుగు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మరియు పైసలు తొంభై ఐదు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ది.31-01-2019 నాటి నోటిఫికేషన్ ఆర్.సి. నెం.66/2019-ఇ5 ప్రకారం ఆస్తి నెం.2 నిషేదిత ఆస్తుల జాబితాలో కలదు.
నరసరావుపేట, ప్రిన్సిపల్ జడ్జ్ కోర్టువారిచే జారీ చేయబడిన ఓ.ఎస్.నెం.243/2018 ప్రకారం ఆస్తి నెం.3 నిషేదిత ఆస్తుల జాబితాలో కలదు.
ది.01-02-2019 నాటి నోటిఫికేషన్ ఆర్.సి. నెం.66/2019-ఇ5 ప్రకారం ఆస్తి నెం.4 నిషేదిత ఆస్తుల జాబితాలో కలదు.
ది.01-02-2019 నాటి నోటిఫికేషన్ ఆర్.సి. నెం.66/2019-ఇ5 ప్రకారం ఆస్తి నెం.5 నిషేదిత ఆస్తుల జాబితాలో కలదు.

ఆస్తి వివరములు : 1) (ది.04-04-1974 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1788/1974 మరియు ది.04-04-1974 నాటి 1785/1974 ప్రకారం) ఈ ఆస్తి ఉంది. ఎ.పి, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటి, కెనరాబ్యాంక్ దగ్గర, బాలాజీ నిలయం ఎదురు, పండరీపురం, 1వ లైను, డి.నెం.4-304. ఆర్.ఎస్ నెం. 146 నందలి **శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్య** పేరుతో గల 363.00 (121+242) చ.గ.ల విస్తీర్ణంలోని నివాస ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఐటెం నెం.1ఎ : ది.04.04.1974 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1785/1975 యొక్క హద్దులు: తూర్పు:** సర్కార్ రోడ్, **పడమర:** సర్కార్ రోడ్, **ఉత్తరం:** సొంత ఆస్తి, **దక్షిణం:** సొంత ఆస్తి. **విస్తీర్ణం: 242.00 చ.గ.లు. ఐటెం నెం.1బి : ది.04-04-1974 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1788/1974** ప్రకారం **హద్దులు: తూర్పు:** సర్కార్ రోడ్, **పడమర:** సర్కార్ రోడ్, **ఉత్తరం:** సొంత ఆస్తి, **దక్షిణం:** సి. రోశయ్య మరియు ఇతరుల ఆస్తి. **విస్తీర్ణం: 121.00 చ.గ.లు, (మొత్తం విస్తీర్ణం : 363.00 చ.గ.లు) గుగూల్ కోఆర్డినేట్స్: 16.092040, 80.163530.**

రిజర్వు ధర: రూ. 1,11,88,125/- ధరావత్తు: రూ.11,19,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,11,900/-

2) (ది.27.05.2011 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.2009/2011 ప్రకారం) ఎ.పి, గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు గ్రామం మరియు పంచాయతి, సమీప డి.నెం.11-146, కొర్నెపాడు శివారు యొక్క ఆర్.ఎస్ నెం.611 & 611/1 నందలి **శ్రీమతి ఘంటా సాయిదివ్య, భర్త: శ్రీనివాసరావుకు చెందిన** 1016.80 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **తూర్పు:** నాగరత్తమ్మకు యొక్క ఆస్తి, **పడమర:** అవ్వారు వెంకటరావు యొక్క ఆస్తి, **ఉత్తరం:** 4 గజాల వెడల్పు గల బజార్, **దక్షిణం:** కె.చిన సాంబయ్య యొక్క ఆస్తి. **గుగూల్ కోఆర్డినేట్స్: 16.235570, 80.428910.**

రిజర్వు ధర: రూ. 31,09,300/- ధరావత్తు: రూ.3,11,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.31,100/-

3) (ది.22-01-1987 నాటి విక్రయ దస్తావేజు నెం.487/1987 ప్రకారం) ఎ.పి, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, గణేశ్వరిపాలెం, మెయిన్ రోడ్, వాటర్ ట్యాంక్ దగ్గర, కుక్కపల్లివారిపాలెం గ్రామం, ఆర్ఎస్ నెం.204 నందలి **శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్య** పేరుతో గల ఎ.0.50 సెంట్లు లేదా 2420.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలములో ఆమోదించబడిన ప్లాన్ లేకుండా నిర్మించిన పాత పెంకుటింటికి సంబంధించిన న్యాయ సమ్మతంగా తనఖావుంచబడిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సర్కార్ రోడ్, **పడమర:** అమ్మకందారు యొక్క ఆస్తి, **ఉత్తరం:** కూనిశెట్టి పూర్ణచంద్రరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** గుజ్జుల వెంకటరెడ్డి యొక్క ఆస్తి. **గుగల్ కోఆర్డినేట్స్: 16.104920, 80.241280**

రిజర్వు ధర: రూ. 37,02,600/- ధరావత్తు: రూ.3,71,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.37,100/-

4) (ది.17-12-1988 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3091/1988 మరియు ది.24-11-1983 నాటి 3243/1983 ప్రకారం) ఎపి, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, కోటప్పకొండ రోడ్, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, యడవల్లి గ్రామం మరియు పంచాయతి లోని ఆర్ఎస్ నెం. 247-ఎ, 208బి & 219 నందలి **మెసర్స్ తిరుమల తైని ఆయిల్ మిల్స్ తరుపున శ్రీ ఘంటా తిరుపతమ్మ, భర్త: జగన్నాధరావు మరియు శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్యకు చెందిన** 3485 చ.గ.లు (2904.00 చ॥గ॥లు + 581.00 చ.గ.లు) విస్తీర్ణంలోని నివాస స్థలము మరియు అందులో ఆమోదించబడని ప్రణాళిక లేకుండా నిర్మించిన పాత షెడ్‌లకు సంబంధించిన న్యాయసమ్మతంగా తనఖావుంచిన యావదాస్తి. **ఐటెం నెం. 4ఎ: తేది: 24.11.1983 నాటి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 3243/1983 ప్రకారం హద్దులు: తూర్పు:** జవ్వాజి కోటయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, **పడమర:** జవ్వాజి కోటయ్య యొక్క ఆస్తి, **ఉత్తరం:** బజార్, **దక్షిణం:** వారణాసి నరసింహరావు & జూపుడి కృష్ణమూర్తి యొక్క ఆస్తి. **విస్తీర్ణం: ఎ. 0.60 సెంట్లు లేదా 2904.00 చ॥గ॥లు. ఐటెం నెం. 4బి: తేది: 17.12.1988 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3091/1988 ప్రకారం హద్దులు: తూర్పు :** అమ్మకందారు యొక్క ఆస్తి, **పడమర:** 20 లింకుల మార్గము, **ఉత్తరం:** జవ్వాజి వెంకటేశ్వర్లు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **దక్షిణం:** అమ్మకందారు యొక్క ఆస్తి. **విస్తీర్ణం: 581.00 చ॥గ॥లు, (మొత్తం విస్తీర్ణం : 3485 చ.గ.లు). గుగూల్ కోఆర్డినేట్స్: 16.098120, 80.068160.**

రిజర్వు ధర: రూ.71,60,400/- ధరావత్తు: రూ.7,17,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.71,700/-

5) ఎ.పి. పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, కోటప్పకొండ రోడ్, ఎన్‌టి.ఆర్ విగ్రహం దగ్గర, టొబాకో గోడౌన్ ప్రక్కన, యడవల్లి గ్రామం మరియు పంచాయతి, ఆర్ఎస్ నెం. 220/2, 247/ఎ,బి & సి2 నందు **శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి: మస్తానయ్యనకు** చెందిన ఎ.2.50 సెంట్లు (ఎ.1.67 సెంట్లు+ఎ.0.58 సెంట్లు+ఎ.0.25 సెంట్లు) విస్తీర్ణంలోని నివాస స్థలమునకు సంబంధించిన న్యాయసమ్మతంగా తనఖావుంచిన యావదాస్తి. **ఐటెం నెం 5ఎ: తేది 20-07-1987 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1283/1987 ప్రకారం ఆస్తికి హద్దులు: తూర్పు:** ధూపిశెట్టి గోపయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** ఆర్ఎస్ నెం. 220/సి2, **ఉత్తరం:** వెలగశెట్టి రాఘవయ్య ఆస్తి, **దక్షిణం:** ఆర్ఎస్ నెం.247/2, **విస్తీర్ణం: ఎ.1.67 సెంట్లు. ఐటెం నెం. 5బి: తేది: 20.07.1987 రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 1283/1987 ప్రకారం ఆస్తికి హద్దులు: తూర్పు:** ధూపిశెట్టి గోపయ్య మరియు ఇతరులు ఆస్తి, **పడమర:** ఆకుల వెంకటేశ్వర్లు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఆర్ఎస్ నెం. 247/ఎ, **దక్షిణం:** డొంక. **విస్తీర్ణం 0.58 సెంట్లు. ఐటెం నెం. 5సి: తేది 20.07.1987 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1283/1987 ప్రకారం ఆస్తికి హద్దులు: తూర్పు:** ధూపిశెట్టి గోపయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** బి. చంద్రయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, **ఉత్తరం:** వెలగశెట్టి రాఘవయ్య ఆస్తి, **దక్షిణం:** బి. ఏడుకొండలు మరియు ఇతరుల యొక్క ఆస్తి. **విస్తీర్ణం: ఎ.0.25 సెంట్లు, (మొత్తం విస్తీర్ణం: ఎ.2.50 సెంట్లు), గుగూల్ కోఆర్డినేట్స్: 16.098120, 80.068160.**

రిజర్వు ధర: రూ.1,02,74,375/- ధరావత్తు: రూ.10,27,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,02,750/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID : arb.vijayawada@unionbankofindia.bank** లతో సంప్రదించవచ్చు.

ప్రదేశం : విజయవాడ,
తేది : 11-12-2025.

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

జీవన సౌరభం

ఓడిపోతాననే భయంతో ముందుకు సాగని వ్యక్తి జీవితంలో ఎప్పటికీ విజయం సాధించలేడు.

మీకోసం

నెయ్యి కరగబెట్టినప్పుడు గిన్నె అడుగుభాగంలో పేరుకుపోయిన జిడ్డు వదలాలంటే ఆ గిన్నెలో కొంచెం నీళ్లు ఒక చెంచా సోడా ఉప్పు వేసి ఐదు నిమిషాలు బాగా మరగబెడితే జిడ్డు త్వరగా వదులుతుంది.

ఆ స్వాగతం గొప్ప మధురానుభూతి!

హాయ్ ఫ్రెండ్స్;

స్కేటింగ్ అంటే నాకెంతో ఇష్టం. అందులోనూ రోలర్ స్కేటింగ్ అంటే మరింత ఇష్టం. ఆ ఇష్టంతోనే గత కొన్నేళ్లుగా నిరంతరం కష్టపడుతూ సాధన చేస్తున్నా. మా కోచ్ కబీర్ ఎంతో ప్రోత్సహిస్తున్నారు. విజయవాడ రాజీవ్‌గాంధీ పార్కులో నా శిక్షణ ఎంతో ఉత్సాహంగా కొనసాగిస్తున్నా. కోచ్ ఇస్తున్న ప్రోత్సాహంతోనే నిపుణత సాధిస్తున్నా. ఇప్పటికే డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించా. కేంద్రప్రభుత్వ క్రీడలు, యువజన సర్వీసుల శాఖతోపాటుగా స్పోర్ట్స్ అథార్టీ ఆఫ్ ఇండియా, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో ఇటీవల జరిగిన 63వ నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిఫ్–2025లో నాకు సిల్వర్‌మెడల్ లభించింది. పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి. పంజాబ్ ప్రథమ, ఆంధ్రప్రదేశ్ ద్వితీయస్థానం, తమిళనాడు తృతీయస్థానంలో నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ తరపున మంచి ప్రతిభ కనబర్చినందుకు నేను సిల్వర్‌మెడల్‌ను అందుకున్నా. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతి పొందినందుకుగాను నా తోటి మిత్రులు ఎంతగానో అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ లకిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఎంతో ఘనంగా నన్ను సత్కరించారు. నా తల్లిదండ్రులు రామిశెట్టి సుబ్బారావు, హేమలతలను కూడా సత్కరించారు. నా తోటి మిత్రులు, బంధువులు, కుటుంబసభ్యులు దారిపొడవునా నా పై పూలు చల్లుతూ ఘన స్వాగతం పలకటం జీవితంలో మరపురాని సంఘటన. పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంతోషాన్ని వ్యక్తంచేశారు. అమ్మమ్మ తాతయ్యలు వెజ్జు రమణ, నాగేశ్వరరావు వెన్నుతట్టి ప్రోత్సహించారు. భవిష్యత్‌లో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తా.

– రామిశెట్టి హస్వంత్ దీపక్,
9వ తరగతి,
కృష్ణ చైతన్య స్కూలు,
కృష్ణలంక, విజయవాడ.

లెక్క తేల్చండి



చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 78

నేను గీసిన బొమ్మ



షేక్ పర్వీన్,
6వ తరగతి,
ఎం.పి.యు.పి.స్కూలు,
పి.నైనవరం
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వాళ్ల పేరు వారి ఊరి కోసం ...

ఊరంటే.. మనుషులు మాత్రమే కాదు.. వాళ్లు గౌరవంగా నివసించే పరిస్థితులు. బడి, తిండి, ఉపాధి, రోడ్లు, నీళ్లు, ఆస్పత్రి.. ఇలా ప్రతి ఒక్క అవసరం తీర్చే వెసులుబాటు. కానీ ఈ దేశంలో ఈ వసతులేవీ లేకుండా ఉన్న ఊళ్లు ఎన్నో.. వాటి ఆనవాళ్లు ఎవరికీ కనిపించవు. ఆ ఊరి వాళ్లకి మాత్రమే అవి పరిమితం. ఆ హద్దులు దాటి, ఊరికి రోడ్లు వేయించాలంటే, బడిని నిర్మించాలంటే, ఆస్పత్రిని ఏర్పాటుచేయాలంటే.. ఎవరికి సాధ్యం? అధికారుల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోయిన సందర్భాలు కోకొల్లలు. ఆదేశాలు రాలేదని నీళ్లు నమిలే పెద్దలు ప్రతి చోటా కనిపిస్తారు. అయితే ఈ కుంటిసాకులకి ఆస్కారం లేకుండా, ఉన్నఫలానా గంటలు, రోజుల వ్యవధిలో ఊరికి రోడ్లు వేయించారు ఈ యువతులు. తమ ప్రతిభతో రాణించిన ఈ మట్టిలో మాణిక్యాలు తమ విజయం పేరు కోసం కాదని, ఊరు కోసమని చాటిచెప్పారు. ఇటీవల మన రాష్ట్రానికి చెందిన పారా క్రికెటర్లు పాలక ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులు, గతంలో గాయని పార్వతి అభ్యర్థన ఊరి పరిస్థితిని పదే పదే మన కళ్లముందు ఉంచుతోంది.

కరుణకుమారి

చూపు కనబడడం లేదని కలలు కనడం మానలేదు. వైకల్యం ఉందని వెనుకడుగు వేయలేదు. కలబడింది. నిలబడింది. ప్రపంచమంతా శభాష్ అనిపించుకునేంత ఎత్తుకు ఎదిగింది పారా క్రికెటర్ దీపిక. ప్రపంచకప్ అంధుల తొలి టీ–20 క్రికెట్ కప్‌కి సారథ్యం వహించి చరిత్రలో తన పేరుని చిరస్థాయిగా లిఖించుకుంది. సత్యసాయి జిల్లా హేమావత్ పంచాయతీ, తంబలహట్టి తండాకి చెందిన దీపిక పుట్టుకతో అంధురాలు కాకపోయినా, అనుకోని ప్రమాదంలో చూపుకోల్పోయింది.

నాకు ఒక కన్ను ఉంది చాలు..

చికిత్స చేస్తే చూపు మెరుగవుతుందని చెప్పినా వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబం తనది. బిడ్డ కోసం నాన్న అప్పులు చేస్తుంటే తట్టుకోలేని దీపిక, 'నాన్న ఈ ప్రపంచంలో రెండు కళ్లు లేని వాళ్లు చాలామంది ఉన్నారు. నాకు ఒక కన్ను వుంది. అది చాలు. నా కోసం నువ్వు ఎక్కడా అప్పు చేయవద్దు' అని చెప్పింది. కుటుంబం కోసం ఇంతలా ఆలోచించే దీపిక తన ఊరు గురించి ఇలా చెప్పింది.

'మా ఊరు కరువు ప్రాంతం. నీళ్లు కూడా దొరకవు. పంటలు పండవు. అమ్మమ్మ ఊర్లో నీళ్లు ఉంటాయని నాన్న అక్కడ వ్యవసాయం చేసేవారు. అప్పుల వాళ్లకి భయపడి ఊళ్లో ఉన్న మమ్మల్ని చూడడానికి నాన్న, అర్ధరాత్రి 12, 1 గంట ప్రాంతంలో వచ్చేవాడు. వర్షం వచ్చినప్పుడు ఇల్లంతా కురిసేది. నీళ్లు పడని చోట మమ్మల్ని పడుకోబెట్టి అమ్మ మేల్కొని ఉండేది. మా కోసం అమ్మ చాలా కష్టపడింది. రోజు కూలీ చేసింది. ఒంట్లో బాగోకపోయినా వెళ్లేది. ఇంట్లో ఉండమన్నా ఉండేది కాదు. 'పనికి వెళ్లకపోతే మనకి తిండి ఎవరు పెడతారు? అనేది. నాకు ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. నాన్న అప్పులు చేయడంతో అవి తీర్చాలని చిన్న వయసులోనే వాళ్లు చదువు మానేసి బెంగుళూరు ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు' అని రెండు రోజుల క్రితం మాట్లాడుతున్నప్పుడు కూడా దీపిక కళ్లు అదేపనిగా వర్షించాయి.

పార్వతి

ఊళ్లో చదువుకునే అవకాశం లేక..

ఊళ్లో ఉపాధి లేక, చదువుకునే అవకాశం లేక, దీపిక కర్నాటక సరిహద్దు గ్రామం అమ్మమ్మ ఊరికి వెళ్లింది. అక్కడే తన విద్యాభ్యాసం కొనసాగించింది. 'తినడానికి తిండైనా దొరుకుతుందని అమ్మ అక్కడకి పంపించింది' అని చెప్పిన దీపికకి వైకల్యం కారణంగా చిన్నప్పుడు స్నేహితులు తనకి దూరంగా ఉండేవారు. ఆడుకోవడానికి వెళ్లినప్పుడు 'నువ్వు గుడ్డిదానివి. మాతో ఆడకు' అనేవారు అని దీపిక గుర్తుచేసుకుంది.

ఇన్ని కష్టాలు పడిన దీపిక కర్నాటక క్రికెట్ టీమ్‌కి సెలక్ట్ అయినప్పుడు బెంగుళూరు వెళ్లడానికి వేసుకోవడానికి మంచి బట్టలు కూడా లేవు. 'ఊళ్లో ఉంటే చినిగిపోయిన బట్టలైనా వేసుకోవచ్చు. మా నాన్న దగ్గర రూ.500 కూడా లేవు. కొత్త బట్టలు ఎక్కడి నుండి వస్తాయి? అందుకే అమ్మానాన్న సెలక్షన్‌కి వెళ్లొద్దని చెప్పిన'ట్లు దీపిక గుర్తుచేసుకుంది.

మా ఊరికి రోడ్డు లేదు.. లైటు లేదు..

మ్యాచ్ ఆడితే వచ్చే డబ్బులతోనే ఇప్పటికీ దీపిక కుటుంబం జీవిస్తోంది. 'చిన్నప్పుడు ఆకలి తట్టుకోలేక నేను, తమ్ముళ్లు ఊరంతా తిరిగేవాళ్లం. రోడ్డు మీద పడేసిన కుళ్లిపోయిన, మిగిలిపోయిన పళ్లు, కూరగాయలు తీసుకుని పాడై పోయినదాన్ని తీసేసి తినేవాళ్లం' అని తన దయనీయ పరిస్థితిని చెబుతూనే 'మా ఊరికి రోడ్డు లేదు, లైటు లేదు పేరుకే అది ఊరు' అని చెబుతూ ఏడ్చేసింది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినా అమ్మానాన్న కూలి పనికి వెళ్తున్నారు. మాకు అది తప్ప వేరే అవకాశం లేదు. ఇప్పుడు మేము వరల్డ్ కప్ గెలిచాక అందరూ బాగా స్పందిస్తున్నారు. ఊరి గురించి నేను అడిగిన రోడ్లు, లైట్లు వేయిస్తా' అన్నారు. ఇప్పుడు నాకు చాలా సంతోషంగా ఉంది. నా ఆనందం నా టీమ్‌లో ఉన్న క్రికెటర్లు అందరికీ కావాలి. వాళ్ల కుటుంబాలు, ఆ ఊళ్లు బాగుపడాలి' అని దీపిక ఆశాభావం వ్యక్తం చేసింది.

ఇల్లంతా వానే..

అల్లూరి సీతారామరాజు జిల్లా వంతలమామిడి గ్రామానికి చెందిన పారా క్రికెటర్ పంగి కరుణకుమారిది కూడా నిరుపేద కుటుంబం. అమ్మానాన్న కూలి చేసి తెచ్చే నాలుగైదు వందల రూపాయలే ఐదుగురు సభ్యులున్న ఆ కుటుంబానికి ఆధారం. కూలి పనులు లేనప్పుడు అడవిలో దొరికే పుల్లలు, కట్టెలు అమ్ముకుని పొట్ట నింపుకోవాలి. వర్షాకాలం వస్తే ఇల్లంతా వాన. చలికి తట్టుకోలేక అవస్థలు పడేవారు. ఈ పరిస్థితుల నుండే కరుణకుమారి అంతర్జాతీయ స్థాయిలో ఆడి ప్రతిభ చూపింది. ఆట గెలిచి వచ్చిన తనకి ప్రజలు నీరాజనాలు పట్టారు. అయితే అవేవీ తనని ఊరడించలేదు. తన కన్నీళ్లని ఆపలేదు. అందుకే తన ఇంటిని, ఊరిని బాగు చేయమని పాలకులని అభ్యర్థించింది. కరుణ గెలుపు ఇప్పుడు తన ఇంటికే కాదు, ఊరికీ వెలుగు తీసుకొచ్చింది.

దీపిక

పాట పాడింది.. బస్సు తీసుకొచ్చింది

2022లో 'జీ సరిగమప'లో పాట పాడి ఊరికి బస్సు అడిగిన గాయని పార్వతి గుర్తుందా! ఆ రోజు 'ఊరంతా వెన్నెల.. మనసంతా చీకటి..' అంటూ తన మధుర గాత్రంతో పాట పాడిన ఆమెని సంగీత దర్శకుడు కోటి 'నీకు ఏది కావాలో అడుగు' అని అనేసరికి క్షణం ఆలస్యం చేయకుండా 'మా ఊరికి బస్సు వేయించండి సారూ' అని అడిగింది. ఆ ఒక్క మాటతో ఇప్పుడు ఆ ఊరికి బస్సు వచ్చింది. కర్నూలు జిల్లా డోన్‌లో లక్కవరం గ్రామం ఆమెది. హైస్కూలు కోసం పిల్లలు 10 కి.మీ.కు పైగా ప్రయాణించాలి. కళాశాలంటే 25 కి.మీ. దూరంలోని డోన్ వెళ్లాలి. ఆ రోడ్లు అధ్వానంగా ఉండటంతో బస్సులు తిరగవు. ఆ దారిలో ప్రయాణించే వారిని సాయమడిగి వెళ్లే వాళ్లే ఎక్కువ. పార్వతి కూడా ఇలాంటి పరిస్థితుల్లోనే ఇంటర్ చదివింది. అయితే తనను అన్నయ్యలు తీసుకెళ్లే వాళ్లు. తిరుపతిలో చదివేటప్పుడు.. సమయానికి రైలు అందుకోలేక ఇబ్బందిపడ్డ సందర్భాలెన్నో. ఒక్కోసారి రైల్వే స్టేషన్‌లోనే పడుకొని మరుసటి రోజు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. అందుకే తను పడ్డ కష్టం, మరే విద్యార్థీ పడొద్దని ఈ కోరికను కోరింది. ఆమె మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యి అప్పటి ఏపీ రవాణా మంత్రి వరకు చేరింది. ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పార్వతి కోరిక మేరకు వెంటనే బస్సు సర్వీసులు నడపడం ప్రారంభించారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలైనా ఊళ్లు బాగుపడాలంటే ఇలాంటి మట్టిలో మాణిక్యాలు తమ కన్నీళ్లని, కష్టాలని ప్రపంచం ముందు ఏకరువు పెట్టాలా? ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల లేమి, కనీస అవసరాలు లేని ఊళ్ల పరిస్థితి ఇంకెంతమంది ఆణిముత్యాలని ప్రపంచానికి కనబడనీయకుండా చేస్తుందో!

వెంకీ కుడుముల నిర్మాతగా..



డైరెక్టర్ వెంకీ కుడుముల నిర్మాతగా మారి Newguyintown హ్యాష్ ట్యాగ్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాతో కొత్త వ్యక్తి హీరోగా డెబ్యూ ఇస్తున్నారు. అతడెవరనేది మాత్రం చిత్రబృందం సస్పెన్స్‌లో పెట్టింది. వెంకీ కుడుముల లాంచ్ చేసిన What Next Entertainments బ్యానర్‌లో ఈ సినిమా రాబోతుంది. మలయాళ నటి అనస్వర రాజన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి రాజ మహదేవన్ సినిమాటోగ్రాఫర్. న్యూ ఏజ్ ప్రాజెక్ట్ డ్రామా నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో కొత్త నటీనటులతోపాటు పాపులర్ యాక్టర్లు నటించనున్నారని సమాచారం. ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ నేడు లాంచ్ చేయనున్నారు.

'మ్యాజిక్ మూవ్‌మెంట్స్' టైటిల్ విడుదల

తల్లాడ సాయికృష్ణ కథానాయకుడిగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'మ్యాజిక్ మూవ్‌మెంట్స్' (మీరు అనుకున్నది కాదు). ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు కె.దశరథ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫిలిమ్స్ బ్యానర్స్‌పై తల్లాడ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. వెంకట్ దుగ్గిరెడ్డి సహ నిర్మాత. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న 'మ్యాజిక్ మూవ్‌మెంట్స్' (మీరు అనుకున్నది కాదు) సినిమా టైటిట్ లాంచింగ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. డిపిఒ సతీష్‌రెడ్డి, డాక్టర్ ఎఎంఆర్, సహ నిర్మాత వెంకట్ దుగ్గిరెడ్డి, నిర్మాత తల్లాడ వెంకన్న, హీరోయిన్ ఏకాదంతాయ సిరి, నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల, హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ, చిత్ర సమర్పకులు దశరథ్‌లు మాట్లాడారు. 'ఈ సినిమాలో థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఆకట్టుకుంటాయి. కుటుంబ కథాచిత్రంగా నిలుస్తుందనే నమ్మకంతో ఉన్నాం. ఖచ్చితంగా అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది' అని అన్నారు.

పోస్ట్ ప్రొడక్షన్స్‌లో 'రీబూట్'

ఈదర టాకీస్ బ్యానర్‌పై కనపర్తి రత్నాకర్ దర్శకత్వంలో నిర్మాత ఈదర వెంకట పూర్ణచంద్ నిర్మించిన చిత్రం 'రీబూట్'. వసంత యామిని, సునీత, దేవి తేజస్వి, శేఖర్, సోమేష్, వెంకట్, అయినాల మల్లేశ్వరరావు, మధుకర్ తదితరులు తారాగణం. పెండింగ్ పార్ట్‌ను పూర్తిచేసిన చిత్ర యూనిట్ ప్యాచ్ వర్కులను సైతం పూర్తిచేసింది. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ వర్కు పనులు జరుగుతున్నాయి. మరోవైపు డబ్బింగ్ కూడా జరుగుతోంది. 'నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఈ సినిమా ఉంటుంది. సైబర్ ప్రమాదాన్ని పట్టిచూపుతుంది. సమాజానికి మంచి సందేశాత్మకంగా మా చిత్రం ఉంటుంది' అని దర్శకుడు కనపర్తి రత్నాకర్ తెలిపారు.

'దండోరా' టైటిల్ సాంగ్ విడుదల

శివాజీ నటించిన 'దండోరా' మూవీ టైటిల్ సాంగ్ శనివారం విడుదలైంది. మార్క్ కె రాబిన్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమాలోని, ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. ఆంథోని దాసన్, మార్క్ కె.రాబిన్ పాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల బాధలను తెలియజేసేలా ఈ పాట సాగింది. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న ఈ చిత్రంలో నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి తదితరులు నటించారు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



25న 'బ్యాడ్ గాళ్స్'

'30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమా డైరెక్టర్ ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష, రోహన్ సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం క్రిస్మస్ పండగ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'మా 'బ్యాడ్ గాళ్స్' పూర్తి ఎంటర్టైనర్ చిత్రం. జాతి రత్నాలు, మ్యాడ్ లాంటి హిలేరియస్ చిత్రాలు అమ్మాయిలు చేస్తే ఎలా ఉంటుందో అలాంటి చిత్రం మా 'బ్యాడ్ గాళ్స్'. సినిమా చాలా బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను. మా చిత్రాన్ని క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నాం. ఇది మంచి ఎంటర్టైనర్ చిత్రం. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. చంద్ర బోస్ లిరిక్స్ అందించారు.

రేవంత్ × మెస్సీ

- ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ ఫ్రెండ్లీ మ్యాచ్
- పోలీసులు భారీ బందోబస్తు

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా శనివారం రాత్రి ఉప్పల్ స్టేడియంలో 'గోట్ కప్' పేరుతో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున మైదానంలో దిగిన సిఎం రేవంత్‌రెడ్డి వచ్చీ రావడంతోనే తొలి గోల్ కొట్టారు. మెస్సీ రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరుజట్లతో కలిసి మెస్సీ, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సీ.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు. శనివారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి శంషాబాద్ విమానాశ్రయంలో సిఎం రేవంత్ స్వాగతం పలికారు. అక్కడ నుంచి రాహుల్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. సాయంత్రం వరకు అక్కడే విశ్రాంతి తీసుకుని రాత్రి 7.30గంటలకు ఉప్పల్ స్టేడియానికి చేరుకున్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ వచ్చిన అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీకి శంషాబాద్ విమానాశ్రయం వద్ద అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మెస్సీ బృందం ఉప్పల్ స్టేడియానికి చేరుకుంది. మెస్సీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. కోల్‌కతాలో ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు బందోబస్తు పెంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తపడ్డారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లోనే బసచేసిన మెస్సీ బృందం ఆదివారం ఉదయం ముంబయికి బయల్దేరి వెళ్లనుంది.

గిల్, సూర్యకుమార్ రాణిస్తేనే...

నేడు దక్షిణాఫ్రికాతో మూడో టి20
దూబే స్థానంలో సంజుకు చోటు
రాత్రి 7.00గం॥లకు

ధర్మశాల: ఐదు టి20ల సిరీస్‌లో భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య ధర్మశాల వేదికగా ఆదివారం మూడో టి20 జరగనుంది. తొలి రెండు టి20ల్లో ఇరుజట్లు ఒక్కో మ్యాచ్ గెలిచి 1–1తో సమంగా ఉన్నాయి. ఈ క్రమంలో మూడు టి20లో గెలిచిన జట్టు సిరీస్ ఆధిక్యతలో నిలవనుంది. వచ్చే ఏడాది ప్రారం భంలోటి20 ప్రపంచకప్ ఉన్న క్రమంలో టీమిం డియా పటిష్ట జట్టును సిద్ధం చేసుకోవా ల్సిన పరిస్థితి. ముఖ్యంగా ఓపెనర్ శుభ్‌మన్ గిల్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్‌లో వైఫల్యం అభిమానులను కలచివేస్తోంది. మూడో టి20 జరిగే హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల మైదానంలో రాత్రిపూట మంచు దట్టంగా కురిచే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఛేదనకు దిగే జట్టు పరుగులు రాబట్టాలంటే కష్టపడాల్సిందే. దాదాపు 1500మీ. ఎత్తులో ఉన్న హిమాచల్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌పిసిఎ) స్టేడియంలో రాత్రిపూట మ్యాచ్ యుద్ధభూమిని తలపిస్తుంది.

అందరి దృష్టి గిల్, సూర్యకుమార్‌పైనే...

టి20ల్లో శుభ్‌మన్ గిల్ చోటు ప్రమాదంలో పడింది. ఈ ఫార్మాట్‌లో అతడు ఆశించిన స్థాయిలో రాబట్టలేకపోతున్నాడు. గత రెండు టి20ల్లో అతడు చేసిన పరుగులు 4(4 + 0). ఇక కెప్టెన్ సూర్యకుమార్ పరిస్థితి కూడా ఏమంత బాగోలేదు. కెప్టెన్ కాకముందు ఈ ఫార్మాట్‌లో పరుగులు వరద పారించిన అతడు.. కెప్టెన్ అయ్యాక ఘోరంగా విఫమవుతున్నాడు. టీమిండియాకు ఊరటనిచ్చే అంశమేమిటంటే అతడు సారథ్యం వహించిన 6 సిరీస్‌లలో టీమిండియా ఒక్క సిరీస్‌నూ చేజార్చుకోలేదు. దీంతో అతడు కేవలం టాస్‌కి మాత్రమే పరిమితమౌతున్నాడని మాజీ క్రికెటర్, విశ్లేషకుడు ఆకాశ్ చోప్రా చురక అంటించాడు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు టి20ల్లోనూ సూర్యకుమార్ చేసింది 17(12 + 5) పరుగులే. దీంతో వీరిద్దరి ప్రదర్శనపై అభిమానుల్లోనూ కొంత నిరుత్సాహం నెలకొంది. మరోవైపు ఆల్‌రౌండర్ దూబే కూడా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు టి20ల్లో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో బ్యాటర్ ఆర్డర్‌ను బలోపేతం చేసుకోవాలంటే దూబే స్థానంలో సంజు శాంసన్‌ను రెగ్యులర్ బ్యాటర్‌గా తుది జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది.

జట్లు(అంచనా)...

ఇండియా: సూర్యకుమార్(కెప్టెన్), శుభ్‌మన్(వైస్ కెప్టెన్), అభిషేక్, తిలక్ వర్మ, హార్దిక్, దూబె, అక్షర్, జితేశ్(వికెట్ కీపర్), బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్.

దక్షిణాఫ్రికా: మార్క్రమ్(కెప్టెన్), డికాక్(వికెట్ కీపర్), జోర్జి, బ్రెవీస్, డేవిడ్ మిల్లర్, యాన్సెన్, మహరాజ్, నోర్జె, ఎన్గిడి, బార్ట్‌మన్, స్టబ్స్/హెంద్రిక్స్.

గీతాజి లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

నోటీసు

భారత రైతంగానికి అంతర్జాతీయ ప్రామాణికమైన ఎరువులను అందించే గీతాజి లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ క్రింద తెలుపబడిన నీటిలో కరిగే మిశ్రమ ఎరువులను మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ తేది: 24-10-2015 ఆర్డర్ ప్రకారం అందిస్తుంది.

క్ర.సం	ఎరువు పేరు	ఎరువు రకం
1)	NPK 19-19-19	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు
2)	NPK13-40-13	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు
3)	NPK 28-28-00	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు
4)	NPK 20-20-20	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు
5)	NPK 12-61-00	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు
6)	NPK 00-00-50	100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులు

విశిష్ట లక్షణాలు:
1) 100% నీటిలో కరిగే ఎరువులు.
2) పంట నాణ్యత మరియు దిగుబడిని పెంపొందించును.
3) ఈ ఎరువులను డ్రిప్ ద్వారా పిచికారీ ఎరువులుగా వాడవచ్చు.
(Packing Available : 1Kg, 25Kg)

గీతాజి లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
D. No. 6/216-16, Belagal Road, Kosigi,
A.P. Head office: Pune, Maharashtra

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68